ISLAMIC PROPAGATION OFFICE IN RABWAH
P.O. BOX 29465 ARRIYADH 11457
TEL: 014454900 - FAX: 014970126

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة
ص.ب ٢٩٤٦٥ الرياض ١١٤٥٧
هاتف ٠١٤٤٥٤٩٠٠ - فاكس ٠١٤٩٧٠١٢٦

# المناهج الدراسية
## للدورات التعليمية
## بقسم التعليم

# المستوى الأول
## اللغة التلغو

# LEVEL - 1
## TELUGU

# రబువా ఇస్లామిక్ స్టడీస్ కోర్సు – (అనేక భాషలలో)

## 1st లెవెల్

### 4 సబ్జెక్టులు

#### ఖుర్ఆన్

10 అధ్యాయములు

- ➢ చదవటం
- ➢ కంఠస్థం చేయటం

1. Surah Fatiha
2. Surah 106
3. Surah 107
4. Surah 108
5. Surah 109
6. Surah 110
7. Surah 111
8. Surah 112
9. Surah 113
10. Surah 114

#### తౌహీద్, ఏకత్వం

- ➢ అష్షాహద (లా ఇలాహ ఇల్లల్లాహ్ ముహమ్మదుర్రసూలిల్లాహ్) గురించి నేర్చుకోవటం
- ➢ ఏకత్వపు మూడు భాగాలు నేర్చుకోవటం

  రుబూబియత్ - దైవత్వం

  ఉలూహియత్ – ఆరాధనా పద్ధతులు

  అస్మావసిఫ్ఫాత్ – అల్లాహ్ శుభగుణాలు
- ➢ విశ్వాసపు(ఈమాన్) నిబంధనలు

#### ఫిఖ్ ధర్మశాస్త్రం

- ➢ ఇస్లాం నిర్వచనం
- ➢ ఇస్లాం మూలస్థంభాల నిర్వచనం
- ➢ నమాజు గురించి పూర్తిగా నేర్చుకోవటం

#### హదీస్ ప్రవక్త స.అ. బోధనలు

- ➢ హదీస్ నిర్వచనం
- ➢ మంచి ప్రవర్తన గురించిన 10 హదీస్ లు చదవటం

Total Course 5 levels, Each level – 16 weeks, 2 term exams, one final exam, weekend/ evening schedules, Finally Arabic course Free of Charge

# (الْقُرْآنْ)

# ఖుర్ఆన్

# 1

## Telugu (تـلْـغُوا)

అబ్దుర్రబ్ عَبْدُ الرَّبْ

**Divya Quran Educational Foundation, Hyderabad.**
**www.teluguquran.com**

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة
**Islamic Propagation Office in Rabwah**
P.O.Box 29465 RIYADH 11457 – TEL 4454900 – 4916065
FAX: 4970126 - E-Mail: rabwah@islamhouse.com
http://www.islamhouse.com

అఊజు బిల్లాహి మినష్షైత్వా నిర్రజీం

# 001 సూరతుల్ ఫాతిహా  الْفَاتِـحَة

## بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

**బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం**

అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో

﴿الحَمْدُ لله رَبِّ العَالَمِينَ. لرَّحْمَنِ الرَّحِيمِ. مَالِكِ يَوْمِ الدِّينِ. إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ.
اهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ. صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ المَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّين﴾

**అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్** - సకల లోకాలకు ప్రభువు అయిన అల్లాహ్ మాత్రమే స్తుతింపదగిన వాడు

**అర్రహ్మా నిర్రహీం** - అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు

**మాలికి యౌమిద్దీన్** - ప్రతి ఫల దినానికి యజమాని

**ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తఈన్ -** మేము కేవలం నిన్ను మాత్రమే ఆరాధిస్తాము మరియు సహాయం కోసం కేవలం నిన్ను మాత్రమే అర్థిస్తాము

**ఇహ్దినశ్శిరాతల్ ముస్తఖీం -** మాకు ఋజుమార్గం చూపించు

**శిరాతల్లదీన అన్ అమ్ త  అలైహిమ్, గైరిల్ మగ్దూబి అలైహిమ్ వలద్దాల్లీన్ -**
నీవు అనుగ్రహించిన వారి మార్గం. నీ ఆగ్రహానికి గురి కానివారూ మరియు మార్గభ్రష్టులు కానివారు నడిచిన మార్గం.

# 106 సూరతుల్ ఖురైష్ قُرَيْش

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

﴿ لِإِيلَافِ قُرَيْشٍ(1) إِيلَافِهِمْ رِحْلَةَ الشِّتَاءِ وَالصَّيْفِ(2) فَلْيَعْبُدُوا رَبَّ هَذَا البَيْتِ(3)
الَّذِي أَطْعَمَهُمْ مِنْ جُوعٍ وَآمَنَهُمْ مِنْ خَوْفٍ(4) ﴾

**లి ఈలాఫి ఖురైష్** - (చూడండి) ఖురైష్ ప్రజలు ఎలా అలవాటు పడ్డారో!

**ఈలాఫి హిమ్ రిహ్లతష్షితా...ఇ వశ్శైఫ్** - చలికాలంలోనూ, ఎండాకాలం లోనూ, ప్రయాణాలకు ఎలా అలవాటు పడ్డారో!

**ఫల్ యఅబుదూ రబ్బహాజేదల్ బైత్ -** కనుక వారు ఈ కాబా గృహపు ప్రభువును ఆరాధించాలి

**అల్లజీ అత్అమహుమ్ మిన్ జూఇవ్ వ ఆమనహుమ్ మిన్ ఖౌఫ్ -** ఆయనే వారికి ఆహారమిచ్చి ఆకలి బాధ నుండి కాపాడాడు, శాంతిని ప్రసాదించి భయం నుండి రక్షించాడు.

# 107 సూరతుల్ మాఊన్ أَلْمَاعُونْ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

﴿ أَرَأَيْتَ الَّذِي يُكَذِّبُ بِالدِّينِ(1) فَذَلِكَ الَّذِي يَدُعُّ اليَتِيمَ(2) وَلَا يَحُضُّ عَلَى طَعَامِ المِسْكِينِ(3)
فَوَيْلٌ لِلْمُصَلِّينَ(4) الَّذِينَ هُمْ عَنْ صَلَاتِهِمْ سَاهُونَ(5) الَّذِينَ هُمْ يُرَاءُونَ(6) وَيَمْنَعُونَ المَاعُونَ(7) ﴾

**అరఅయ్ తల్లజీ యుకజ్జిబు బిద్దీన్** - పరలోక తీర్పును ధిక్కరించే వాడిని నీవు చూశావా?
**ఫజాలికల్లజీ యదుఉల్ యతీం** - వారే అనాధులను కసరి కొట్టేవారు
**వలా యహుద్దు అలా తఆమిల్ మిస్కీన్** - నిరుపేదలకు అన్నం పెట్టమని ప్రోత్సహించనివారు
**ఫవైలుల్ లిల్ ముసల్లీన్** - అయితే నమాజు చేసే (అటువంటి) వారు(కూడా) నాశనమౌతారు,
**అల్లజీన హుం అన్ సలాహితిహిం సాహూన్** - ఎవరైతే తమ నమాజు పట్ల అశ్రద్ధ చూపుతారో.
**అల్లజీ నహుం యురా.....ఊన్** - ఎవరైతే ప్రదర్శనా బుద్ధితో వ్యవహించేవారో
**వయంనఊనల్ మాఊన్** - ఎవరైతే చిన్నపాటి సహాయం అర్థించినవారిని కూడా తిరస్కరించేవారో.

# 108 సూరతుల్ కౌథర్ اَلْكَوْثَرْ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

﴿ إِنَّا أَعْطَيْنَاكَ الكَوْثَرَ (1) فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ (2) إِنَّ شَانِئَكَ هُوَ الأَبْتَرُ (3)﴾

**ఇన్ న్నా ఆతైనా కల్ కౌథర్** - (ప్రవక్తా,) మేము నీకు కౌథర్(సరస్సు) ను ప్రసాదించాము

**ఫసల్లి లి రబ్బిక వన్ హర్** - కనుక నీవు నీ ప్రభువుకొరకే నమాజు చెయ్యి, ఖుర్బానీ చెయ్యి

**ఇన్ న్న షానిఅక హువల్ అబతర్** - నిస్సందేహంగా నీ శత్రువే నామరూపాలు లేకుండా నశించిపోతాడు.

# 109 సూరతుల్ కాఫిరూన్ اَلْكَافِرُونْ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

﴿ قُلْ يَا أَيُّهَا الكَافِرُونَ(1) لَا أَعْبُدُ مَا تَعْبُدُونَ(2) وَ لَا أَنْتُمْ عَابِدُونَ مَا أَعْبُدُ(3)
وَلَا أَنَا عَابِدٌ مَا عَبَدْتُمْ(4) وَلَا أَنْتُمْ عَابِدُونَ مَا أَعْبُدُ(5) لَكُمْ دِينُكُمْ وَ لِيَ دِينِ(6)﴾

**ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్ -** (ప్రవక్తా) ప్రకటించు! ఓ అవిశ్వాసులారా!

**లా అబుదు మా తఅబుదూన్ -** మీరు ఆరాధించే వాటిని నేను ఆరాధించను,

**వ లా అన్ తుం ఆబిదూన మాఅబుద్ -** అలాగే నేను ఆరాధించేవాడిని మీరు ఆరాధించరు

**వ లా అన ఆబిదుమ్ మా అబత్తుం** - మీరు ఆరాధిస్తున్న వాటిని నేను ఆరాధించేవాణ్ణి కాను

**వ లా అన్ తుం ఆబిదూన మా అబుద్** - అలాగే నేను ఆరాధించే వాడిని మీరు ఆరాధించేవారు కారు

**లకుం దీనుకుమ్ వలి యదీన్** - మీ ధర్మం మీదే, నా ధర్మం నాదే

# 110 సూరతున్నస్ర్ النَّصْرْ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

﴿ إِذَا جَاءَ نَصْرُ اللهِ وَ الفَتْحُ (1) وَ رَأَيْتَ النَّاسَ يَدْخُلُونَ فِي دِينِ اللهِ أَفْوَاجًا (2)
فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ إِنَّهُ كَانَ تَوَّابًا (3) ﴾

**ఇజా జాఅ నస్రుల్లాహి వల్ ఫతహ్** -
అల్లాహ్ సహాయం అందినప్పుడు, విజయం లభించినప్పుడు
**వరఅయ్ తన్నాస యద్ ఖులూన ఫీ దీనిల్లాహి అఫ్ వాజా** -
ప్రజలు తండోపతండాలుగా అల్లాహ్ ధర్మంలో ప్రవేశించటాన్ని నీవు చూసినప్పుడు
**ఫసబ్బిహ్ బిహంది రబ్బిక వస్ తగ్ ఫిర్ హు, ఇన్నహు కాన తవ్వాబా -** నీవు నీ ప్రభువు స్తోత్రంతో పాటు ఆయన పవిత్రనామాల్ని స్మరించు, ఇంకా ఆయన మన్నింపును వేడుకో, నిస్సందేహంగా ఆయన పశ్చాత్తాపాన్ని (వెంటనే) స్వీకరించేవాడు.

# 111 సూరతుల్ మసద్ الْمَسَدْ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

﴿ تَبَّتْ يَدَا أَبِي لَهَبٍ وَتَبَّ(1) مَا أَغْنَى عَنْهُ مَالُهُ وَمَا كَسَبَ(2) سَيَصْلَى نَارًا ذَاتَ لَهَبٍ(3)
وَ امْرَأَتُهُ حَمَّالَةَ الحَطَبِ(4) فِي جِيدِهَا حَبْلٌ مِنْ مَسَدٍ(5) ﴾

**తబ్బత్ యదా అబి లహబింవ్...వ్ వతబ్బ్ -** అబిలహబ్ చేతులు విరిగి పోయాయి! అతడు సర్వనాశనం అయిపోయాడు.
**మా అగ్ నా అన్ హు మాలుహు వమా కసబ్బ్ -** అతడి ఆస్తిపాస్తులు, సంపాదన అంతా దేనికీ పనికి రాకుండా పోయింది
**సయస్ లా నారంన్ జాత లహబ్బ్ -** అతడు అతిసమీపంలో భగభగమండే అగ్నిలో చేరతాడు.
**వంమ్ రఅతుహూ హమ్మా లతల్ హతబ్బ్ -** అంతేకాదు, (అతడితోపాటు) అతడి భార్య కూడా అందులో చేరుతుంది. ఆమె చాడిలు చెబుతూ కలహాలు రేపే స్త్రీ.
**ఫీజీదిహా హబ్ లుమ్ మిమ్ మసద్ద్ -** ఆమె మెడలో గట్టిగా పేనిన ఒక త్రాడుఉంటుంది

# 112 సూరతుల్ ఇఖ్లాస్ الإِخْلاَصْ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

﴿قُلْ هُوَ اللهُ أَحَدٌ(1) اللهُ الصَّمَدُ(2) لَمْ يَلِدْ وَ لَمْ يُولَدْ(3) وَ لَمْ يَكُنْ لَهُ كُفُوًا أَحَدٌ(4)﴾

**ఖుల్ హు వల్లాహు అహద్ద్ -** (ప్రవక్త!) ప్రకటించు! అల్లాహ్ అద్వితీయుడు, ఏకైక ఆరాధ్యుడు

**అల్లాహు శ్శమద్ద్ -** ఎవరి ఆధారమూ, అక్కరా లేని నిరపేక్షాపరుడు(అందరూ ఆయనపై ఆధారపడేవారే తప్ప ఆయన ఎవరిపై ఆధారపడవలసిన అవసరం లేని సమర్ధవంతుడు)

**లమ్ యలిద్ద్ వ లమ్ యూలద్ద్ -** ఆయనకు సంతానం ఎవరూ లేరు, ఆయన ఎవరి సంతానమూ కాదు

**వ లమ్ యకుల్లహూ కుఫువన్ అహద్ద్ -** ఆయనకు సరిసమానుడు ఎవరూ లేరు

# 113 సూరతుల్ ఫలఖ్ الْفَلَقْ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

﴿قُلْ أَعُوذُ بِرَبِّ الفَلَقِ(1) مِنْ شَرِّ مَا خَلَقَ(2) وَ مِنْ شَرِّ غَاسِقٍ إِذَا وَقَبَ(3)
وَ مِنْ شَرِّ النَّفَّاثَاتِ فِي العُقَدِ(4) وَ مِنْ شَرِّ حَاسِدٍ إِذَا حَسَدَ(5)﴾

**ఖుల్ అ, ఊజు బిరబ్బిల్ ఫలఖ్ఖ్** - (ప్రవక్త!) ప్రకటించు! నేను ఉదయపు ప్రభువును శరణు కోరుతున్నాను

**మిన్ షర్రి మా ఖలఖ్ఖ్** - ఆయన సృష్టించిన ప్రతి దాని కీడు నుండి

**వ మిన్ షర్రి గాసిఖిన్ ఇజా వఖబ్బ్** - కమ్ముకునే చీకటి రేయి కీడు నుండి

**వ మిన్ షర్రిన్ నఫ్ఫాసాతి ఫిల్ ఉఖద్ద్** - ముడులపై మంత్రించేవారి కీడు నుండి

**వ మిన్ షర్రి హాసిదిన్ ఇజా హసద్ద్** - అసూయాపరుడు అసూయ చెందేటప్పటి కీడు నుండి

# 114 సూరతున్నాస్ النَّاسْ

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

﴿ قُلْ أَعُوذُ بِرَبِّ النَّاسِ(1) مَلِكِ النَّاسِ(2) إِلَهِ النَّاسِ(3) مِنْ شَرِّ الوَسْوَاسِ الخَنَّاسِ(4)
الَّذِي يُوَسْوِسُ فِي صُدُورِ النَّاسِ(5) مِنَ الجِنَّةِ وَالنَّاسِ(6) ﴾

**ఖుల్ అఊజు బిరబ్బిన్నాస్** - నేను శరణు వేడుకుంటున్నాను, మానవుల ప్రభువు,

**మలికిన్నాస్** - మానవుల పరిపాలకుడి,

**ఇలాహిన్నాస్** - మానవుల ఆరాధ్యుడి దగ్గర,

**మిన్ షర్రిల్ వస్ వాసిల్ ఖన్నాస్** - మాటిమాటికీ మరలివస్తూ దుష్టభావాలు రేకేత్తించేవాడి కీడు నుండి

**అల్లజీ యు వస్ విసు ఫీ శుదూరిన్నాస్** - వాడు మాటిమాటికీ మరలివస్తూ ప్రజల మనస్సుల్లో దుష్టభావాలను రేకెత్తిస్తాడు

**మినల్ జిన్నతి వన్నాస్** - వాడు జిన్నాతుల జాతికి చెందినవాడైనా కావచ్చు, మానవజాతికి చెందిన వాడైనా కావచ్చు

# (توحيد)

# తౌహీద్

# 1

## Telugu (تـلْغُوا)

అబ్దుర్రబ్ عَبْدُ الرَّبْ

**Divya Quran Educational Foundation, Hyderabad**
**www.teluguquran.com**

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة
Islamic Propagation Office in Rabwah
P.O.Box 29465 RIYADH 11457 – TEL 4454900 – 4916065
FAX: 4970126 - E-Mail: rabwah@islamhouse.com
http://www.islamhouse.com

# Index - సూచిక

**1.0 లా ఇలాహ ఇల్లల్లాహ్ యొక్క నిబంధనలు**
1.1 అర్ధం తెలుసుకోవటం
1.2 సంకోచం లేకుండా నమ్మటం
1.3 షరతులు స్వీకరించటం
1.4 ఆజ్ఞలను శిరసావహించటం
1.5 పటిష్టంగా విశ్వసించడం
1.6 ఏకాగ్రత తో ఆరాధించటం
1.7 అల్లాహ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడు అని నమ్మటం
1.8 సంకల్పిత ఆరాధనలను అసహ్యించుకోవటం

**2.0 ముహమ్మదుర్రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క నిబంధనలు**
2.1 సాక్ష్యమిచ్చుట
2.2 అనుసరించుట
2.3 ప్రేమించుట
2.4 ఆరాధనల పద్ధతి తప్పక అనుసరించుట
2.5 కష్టం కలిగించకూడదు
2.6 దరూద్ (సలాములు) పంపుట.

**3.0 తౌహీద్**
3.1 తౌహీద్ మొదటి భాగం – తౌహీద్ రుబూబియత్
3.2 తౌహీద్ రెండవ భాగం – తౌహీద్ ఉలూహియత్
3.3 తౌహీద్ మూడవ భాగం – అస్మా వి సిఫాత్

**4.0 ఇస్లాం నుంచి బహిష్కరింపజేసే పది కార్యములు**

**5.0 విశ్వాసము యొక్క మూల స్థంభములు**
5.1 అల్లాహ్ పై విశ్వాసముంచుట
5.2 దైవదూతల పై విశ్వాసముంచుట
5.3 దైవవాణుల పై విశ్వాసముంచుట
5.4 దైవ ప్రవక్తల పై విశ్వాసముంచుట
5.5 ప్రళయదినం పై విశ్వాసముంచుట
5.6 అదృష్టం పై విశ్వాసముంచుట

# బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

*"రబ్బి జిద్నీ ఇల్మా - రబ్బి జిద్నీ ఇల్మా -రబ్బి జిద్నీ ఇల్మా"*

## 1.0 "లా ఇలాహ ఇల్లల్లాహ్" యొక్క నిబంధనలు

లా = లేరు, ఇలాహ = ఆరాధ్యులు (ఎవ్వరూ), ఇల్లల్లాహ్ = ఒక్క ఆరాధ్యుడు (అల్లాహ్) తప్ప. లా ఇలాహ ఇల్లల్లాహ్ అంటే ఆరాధ్యులు (ఎవరూ) లేరు ఒక్క ఆరాధ్యుడు (అల్లాహ్) తప్ప.
లా ఇలాహ ఇల్లల్లాహ్ స్వర్గమునకు తాళం చెవి లాంటిది. ప్రతి తాళం చెవికి దంతాలు ఉంటాయి. ఏ తాళం చెవికి దంతాలు ఉంటాయో, ఆ తాళం చెవి మాత్రమే తాళం విప్పగలదు. దంతాలు లేని తాళం చెవి, ఏ తాళాన్నీ విప్పలేదు. అదే విధంగా ఈ క్రింద తెలిపిన షరతులు లాఇలాహ ఇల్లల్లాహ్ యొక్క దంతముల (లా ఇలాహ ఇల్లల్లాహ్ ను విశ్వసించుటకు) లాంటివి.

**1.1) లా ఇలాహ ఇల్లల్లాహ్ <u>అర్థం తెలుసు కొనుట.</u>** :- అల్లాహ్ తప్ప ఎవ్వరూ దేవుళ్ళు లేరని ఆయన ఒక్కడే ఆరాధనకు అర్హుడని హృదయపూర్వకముగా అర్థం చేసుకొని నమ్మటం.
**ముహమ్మద్ 47:19 :-** "మీరు నిశ్చయంగా తెలుసుకోండి, అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఆరాధనలకు అర్హులు లేనే లేరు"
**ముస్లిం హదీథ్** :- ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు. "ఎవరైతే అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు లేరని గ్రహించి మరణించిన ఎడల అతను స్వర్గమున ప్రవేశించును."

**1.2) లా ఇలాహ ఇల్లల్లాహ్ ని ఏ విధమైన <u>సంకోచము లేకుండా నమ్ముట</u>** :- సకలరాశి సృష్టికర్త అయిన ఒకే ఒక అల్లాహ్ మాత్రమే ఆరాధనకు అర్హుడని మనస్పూర్తిగా నమ్ముట.
**హుజురాత్ 49:15** :- అల్లాహ్ ఇలా సంబోధించెను "అల్లాహ్ పై మరియు ప్రవక్త పై ఏ విధమైన సంకోచం (అనుమానం) లేకుండా హృదయపూర్వకంగా నమ్మిన వారే నిజమైన విశ్వాసులు."
**ముస్లిం హదీసు :-** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు," ***నిశ్చయంగా ఎవ్వరూ ఆరాధనకు అర్హులు లేరు, కాని కేవలం అల్లాహ్ మాత్రమే ఆరాధనకు అర్హుడు, మరియు నిశ్చయంగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ అల్లాహ్ యొక్క ప్రవక్త '*** అని ఎవరైతే ఏ విధమైన అనుమానం లేకుండా నమ్మి, సాక్ష్యమిచ్చి, అల్లాహ్‌తో కలియునో వారు స్వర్గమున ప్రవేశించుటలో ఆపబడరు."

**1.3)** హృదయపూర్వకంగా నమ్మి, సాక్ష్యమిచ్చి లా ఇలాహ ఇల్లల్లాహ్ <u>నిబంధనలను స్వీకరించుట :-</u>
**అస్సాఫ్ఫాత్ 37:35 - 36**:- అల్లాహ్ ఇలా సంబోధించెను వారు (అపరాధులు) ఎలాంటి వారంటే, "అల్లాహ్ తప్ప మరొక సత్యమైన ఆరాధ్యుడు లేడు"అని చెప్పినప్పుడు, వారు అహంకారంతో, "మేము ఒక పిచ్చికవి కోసం మా దేవుళ్ళను వదులుకోవాలా?" అని అనేవారు.

**1.4)** లా ఇలాహ ఇల్లల్లాహ్ కలిమా <u>ఆజ్ఞలను శిరసావహించుట</u> :-
**అజ్జుమర్ 39:54**:- అల్లాహ్ ఇలా సంబోధించెను, "మీరంతా మీ అల్లాహ్ (ప్రభువు) వైపుకు మరలండి మరియు ఆయన ఆజ్ఞలను శిరసావహిస్తుండండి."

**1.5)** లా ఇలాహ ఇల్లల్లాహ్‌ను నిజంగా మరియు <u>పటిష్టంగా స్వీకరించుట</u> (విశ్వసించుట) :-
**అల్ అంకబూత్ 29 : 1 - 3**:- అల్లాహ్ ఇలా సంబోధించెను " కేవలం మేము విశ్వసించాము అన్నంత మాత్రాన,

వారిని పరీక్షించక వదిలి వేయబడుతుందని భావిస్తున్నారా? వాస్తవంగా మేము వారి పూర్వీకుల్ని పరీక్షించాము, నిశ్చయంగా అల్లాహ్ సత్యపరులను, అసత్యపరులను తెలుసుకొనును."

**బుఖారి మరియు ముస్లిం హదీసు :-** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఈ విధంగా ఉద్బోధించారు," మానవుడు హృదయపూర్వకంగా **' అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఆరాధనకు అర్హులు లేరని, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ అల్లాహ్ యొక్క దాసుడు, మరియు ప్రవక్త'** అని సాక్ష్యమిచ్చిన ఎడల అల్లాహ్ **నరకాన్ని** అతనిపై నిషేధించెను."

**1.6) <u>ఏకాగ్రత</u> తో ( sincere devotion ) తో అల్లాహ్‌ను ఆరాధించుట:- –**

**అల్‌బయ్యిన 98:5**అల్లాహ్ ఇలా సంబోధించెను "వారికి అల్లాహ్‌ని ఏకాగ్రతతో ఆరాధించమని మాత్రమే ఆదేశించెను"
**బుఖారి హదీసు:** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఈ విధంగా ఉద్బోధించారు,"ప్రజలారా! నా సిఫారసుకు వారు మాత్రమే అర్హులు, ఎవరైతే ఏకాగ్రతతో హృదయపూర్వకంగా లాఇలాహ ఇల్లల్లాహ్ చదివారో."
**ముస్లిం హదీసు :** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు, "ఎవరైతే అల్లాహ్‌ను నమ్మి, అల్లాహ్ యొక్క స్వీకరణకోసం **లాఇలాహ ఇల్లల్లాహ్** చదివారో వారిపై అల్లాహ్ నరకాగ్నిని నిషేధించెను."

**1.7) <u>ప్రేమభిమానాలతో సకలరాశి సృష్టికర్తైన అల్లాహ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడు</u>** అని నమ్ముట:-
**అల్ బఖర 2:165** :- అల్లాహ్ ఈ విధంగా సంబోధించెను,"కాని కొందరు అల్లాహ్‌కు సాటి కల్పించి, వారితో అల్లాహ్‌ను ప్రేమించవలసినట్లుగా ప్రేమిస్తారు,కాని విశ్వాసులు అల్లాహ్ పట్ల పటిష్టమైన ప్రేమ కలిగి ఉంటారు"
ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు, "ఎవరైతే ఈ మూడు గుణములు కలిగి ఉంటారో వారు విశ్వసపు మాధుర్యాన్ని పొందుతారు."

**అ>** అల్లాహ్ మరిము ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ని అన్నింటికంటే (తన ప్రాణం కంటే) ఎక్కువగా ప్రేమించుట (అభిమానించుట).
**ఆ>** ఎవ్వరితో అయిన స్నేహం (ప్రేమ) చేయాలనుకుంటే, కేవలం ఒక్క అల్లాహ్ కొరకే చేయుట.
**ఇ>** అల్లాహ్ అవిశ్వాసి నుండి విశ్వాసిగా చేసినప్పుడు, మరల అవిశ్వాసి అగుటను నరకంలో పడినట్లు అసహ్యించుకొనుట.

**1.8) అన్ని <u>కల్పిత ఆరాధనలను</u> <u>అసహ్యించుకుంటూ</u> అల్లాహ్‌నే వేడుకొనుట :-**
**అల్ బఖర 2:256** :- "(ఇస్లాం) ధర్మం విషయంలో ఎటువంటి ఒత్తిడి లేదు. సత్య, అసత్యాలు (సన్మార్గం నుండి దుర్మార్గం) బహిర్గతమైనవి ఎవరైతే బహు దైవారాధనని తిరస్కరించి (విడనాడి) అల్లాహ్‌ని విశ్వసించారో వారు అతి బలిష్ఠమైన, మరియు సుస్థిరమైన ఆశ్రయం పొందెను, అల్లాహ్ అన్నీ వినువాడు, తెలిసినవాడు."
**ముస్లింహదీసు**:-ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు,"ఎవరైతే బహుదైవారాధనను తిరస్కరించి, విడనాడి, సకలరాశి సృష్టికర్తైన అల్లాహ్‌నే నమ్మి, సాక్షమిచ్చారో, వారి ప్రాణ సంపదలు సురక్షిత పరచబడినవి."

## <u>2.0</u> <u>ముహమ్మదుర్రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క షరతులు:</u>

జగత్ ప్రవక్తను అల్లాహ్ పంపినట్లు మరియు ఆయన తెలుపునది స్వీకరించి విశ్వసించాలి. మరియు ఆయన ఆదేశాన్ని శిరసావహించి, అమలు చేయాలి మరియు ఆయన నిషిద్ధించిన దానిని అంగీకరించి వాటి నుండి దూరం గా ఉండి మరియు ప్రార్థనలను ప్రవక్త చూపిన పద్ధతిలో తూ. చ. తప్పకుండా చేయాలి మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ జగత్ ప్రవక్త మరియు చివరి సందేశపరుడు అని నమ్మాలి.

అ) ఆయన పలుకులను గౌరవించి, ఆయన జీవిత విధానాన్ని తప్పక అనుసరించాలి.

ఆ) ప్రవక్తను సకల లోకములకు శుభ సందేశము ఇచ్చు వానిగా, రాబోవు అతి భయంకర శిక్ష నుండి హెచ్చరించు వానిగా మరియు అల్లాహ్ వైపునకు పిలుచువానిగా ఆశాదీపము చేసి అల్లాహ్ పంపినట్లు ఆయనను మనస్ఫూర్తిగా విశ్వసించి, అనుసరించుటయే అల్లాహ్ ఆజ్ఞను పాటించుట.

## <u>విధులు :</u>

**2.1)** <u>సాక్ష్యమిచ్చుట :-</u>

**అన్నజం 53:3** :– " మరియు ఆయన తమంతట తాను ఏమీ పలకరు "

**2.2)** <u>అనుసరించుట</u>: –

**అ) ఆలె ఇమ్రాన్ 3:31 :-** " ఓ! ప్రవక్తా! వారికి తెలుపండి " మీరు అల్లాహ్ ను ప్రేమిస్తుంటే నన్ను అనుసరించండి., నిశ్చయంగా అప్పుడు అల్లాహ్ మిమ్ములను ప్రేమిస్తాడు (స్వీకరిస్తాడు) మరియు మీ పాపములను క్షమిస్తాడు." "

**ఆ) అహ్ జాబ్ 33:21 :-** " నిశ్చయంగా దైవ ప్రవక్త లో మీకు మంచి ఆదర్శము ఉన్నది"

**ఇ) అల్ ఆరాఫ్ 7:158 :-** (ఓ! ప్రవక్తా!) "ప్రకటించండి – మానవులారా! నేను మీ అందరి వైపునకు అల్లాహ్‌చే పంపబడిన ప్రవక్తను. ఆయన భూమ్యాకాశాలకు రాజు. ఆయన తప్ప ఎవ్వరూ ఆరాధనకు అర్హులు కారు. ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తాడు. ఆయనే మృత్యువును ఇస్తాడు. కనుక అల్లాహ్ ను విశ్వసించండి మరియు ఆయన పంపిన నిరక్షరాసి ప్రవక్తను విశ్వసించండి. ఆయన అల్లాహ్‌ను , ఆయన సూక్తులను విశ్వసించువాడు. ఆయనను అనుసరించండి, మీరూ సరైన మార్గము పొందగలరు. "

**2.3)** <u>ప్రేమించుట :</u>

**అత్ తౌబా 9:24 :-** (ఓ! ప్రవక్తా!) "ప్రకటించండి. ఒకవేళ మీ తండ్రులు, మీ కుమారులు, మీ సోదరులు, మీ భార్యలు, మీ ఆప్తులు, మీరు సంపాదించిన ఆస్తిపాస్తులు, మందగిస్తుందని భయపడే మీ వ్యాపారము, మీకు ఇష్టమైన మీ గృహములు అల్లాహ్ కంటే ఆయన ప్రవక్త కంటే, అల్లాహ్ మార్గములో శ్రమించటం కంటే మీకు కనుక ఎక్కువ ప్రియమైతే, అల్లాహ్ తన తీర్పును పంపేటంత వరకూ నిరీక్షించండి. అల్లాహ్ దోషులకు సన్మార్గం చూపడు"

**బుఖారి హదీస్ :–** దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఈ విధముగా ఉద్బోధించారు. "తల్లిదండ్రులు, భార్యాపిల్లలు, ప్రపంచములోని ఇతర మానవులందరి కన్నా నన్ను ఎక్కువగా అభిమానించనంత వరకు మీలో ఏ ఒక్కడూ నిజమైన విశ్వాసి కాజాలడు."

**2.4)** <u>ప్రవక్త చూపిన పద్ధతి ప్రకారమే ఆరాధనలు పాటించుట :–</u>

**అన్నిసా 4:80 :- "ప్రవక్తను అనుసరించుట నిజానికి అల్లాహ్‌ని శిరసావహించుట"**

**అన్ నజం 53:3 : " మరియు ఆయన (ప్రవక్త) తనంతట తాను ఏమీ పలుకరు "**

**ముస్లిం :–** ఎవరైతే (ఇస్లాం) ధర్మములో నేను (ప్రవక్త) తెలుపని పధ్ధతిని అవలంభించారో, అది (మర్‌దూద్) స్వీకరించబడదు. (అంటే అది తప్పు పద్ధతి)

**2.5.** <u>ప్రవక్తకు కష్టం కలిగించకూడదు :–</u>

**అత్ తౌబా 9:61 :-** "వారిలో కొందరు ప్రవక్తను తమ మాటలతో నొప్పించే వారు ఉన్నారు. "ఈయన ఎప్పుడూ లోకుల మాటలు వింటాడు" అని అంటారు. ఇలా తెలుపండి "ఆయన మీ మేలు కొరకే అట్లా ఉన్నారు. అల్లాహ్‌ని విశ్వసిస్తాడు మరిము విశ్వసించినవారిని నమ్ముతాడు. మీలో విశ్వాసులకై కారుణ్యామూర్తి. అల్లాహ్ యొక్క ప్రవక్తను నొప్పించువారికి అతి క్లిష్టమైన శిక్ష పడుతుంది." నొప్పించటం (కష్టపెట్టడం) అంటే ఏ విధముగా నొప్పించినా కష్టపెట్టినట్లే. ఉదా – ఆయన గురించి చెడు మాట్లాడినా, ఆయన పై అవతరింపబడిన ఖుర్‌ఆన్ గురించి చెడు

మాట్లాడినా, లేదా ఆయన వచనముల గురించి గాని, ఆయన ఆచరణ పద్ధతి(సున్నత్) గురించి గాని చెడు మాట్లాడినా లేక ఆయన సంతతి, ఆయన భార్యలు లేదా ఆయన అనుచరుల గురించి చెడు పలికినా ప్రవక్తను కష్టపెట్టినట్లే.

**2.6.** <u>ప్రవక్త పై దీవెనలు (దరూద్, సలాములు ) పంపుట</u>:–

**అహ్‌జాబ్ 33:56 :-** " నిశ్చయం గా అల్లాహ్ మరియు దైవదూతలు దైవప్రవక్త పై "దరూద్" ను పంపుతారు. ఓ విశ్వాసులారా! మీరు కూడా ఆయన పై దరూద్ మరియు సలాములు పంపండి."

**ముస్లిం హదీసు :–** అబూ హురైరా రది అల్లాహు అన్హు గారి ఉల్లేఖన ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్భోదించారు – ఎవరైతే నా పై ఒక్కసారి దరూద్ చదివిన ఎడల అల్లాహ్ వారిపై పది సార్లు కరుణ కురిపిస్తాడు. బుఖారి హదీథ్ గ్రంథం లోని దరూద్ చదివే విధానం – "అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమిదున్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదున్ మజీద్."

**అర్థం :** ఓ! అల్లాహ్! నీవు ప్రవక్త ముహమ్మద్ పై కరుణ కురిపించు (ప్రసాదించు) మరిము ముహమ్మద్ యొక్క సంతతి (అనుచరుల) పై , ఏ విధంగా అయితే ప్రవక్త ఇబ్రాహీమ్ పై మరియు ఆయన సంతతి పై కరుణ ప్రసాదించావో. నిశ్చయంగా సకల స్తోత్రములు నీ కొరకే మరియు సకల ఘనతలకు అర్హుడు నీవే. ఓ! అల్లాహ్! శుభాలు ప్రసాదించు ప్రవక్త ముహమ్మద్ పై మరియు ముహమ్మద్ యొక్క సంతతి (అనుచరుల) పై, ఏ విధంగా అయితే నీవు ప్రవక్త ఇబ్రాహీం మరియు ఆయన సంతతి పై శుభాలు ప్రసాదించినావో. నిశ్చయంగా నీవు సకల స్తోత్రములకు మరియు సకల ఘనతకు అర్హుడవు నీవే.

## <u>3.0</u> <u>తౌహీద్</u> : ఒకే ఒక లేదా ఏకైక లేద ఏకత్వం అని అర్థము.

తౌహీద్ అల్లాహ్ ! అల్లాహ్ (దేవుడు) ఒక్కడే అని నమ్ముట. ఆయనే మా ప్రభువు మరియు ఆయనే నిశ్చయముగా, నిజముగా మా యొక్క పాలకుడు, పోషకుడు, చక్రవర్తి, మాలిక్ అని నమ్మాలి. అంతే కాక అల్లాహ్ (ప్రభువు) యొక్క శుభనామములను కూడా నమ్మి, అల్లాహ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడని నమ్మాలి.
దీనిని బట్టి అర్థం అయ్యేది ఏమిటంటే సకల ప్రార్థనలు, ఆరాధనలు విధేయత కేవలం ఒక్క అల్లాహ్ కొరకే తగును. ఉచ్చరించే ప్రార్ధన కానీయండి, లేక అచరించే ఆరాధన కానీయండి, హృదయంలో భయపడే లేదా అభిమానించే ఆలోచన కానీయండి ఒక్క అల్లాహ్ కొరకు మాత్రమే. దీనినే ఇస్లాం అంటారు. ఇక దీనినుంచే ఆజ్ఞలు, విధానాలు, పధ్ధతులు తెలుసు కోవాలి. తౌహీద్ మూడు విధములుగా విడమర్చి తెలుపబడినది.

**3.1) తౌహీద్ రుబూబియత్** – కేవలం అల్లాహ్ మాత్రమే అన్ని కార్యాలు చేయగల సమర్థుడు
**3.2) తౌహీద్ ఉలూహియత్** – కేవలం అల్లాహ్ కు మాత్రమే అన్ని రకాల ఆరాధనలు చెందుతాయి.
**3.3) తౌహీద్ అస్మా విసిఫాత్** – అత్యుత్తమమైన పేర్లు, గుణ గుణాలన్నీ కేవలం అల్లాహ్ కే చెందుతాయి.

### <u>తౌహీద్ (ఏక దైవారాధన) యొక్క లాభములు</u>

1. ఏక దైవారాధన (తౌహీద్)యే స్వర్గమున ప్రవేశింపజేయును మరియు నరకము నుండి విముక్తి కావించును.

**అల్ మాయిద: 5:72** :– "మర్యమ్ కుమారుడైన మసీహ్ యే అల్లాహ్" అని అన్న వారు నిశ్చయంగా అవిశ్వాసానికి

పొల్పడినట్లే. వాస్తవానికి మసీహ్ ఇలా అన్నాడు " ఓ ఇస్రాయీలు సంతతి వారా! అల్లహ్ కు దాస్యం చెయ్యండి (ఆరాధించండి). ఆయన నాకూ ప్రభుపే, మీకూ ప్రభుపే. ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములగా చేసే వారికి అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించెను. నరకమే వారి నివాసం. అటువంటి దుర్మార్గులకు సహాయం చేయువారు ఎవ్వరూ లేరు"

**ముస్లిం** :- ఎవరైతే అల్లాహ్ కు సాటి కల్పించకుండా అల్లాహ్ తో కలిసారో (మరణించెనో), అతను స్వర్గమున ప్రవేశించును. ఎవరైతే అల్లాహ్‌కు సాటి కల్పించి మరణించెనో, అతను నరకమున ప్రవేశించును.

**హదీసు** :- ఎవరైతే అల్లాహ్ స్వీకరణ కొరకు లా ఇలాహ ఇల్లల్లాహ్ (ఒక్క అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఆరాధనకు అర్హులు లేరని) ప్రకటించారో, వారిపై అల్లాహ్ నరకమును నిషేధించెను.

2.పుణ్యకార్యాల స్వీకరణకు ఏకదైవారాధన మొదటి షరతు,ఇంకా బహుదైవారాధన వలన కార్యాలు నాశనమగును.

**జుమర్: 39:65** :-నిశ్చయంగా "నీ పైపు మరియు నీకు పూర్వపు ప్రవక్తల పైపు ఈవిధంగా వహీ(దైవవాణి) పంపబడినది – ఒకవేళ నీవు కూడా అల్లాహ్‌కు సాటి కల్పిస్తే నిశ్చయంగా నీ కార్యాలన్నీ వ్యర్థమై పోతాయి మరియు నీవు నష్టానికి గురౌతావు."

**అల్ కహఫ్ 18:110** :- ప్రవక్తా! ఇలా పలకండి "నిశ్చయంగా నేను కేవలం మీ లాంటి ఒక మానవుణ్ణి. నా పై దైవవాణి పంపబడుతుంది. నిశ్చయంగా మీ దైవం కేవలం ఒక్కడే(అల్లాహ్). కనుక తన ప్రభువును కలుసుకోవాలని ఆశించువారు సత్కార్యాలు చేయాలి మరియు ఆరాధనలో తన ప్రభువుకు ఎవ్వరినీ సాటి కల్పించరాదు."

ఇమాం అబూ అబ్దుల్లాహ్ అష్తరీ (రహ) ఇలా విశదీకరించెను "విశ్వసించుట అనగా, హృదయ పూర్వకంగా విశ్వసించి, సాక్ష్యమిచ్చి, సున్నత్ ప్రకారం అమలు పరచుట. అమలు లేకుండా సాక్ష్యమిచ్చిన ఎడల అది అవిశ్వాసము అగును. సాక్ష్యం మరియు అమలు ఉండి, విశ్వాసం లేని ఎడల అది కపటమగును. మరియు విశ్వాంతో సాక్ష్యమిచ్చి అమలు కూడా ఉండి సున్నతుప్రకారము లేని ఎడల అది బిద్అత్ (కల్పిత కార్యం) అగును.

తౌహీద్ ఏకదైవ(అల్లాహ్) ఆరాధన తప్పులను చెరిపివేయును, చెడులను దూరం చేయును, పాపాలనుండి శుభ్రం చేయును. హదీస్ ఖుదసీలో ఇలా తెలుపబడెను."ఓ! ఆదంకుమారుడా(మానవుడా)! నీవు భూమి నిండినంత తప్పులతో నన్ను కలిసిన యెడల, ఒకవేళ నీవు నాకు సాటి కల్పించకుండా ఉంటే, నేను నీకు భూమి నిండినంత క్షమాపణ ప్రసాదిస్తాను."అంటే అల్లాహ్‌కు సాటి కల్పించకుండా చనిపోతే అల్లాహ్ మొత్తం పాపాల్ని క్షమిస్తాడని అర్థం.

## తౌహీద్ యొక్క భాగములు :

**3.1) తౌహీద్ యొక్క మొదటి భాగం – తౌహీద్ రుబూబియత్** :- అల్లాహ్‌యే సృష్టికర్త మరియు ప్రభువు. నిశ్చయంగా అల్లాహ్‌యే సృష్టికర్త, పోషించువాడు, పుట్టించువాడు, చావునిచ్చువాడు అని నమ్ముట. అంటే సకల కార్యములందు అల్లాహ్‌కు ఎవ్వరూ తోడు లేరు. అన్ని కార్యములు ఒకే ఒక్క అల్లాహ్ నిర్వహిస్తాడు. అల్లాహ్ ఒక్కడే సృష్టికర్త అని విగ్రహారాధకులు కూడా నమ్మేటి వారు. అల్లాహ్‌కు సాటి కల్పించేవారు కూడా నమ్ముతారు.

**సృష్టికర్త యొక్క ఋజువు :-** సృష్టించువాడు లేకనే సృష్టి ఉనికి లోకి రాదు. ఏ వస్తువు కూడా తనంతట తానుగా ఉనికి లోకి రాదు. ఏ పని కూడా తనంతట తాను అయిపోదు. ఉనికి లో ఉన్న మూలకములను తీసుకొని ఒక వస్తువు తయారు చేయుట కొరకే ఎన్నో పెద్ద పెద్ద కర్మాగారములు కావాలి.ఆ మూలకములు ఉనికిలోకి తెచ్చినవాడే అల్లాహ్ (సకల రాశి సృష్టికర్త,పాలకుడు,పోషకుడు).అంటే అల్లాహ్ యొక్క సృష్టి నుంచి మేము లబ్ది పొందటం తప్ప దానిని ఏం చేయలేము. దానిసే సృష్టి అంటారు. దానిని సృష్టించిన వానిని అల్లాహ్ (సృష్టికర్త) అంటారు. అటువంటి సృష్టికర్తను విడిచి సృష్టిని ఆరాధించుట ఎంత ఘోరమొ ఆలోచించండి.

**తూర్ 52:35** :- " ఏమిటీ వారు (సృష్టికర్త లేకుండా)తమంతట తామే పుట్టారా? లేక వారే సృష్టికర్తలా?"

**జుమర్ 39:62** :- "అల్లాహ్ సకలరాశిని సృష్టించినవాడు మరియు అల్లాహ్ సృష్టినంతటినీ కనిపెట్టి

ఉన్నవాడు."సకలరాశి సృష్టికర్త అల్లాహ్ యేనని బహుదైవారాధకులు కూడా నమ్మేటి వారు. (అంటే తౌహీద్ రుబూబియత్‌ని ముష్రిక్ లు కూడా నమ్మేటి వారు)

**లుఖ్‌మాన్ 31:25** :– " ఒకవేళ మీరు వారిని భూమ్యాకాశాలను, సకలరాశిని ఎవరు సృష్టించారు? అడిగారను కోండి, వారు తప్పక అల్లాహ్ అని జవాబిస్తారు. మీరు ప్రకటించండి **సకల స్తోత్రములు అల్లాహ్ కొరకే. కాని వారిలో చాలా మంది అజ్ఞానులు.**"

**యూనుస్ 10:31 - 32** :–"వారినడగండి! భూమ్యాకాశాల నుండి మీకు ఉపాధి ఎవరు ఇస్తున్నారు? వినేశక్తి, చూచేశక్తి ఎవరి ఆధీనంలో ఉన్నాయి? నిర్జీవికి జీవం పోసేవాడు ఎవరు? జీవినుండి ప్రాణం తీసేవారు ఎవరు? ఈ విశ్వవ్యవస్థను నడుపించువారు ఎవరు? అల్లాహ్! అని తప్పకుండా వారు జవాబిస్తారు. వారిని అడగండి మరి మీరు ఎందుకు భయపడటం లేదు? ఆ అల్లాహ్ యే మీ నిజమైన ప్రభువు మరియు వాస్తవం తెలిసిన తర్వాత (సత్యాన్ని తృణీకరిస్తే) మార్గభ్రష్టత తప్ప మిగిలేది ఏమిటి? అసలు మీరు ఏ మార్గమున పోవుచున్నారు?"

**జఖ్‌రుఖ్ 43:9** :– ఒక వేళ మీరు వారిని " భూమ్యాకాశాల్ని సృష్టించింది ఎవరు అని" అడిగితే నిశ్చయంగా వారు " మహాబలవంతుడు, మహాజ్ఞాని (అల్లాహ్) యే సృష్టించాడు " అని అంటారు.

**గమనిక :–** సకలరాశి సృష్టికర్త అల్లాహ్‌యే అని నమ్మినంత మాత్రాన విధేయుడు(ముస్లిం) కాజాలడు. అల్లాహ్ యొక్క ఏకత్వం ప్రతి ఆరాధనలో తప్పక పాటించాలి.

**3.2) తౌహీద్ యొక్క రెండవ భాగం – తౌహీద్ ఉలూహియత్ (తౌహీద్ అల్ ఇబాదత్)** "ఏకదైవారాధన" అంటే సకల విధాల ఆరాధనలు కేవలం అల్లాహ్ కొరకే చేయాలి. అల్లాహ్ యే వాస్తవంగా ఆరాధనకు అర్హుడు. వేరే ఎవ్వరూ, ఏవిధమైన ఆరాధనకు అర్హులు కారు. ఎంత పెద్ద వారైనా అల్లాహ్‌తో పాటు ఆరాధనకు ఎట్టి పరిస్థిలోను అర్హులు కానేకారు. ప్రవక్తలు (సత్యసందేశపరులు) అందరూ తౌహీద్ రుబూబియత్‌తో పాటు తౌహీద్ ఉలూహియత్ కూడా ఇచ్చి పంపబడ్డారు. అల్లాహ్ , ప్రవక్తలందరినీ సకలరాశి సృష్టికర్త అయిన ఒకే ఒక అల్లాహ్‌ని మాత్రమే ఆరాధించమని, అల్లాహ్‌కు సాటి కల్పించకండి అని చెప్పటానికి మరియు వారిని భ్రష్టమార్గము నుండి సన్మార్గము పైపుకు నడపటానికి మాత్రమే పంపించెను. అల్లాహ్ కు సాటి కల్పించిన వారిని భయంకర నరకశిక్ష గురించి భయపెట్టడానికి మరియు అల్లాహ్ ఆజ్ఞలను శిరసావహించిన వారికి స్వర్గలోక సౌఖ్యాల గురించిన శుభవార్తను చాటిచెప్పటానికి పంపించెను.

**హూద్ 11:26** :– నిశ్చయంగా మేము నూహ్ (అలైహిస్సలామ్) ని ఆయన సమాజము వద్దకు ప్రవక్తగా పంపాము. (ఆయన వారితో) "నేను మిమ్ములను స్పష్టంగా హెచ్చరించుచున్నాను. అల్లాహ్ ను తప్ప మరెవ్వరినీ ఆరాధించకండి.(అలా చేస్తే) మీ పై బాధాకరమైన శిక్ష వచ్చి పడే రోజు గురించి భయపడు తున్నాను"

**హూద్ 11:50**:– మరియు ఆద్ సమాజం పైపునకు వారి సోదరుడు హూద్ (అలైహిస్సలామ్)ని పంపాము.ఆయన "ఓ నా జాతి ప్రజలారా! కేవలం ఒక్క అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప వేరే ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు. (మీవన్నీ అభూతకల్పవలు తప్ప మరేమీ కావు) నిశ్చయంగా మీరు అభాండము మొపువారు."

**హూద్ 11:61** :– మరియు సమూద్ సమాజం పైపునకు వారి సోదరుడు సాలేహ్ (అలైహిస్సలామ్) ని పంపాము. ఆయన " ఓ నా ప్రజలారా! ఒక్క అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప వేరే దేవుడు ఎవ్వరూ లేరు." అని పలికెను.

**హూద్ 11:84** :– మరియు మేము మదియన్ వద్దకు వారి సోదరుడు షుఅయీబ్(అలైహిస్సలామ్)ని పంపాము. ఆయన చేసిన బోధన – ఓ నా జాతిప్రజలారా! కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప వేరే దేవుడెవ్వరూ లేరు మూసా(అలైహిస్సలామ్) ఫిరౌన్‌తో సంభాషించినది అల్లాహ్ ఈ విధముగా ఖుర్‌ఆన్‌లొ వివరించెను.

**షూరా 26:23 - 24** :– ఫిరౌన్ మూసా (అలైహిస్సలామ్) తో ఇలా అనెను. "విశ్వ ప్రభువు అంటే ఏమిటి ? " (మూసా అలైహిస్సలామ్) ఇట్లా పలికెను " ఆకాశాలకు, భూమికి మరియు వాటి మధ్య ఉన్న సమస్తానికి ప్రభువు – నీవు నమ్మే వాడివే అయితే !"

**అరాఫ్ 7:140** :–(మూసా అలైహిస్సలామ్) ఇలా అన్నారు " ఏమిటి అల్లాహ్‌ని కాకుండా వేరే వాటిని మీ కొరకు దైవంగా నిశ్చయించాలా? వాస్తవానికి ప్రపంచంలోని సమస్త సమాజాలపై మీకు ఔన్నత్యాన్ని ప్రసాదించింది అల్లాహ్యే"

**ఆలే ఇమ్రాన్ 3:51** :– (ఈసా అలైహిస్సలామ్ తన ప్రజల నుద్దేశించి ఇలా ఉద్బోధించారు) " నిశ్చయంగా నా యొక్క మరియు మీ యొక్క ప్రభువు అల్లాహ్ యే. మీరంతా ఆయన్నే ఆరాధించండి. ఇదియే ఋజుమార్గము."

అల్లాహ్ చిట్ట చివరి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) తో ఇలా పలకమని ఆదేశించెను.

**ఆలే ఇమ్రాన్ 3:64** :–"(ప్రవక్తా) ఇలా అనండి – దైవగ్రంధాలు నొసంగబడిన ప్రజలారా! మాకు మీకు మధ్య సమానమైన ఒకే విషయం వైపునకు రండి. మనం అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ దాస్యం చేయరాదు. ఆయనకు భాగస్వాములుగా ఎవ్వరినీ చేయరాదు. మనలోని వారెవ్వరూ అల్లాహ్‌ను తప్ప మరొకరిని తమ దైవంగా చేసుకోరాదు"

**అల్ బఖర 2:21** :– " ఓ మానవులారా! మిమ్ములను మీ పూర్వీకుల్ని సృష్టించిన ఆ ప్రభువు (అల్లాహ్) నే ఆరాధించండి (పూజించండి). దీని ద్వారా నే తమను తాము రక్షించుకోగలరు."

**అన్నహల్ 16:36**:–"మేము ప్రతి సమాజం వద్దకు ప్రవక్తలను పంపాము (ఇలా తెలుపుటకు) ఏకైక అల్లాహ్(సకల రాశి సృష్టికర్త) నే ఆరాధించండి మరియు అల్లాహ్‌ని తప్ప స్వకల్పిత దేవుళ్ళను ఆరాధించకండి (మిథ్యా దైవాలకు దూరంగా ఉండండి).పైన తెలుపబడిన ఖుర్ఆన్ యొక్క సూక్తుల్లో మనం గమనించింది – ప్రతి ప్రవక్త తమ సమాజం వారిని ఉద్దేశించి పలికిన మొదటి హితోపదేశం.

**అరాఫ్ 7:65**:– "ఓ నా జాతి ప్రజలారా! మీరు ఒకే అల్లాహ్‌ని ఆరాధించండి, స్తోత్రించండి, ప్రార్థించండి. ఆయన తప్ప వేరే దేవుళ్ళెవరూ లేరు"

## <u>ఆరాధన యొక్క అర్థం (సారాంశం)</u>

విధేయత లేదా సంతోషంగా విధేయత చూపుట. ఇస్లాంలో ఆరాధన అంటే అల్లాహ్‌కు విధేయుడు అగుట. ఏ ఆజ్ఞలనైతే అల్లాహ్ ప్రవక్త ద్వారా మనకు తెలియజేసెనో, వాటిని తు.చ. తప్పకుండా పాటించుటయే విధేయత చూపుట అగును. అల్లాహ్‌కు ఇష్టమైన ప్రతి పని, అది ఏదైనా సరే, కనపడేది కానీవండి, కనపడనది కానీవండి, మనసులో ఆలోచన కానీవండి, నోటితో పలికే పలుకులు కానీవండి, చేతులతో చేసే పనులు కానీవండి ఆరాధన (ఇబాదత్) అనబడును. అంటే ప్రతి ముస్లిం యొక్క బాధ్యత ఏమిటంటే, అల్లాహ్ యొక్క ఆరాధనలో కాస్త చిన్నపాటి భాగస్వామ్యం యొక్క వాసన కూడా లేకుండా చేయాలి మరియు ప్రతి కార్యమును మన ప్రవక్త సల్లల్లాహు వ అలైహి వ సల్లం తెలిపిన విధంగానే అమలు చేయాలి మరియు స్వకల్పిత కార్యములు చేయరాదు.

ఆరాధన (ఇబాదత్) యొక్క కొన్ని రకములు : నమాజు, కాబా యొక్క తవాఫు, హజ్, ఉపవాసములు, దుఆ, సజ్దా(~సాష్టాంగం), రుకూ, భయం, సహాయం కోరుట, నమ్మకం ఉంచుట, యాచించుట, ఆశించుట, ఎతేకాఫ్ పాటించుట, ప్రార్ధన, ఆరాధన, విధేయత, శరణు వేడుట, దైవభీతి, ప్రేమ, అభిమానం, మనసులోని ఏకాగ్రత, అల్లాహ్ వైపు మనస్సు లగ్నమై ఉండుట, బలి, దానం, వేడుకొనే సకల విధానములు .... ఇంకా ఏవైతే ఖుర్ఆన్ మరియు హదీసులలో చేయమని ఆదేశింపబడినాయో వాటిని చేయుట, మరియు నిషేధింపబడినాయో వాటినుండి దూరంగా ఉండుట. మరి ఎవరైనా వీటిని అల్లాహ్ కొరకు కాకుండా వేరే వారి కొరకు చేసిన ఎడల అతడు ముష్రిక్ (బహుదైవారాధకుడు) అగును.

**మూమినూన్ 23:117**:– "ఎవరైతే అల్లాహ్‌తో పాటు వేరే ఆధారం లేని వారిని వేడుకొనే వారి లెక్క వారి ప్రభువు వద్ద ఉన్నది. నిశ్చయంగా అవిశ్వాసులు ఎప్పటికీ సాఫల్యం(ముక్తి) పొందలేరు."

**జిన్ 72:18** :–"మస్జిద్ లు ఒక్క అల్లాహ్‌కే పరిమితం, మరి అల్లాహ్‌తో పాటు మరెవరినీ యాచించకండి(ప్రార్థించకండి), వేడుకోకండి" అంటే ఒక్క అల్లాహ్ కొరకే ప్రత్యేకించి అంకితంచేయుట.

## షిర్క్ (బహు దైవారాధన లేదా విగ్రహారాధన) ఎలా ప్రారంభం అయింది ?

షిర్క్ (అల్లాహ్ కు సాటి కల్పించుట) గురించి తెలుసుకున్న తర్వాత, అది ఈ లోకంలో ఎలా ప్రారంభమైనదో తెలుసుకోవటం మంచిది. షిర్క్ మొట్టమొదట నూహ్ అలైహిస్సలామ్ కు పూర్వపుకాలంలో ప్రారంభం అయినది. అల్లాహ్ నూహ్ అలైహిస్సలామ్ ను వారి సంతతి వద్దకు ప్రవక్తగా చేసి పంపినప్పుడు ఆయన వారిని విగ్రహారాధనను విడనాడవలసినదిగా ఉద్భోదించారు మరియు సకలరాశి సృష్టికర్త అయిన ఒకే ఒక అల్లాహ్ యొక్క ఆరాధన వైపునకు పిలిచారు. దానితో ఆ ప్రజలు ఆయనను వ్యతిరేకించారు, విగ్రహారాధనకు కట్టుబడి ఉంటానికి పూనుకున్నారు, ఆయనను నిరాకరించారు, ఆయన ఉద్భోధనను త్రుణీకరించారు,ఆయనను కష్టపెట్టడం ప్రారంభించారు మరియు ఈ విధంగా ప్రకటిచారు.

**నూహ్ 71:23**:– " మరియు వాళ్ళు అన్నారు – ఎట్టి పరిస్థితిలోను మన దేవుళ్ళను (విగ్రహారాధన ను) వదలవద్దు. మరియు వద్ మరియు సువాఅ మరియు యగూస్ మరియు యఊఖ్ మరియు నసరా ని వదలవద్దు అన్నారు."
పై వాక్యము యొక్క వివరణ (సహీ బుఖారీ) లో అబ్దుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రదిఅల్లాహు అన్ హుమా యొక్క ఉల్లేఖన లో ఇలా వివరించబడినది – ఈ పేర్లన్నీ నూహ్ అలైహిస్సలామ్ కాలంనాటి ప్రజలలోని పుణ్యపురుషుల పేర్లు. వీరు చనిపోయిన తర్వాత షైతాన్ ఇట్లా ఉసి కొల్పెను." మీరు మీ సభలలో ఆ పుణ్యపురుషుల ఫొటోలు, విగ్రహములు చేసి ఉంచి వారి గురించి తెలియజేస్తుండండి" వారు అదే విధముగా చేయుటం ప్రారంభించారు. కాని ఆ ప్రజలు వారిని ఆరాధించలేదు. తర్వాత ఈ విధంగా విగ్రహాలు తయారు చేసి వారు చనిపోయారు. వారి తర్వాత వచ్చిన ప్రజలు ఆ విగ్రహాలను ఆరాధించటం (పూజించడం) ప్రారంభించారు.
హాఫిజ్ ఇబ్నె అల్ ఖయ్యిం (రహిమవుల్లాహ్) ఇలా వశదీకరించారు
"చాలామంది మతగురువులు ఇలా తెలిపారు.– ఆ పుణ్యాపురుషులు చనిపోయినప్పుడు ప్రజలు వారి సమాధుల వద్ద గుమిగూడి తపస్సులు(ధ్యానం) చేసెడివారు. ఆ తర్వాత వారి ఫొటోలు(చిత్రపటాలు), విగ్రహాలు తయారు చేశారు. ఇంకా కాలం మారే కొద్దీ, వారి తరువాత ప్రజలు వాటిని పూజించటం ప్రారంభించారు."
షిర్క్ (బహు దైవారాధన లేదా అల్లాహ్ కు సాటి కల్పించుట) ప్రారంభమగుటకు అసలు కారణం పుణ్యాపురుషుల విషయంలో గులూ (హద్దు మీరటం) వలననే. దీని వలన తెలిసినది ఏమిటంటే పుణ్యాపురుషుల విషయంలో హద్దుమీరి విధేయత చూపటం వలన ప్రజలలో షిర్క్ చోటు చేసుకుంటుంది.

**గులూ (హద్దు మీరటం) :–** ఎవరి గౌరవంలో అయినా వారిని అనుసరించడంలో మితిమీరి పోవటం. ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సంభోధించెను.

**అన్నిసా 4:171** :– "గ్రంథప్రజలారా! మీ ధర్మవిషయంలో మితిమీరి పోకండి. మరియు అల్లాహ్ విషయంలో అసలు నిజం తప్ప వేరేది అనకండి. నిశ్చయంగా మసీహ్, మరియం కుమారుడు ఈసా (అలైహిస్సలామ్) కేవలం అల్లాహ్‌చే పంపబడిన ప్రవక్త మరియు అల్లాహ్ యొక్క పలుకు మరియం వైపు పంపబడినది మరియు అల్లాహ్ నుండి వచ్చిన రూహ్ ప్రాణం"
ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్భోదించారు."ఓ నా వంశంవారా! మీరు నన్ను పొగడటంలో మితి మీరి (హద్దులు దాటి) పోవద్దు. మీరు నన్ను అల్లాహ్ ప్రసాదించిన స్థానం నుండి పెంచవద్దు. ఏ విధంగా అయితే క్రైస్తవులు ఈసా అలైహిస్సలామ్ విషయంలో హద్దు దాటి పోయారో, వారు ఆయన్ని ఆరాధించటం ప్రారంభించారు."
కాని అజ్ఞానులు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఉద్భోధనలు విడిచి, ఏదైతే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నివారించారో దానికి వ్యతిరేకంగా హద్దులు దాటి క్రైస్తవుల మాదిరిగా, మత గురువులు

మరియు పుణ్యాపురుషుల సమాధులు నిర్మించి, పెద్ద పెద్ద కట్టడములు నిర్మించి ప్రార్ధనలు, ఆరాధన మరియు సాష్టాంగం చేయుచున్నారు.

**ముత్తఫిఖ్ అలైయ్** : ఆయిషా రదిఅల్లాహు అన్‌హా ఇలా ఉల్లేఖించారు. :– ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన జీవితం యొక్క అంతిమదశలో (అంటే ఆఖరిఘడియలో) ఆయన తన దుప్పటిని ముఖంపై ఒకసారి కప్పుకుని మరల ముఖం నుంచి పక్కకి తీసి ఇలా పలికారు. "**యూదులు మరియు క్రైస్తవుల పై అల్లాహ్ యొక్క శాపం కలుగుగాక! వారు తమ ప్రవక్తల సమాధులను ప్రార్ధనాస్థలములుగా చేసిపేశారు.**" ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వాళ్ళు చేసిన అంటే అల్లాహ్‌కు సాటి కల్పించే పనులనుండి తన వంశం ను హెచ్చరించు చుండెను. మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ యొక్క సమాధి బహిర్గతము కాకుండా ఉంచబడెను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ అంత హెచ్చరించినప్పటికీ చాలా మంది కపట ముస్లింలు సమాధులపై గోరీలు కట్టుట, మరియు సమాధులను పటిష్ఠం చేసి వాటి వద్ద ప్రార్ధనలు చేయడం, చేయించడం జరుగుతుంది. మరియు ఎన్నో ఇస్లాం వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్నారు. అంతే కాకుండా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ మరణించలేదని, ఆయన పర్దా చేశారని ప్రచారం కూడా చేస్తున్నారు. వారి యొక్క ఈ అవగాహన ఇస్లాం యొక్క పునాదులకే వ్యతిరేకం. అల్లాహ్ ఇలా సంభోధించెను

**అన్‌ఆమ్ 6:59** :– "అగోచరాల తాళం చెవులు అల్లాహ్ వద్దనే ఉన్నవి. ఆయన తప్ప మరెవ్వరూ ఎరుగరు."

**లుఖ్‌మాన్ 31:34** :– " నిశ్చయంగా అల్లాహ్ వద్దనే ప్రళయదిన జ్ఞానం ఉన్నది. ఆయనే వర్షం కుర్పిస్తునాడు. తల్లి గర్భంలోనిది ఆయనకే తెలుసును. రేపు చేయబోవునది ఎవ్వరికీ తెలియదు. ఏ ప్రదేశంలో చావు రాబోతుందో ఎవ్వరికీ తెలియదు. గుర్తుంచుకోండి–అల్లాహ్‌యే అన్నీ తెలిసినవాడు."

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గురించి అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ఇలా సంభోధించెను.

**అల్ ఆరాఫ్ 7:188** :– "ఒకపేళ నేను అగోచర జ్ఞానం కలిగి ఉంటే, నా కొరకు నేను ఎన్నో ప్రయోజనములు పొందేవాణ్ణి మరియు ఏ నష్టమూ కలిగేది కాదు."

**అన్నమల్ 27:65** :– " ప్రకటించండి ! అల్లాహ్ కు తప్ప అగోచర జ్ఞానం భూమ్యాకాశాల్లో మరెవ్వరికీ లేదు. "

## 3.3 తౌహీద్ యొక్క మూడవ విభాగము – అల్లాహ్ పేర్లు, గుణ గణాలు.

అల్లాహ్ యొక్క పేర్లు మరియు గుణగణాల గురించి ఖుర్‌ఆన్ మరియు హదీసులలో తెలిపిన విధంగానే నమ్మాలి. మన ఆలోచనలకు అతీతంగా, ఊహలకు అందని విధంగా, పేటికీ పోల్చకుండా, అవగాహన చేయకుండా, అన్నిటికీ ఉత్తమముగా, ఉదాహారణలు సూచించకుండా నమ్మాలి.

**అన్నహల్ 16:60** :– "ఆయనకు అందరి కంటే ఉన్నతమైన గుణాలు ఉన్నాయి."

**అల్ ఆరాఫ్ 7:180**:–"అల్లాహ్ యే మంచిపేర్లకు అర్హుడు.ఆ మంచిపేర్లతోనే ఆయనను పేడుకోండి"

**అల్ ఆరాఫ్ 7:33 :-** "(ప్రవక్తా!) ఇలా పలకండి.'పీటిని నా ప్రభువు నిషేధించెను – సిగ్గుమాలిన పనులు, బహిరంగమైనవికాని లేక గుప్తముగా చేసే పాపములు మరియు సత్యానికి వ్యతిరేకంగా మితిమీరుట.అల్లాహ్ ఏ విధమైన ప్రమాణము అవతరింపజేయనప్పటికీ, మీరు ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పించుట (అల్లాహ్ అన్నాడని). మీకు తెలియని విషయాన్ని మీరు అల్లాహ్ పేరుతో చెప్పటం.'"

**బని ఇస్రాయీల్ 17:36 :-** "మీకు తెలియని విషయం పెంట పడకండి. నిశ్చయముగా కళ్ళూ, చెవులూ, మనస్సూ అన్నిటి విషయములోనూ విచారణ జరుగును."

**అష్షూరా 42:11** :–"ఆయన లాంటిది ఏదీ ఉనికిలోనే లేదు. ఆయన నిశ్చయంగా వినువాడు మరియు చూచువాడూనూ."

**అన్నహల్ 16:74** :– "... అల్లాహ్ కు పోలికలను కల్పించకండి. అల్లాహ్ ఎరుగును, మీరెరుగరు."

ఇదే విధముగా ఖుర్ఆన్ మరియు హదీసులలో తెలుపబడిన అల్లాహ్ యొక్క పేర్లు మరియు గుణగణములను తప్పక విశ్వసించాలి. అంతేకాక అల్లాహ్ యొక్క పేర్లు మరియు గుణగణములను వేరే ఉనికిలోని వాటితో పోల్చకూడదు. అల్లాహ్ ప్రతి విషయములోనూ ఉత్తముడు, ఊహకి అందనంత ఉత్తముడు. అందుచే ఊహించి పోల్చకూడదు."

**తాహా 20:110** ::– "సృష్టిరాశుల జ్ఞానం అల్లాహ్ యొక్క ఔన్నత్యాన్నికి చేరలేవు.(మనిషి జ్ఞానము అల్లాహ్ యొక్క ఔన్నత్యాన్ని తాకలేవు)"

అల్లాహ్ యొక్క పేర్లు కొందరు మానవులు పెట్టుకుంటారు. కాని అల్లాహ్ యొక్క నామముల ఔన్నత్యాన్ని మానవులు ఎన్నటికీ చేరలేరు. అదే విధంగా అల్లాహ్ యొక్క గుణగణాల ఔన్నత్యాన్ని మానవుల గుణగుణాలు చేరలేవు.ఊదా :– సమ్ఆ (వినుట), బసర్ (చూచుట). మన చూపు, మన వినికిడి పరిమితం, కాని అల్లాహ్ చూపు, వినికిడి అపరిమితం, మానవుల ఊహలకందనంత ఔన్నత్యంతో కూడుకున్నవి.

## 4.0 <u>ఇస్లాం పరిధి నుంచి బహిష్కరింపజేసే కార్యములు:</u>

క్రింద తెలుప బడిన అతి ఘోరమైన ఈ పది కార్యములు మానవుణ్ణి ఇస్లాం పరిధి నుంచి బహిష్కరింపచేయును.

**4.1)** అల్లాహ్‌కు భాగస్వాములు కల్పించువారు ముస్లింలు కాజాలరు.

**అన్నిసా 4:116 :-** "అల్లాహ్‌కు సాటి (భాగస్వామ్యం) కల్పించు వారిని అల్లాహ్ అస్సలు క్షమించడు. షిర్క్ తప్ప వేరే పాపములను అల్లాహ్ తన ఇష్టానుసారం క్షమిస్తాడు"

**మాయిద 5:72** :– "నిశ్చయంగా అల్లాహ్‌కు భాగస్వాముల్ని కల్పించువారికి అల్లాహ్ స్వర్గమును నిషేధించెను మరియు అతని నివాసము నరకమే, (నిశ్చయముగా) పాపాత్ములకు సహాయం చేయువారు ఎవ్వరూ లేరు". అంటే అల్లాహ్‌కు భాగస్వాములు కల్పించువారు అవిశ్వాసులు. చనిపోయిన వారిని వేడుకొనుట, సమాధులకు మొక్కుట, అల్లాహ్ పేరుమీద కాకుండా వేరేవాని పేరుమీద బలి ఇచ్చుట..మొదలైనవన్నీ షిర్క్‌లోని విధానములు

**4.2)** తమకి మరియు అల్లాహ్‌కి మధ్య ఎవరినైనా మధ్యవర్తి (సిఫార్సు చేసేవాడు)గా చేసి వేడుకొనుట, మరియు వారిని నమ్ముట వారి సిఫారసుపై నమ్మకం ఉంచుట అవిశ్వాసమే అవుతుందని మత గురువులందరి అభిప్రాయం.

**4.3)** ఎవరైనా, అవిశ్వాసిని, లేదా బహుదైవారాధకుడిని, అవిశ్వాసి అని నమ్మనివారు మరియు వారి యొక్క అవిశ్వాసములో అనుమానం ఉన్నా లేదా వారి యొక్క ధర్మం కూడా నిజమే అని నమ్మినా సరే, వారు కూడా అవిశ్వాసులుగా భావించబడతారు.

**4.4)** ఎవరైనా వేరే విధానాన్ని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహు వసల్లమ్ తెచ్చిన నిబంధనల (షరియత్) కంటే ఉత్తమమైన విధానమని అనుకుంటే వారు అవిశ్వాసులు. వేరే వారి మాటకు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లమ్ మాటపై ప్రాముఖ్యత ఇచ్చువారు అవిశ్వాసులు.

**4.5)** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ యొక్క షరియత్ (నియమనిబంధనల) ను హృదయపూర్వకంగా స్వీకరించకపోవుట అవిశ్వాసము. అతను దానిపై అమలు చేస్తున్నా మనస్సు దానికి వ్యతిరేకంగా నిర్ణయించిన ఎడల అతను అవిశ్వాసి అగును.

**ముహమ్మద్ 47:9** :– "ఎందుకంటే వారు అల్లాహ్ అవతరించిన షరియత్‌ను అంగీకరించలేదు. అందుచే అల్లాహ్ వారి కార్యములను వ్యర్థము చేసేను."

**4.6)** అల్లాహ్ గురించి గాని ప్రవక్త గురించి గాని లేదా షరియత్‌ను ఎగతాళి చేసినవారు అవిశ్వాసులు.

**అత్‌తౌబా 9: 65 - 66** :– " ప్రకటించండి! ఏమిటి అల్లాహ్ మరియు ఆయన నిదర్శనాలను ఎగతాళి చేయటానికా? మరియు ఆ ప్రవక్తతో ఎగతాళమా? ఇక సాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన తర్వాత అవిశ్వాసానికి పాల్పడ్డారు."

**4.7)** జాదు (చేతబడి) చేయుట మరియు చేయించుట కూడా అవిశ్వాసుల పని.

**అల్ బఖర 2:102** :– "వారిద్దరూ అప్పుడు వరకూ ఎవ్వరికీ జాదు నేర్పించేవారు కాదు. ఇలా అనే వరకూ మేము ఒక పరీక్ష నీవు అవిశ్వాసానికి పాల్పడకు"

**4.8)** విశ్వాసులకు వ్యతిరేకంగా అవిశ్వాసులకు సహాయం చేసేవారు.

**అల్ మాయిద 5:51** :– "మీలో ఎవరైనా వారితో (అవిశ్వాసులతో) స్నేహం చేసిన యెడల నిశ్చయంగా వారు వారిలో వారే. నిశ్చయంగా అల్లాహ్ దుర్మార్గులకు ఎప్పటికీ ఋజుమార్గం చూపడు."

**4.9)** ఎవరైనా ఇస్లామీ షరియత్‌లో కొన్నింటిని విడిచి జీవించే సదుపాయం కొంతమందికి ఉందని భావించువారు అవిశ్వాసులు.

**ఆలె ఈమ్రాన్ 3:85** :– "ఎవరైనా విధేయతా ధర్మం (ఇస్లాం) కాకుండా వేరే విధానాన్ని అనుసరించిన ఎడల, వారి విధానం స్వీకరించబడదు. ప్రళయదినం రోజున అతడు నష్టపోయేవారిలోని వాడగును."

**4.10)** అల్లాహ్ యొక్క దీన్(ధర్మం)తో సంబంధం లేకుండా జీవించువారు, ఇస్లాం గురించి నేర్చుకోనివారు,ఆచరించనివారు అవిశ్వాసులు.

**సజ్దా 32:22** :– "తన ప్రభువు వాక్యాల ద్వారా బోధించబడినపుడు, వాటి పట్ల విముఖుడయ్యే వానికంటే దుర్మార్గుడెవరు? అటువంటి అపరాధులతో మేము తప్పక ప్రతీకారం తీర్చుకుంటాము."

పైన తెలుపబడిన అవిశ్వాసకార్యముల నుండి మేము చాలా జాగ్రత్త వహించాలి. అల్లాహ్ యొక్క భయంకర శిక్షల నుండి భయపడుతూ, అల్లాహ్‌ను క్షమాపణ వేడుకుంటుండాలి మరియు అల్లాహ్ ఈ పాపముల నుండి మమ్మల్ని రక్షించమని, కాపాడమని వేడుకుంటుండాలి. యా అల్లాహ్ ! మమ్మల్ని అవిశ్వాసం నుంచి కాపాడు. ఆమీన్.

## <u>5.0 విశ్వాసము యొక్క స్థంభములు</u>

**సూరయె మాయిద 5:5 :-** "విశ్వాసాన్ని నిరాకరించిన వాని కార్యాలు వ్యర్థమగును, మరియు వాడు తీర్పుదినాన నష్టపోయిన వారిలోని వాడగును."

**సూరయె అజ్జుమర్ 39:65 :-** నిశ్చయంగా నీ వైపు మరియు నీకు పూర్వపు ప్రవక్తల వైపు దైవవాణి పంపబడింది. ఒకవేళ నీవు కూడా అల్లాహ్ కు సాటి కల్పిస్తే నీ కార్యాలన్నీ వ్యర్ధమౌను మరియు నీవు నష్టానికి గురౌతావు

ఖుర్ ఆన్ మరియు హదీసుల ప్రకారం ఈ క్రింద తెలుపబడిన 6 విషయాలపై విశ్వసించుట తప్పని సరి. వాటిని వివరంగా తెలుసుకుందాం.

**1>** అల్లాహ్ పై విశ్వాసముంచుట
**2>** దైవదూతలపై విశ్వాసముంచుట
**3>** దైవవాణులపై విశ్వాసముంచుట
**4>** దైవ ప్రవక్తలపై విశ్వాసముంచుట
**5>** ప్రళయదినంపైన విశ్వాసముంచుట
**6>** తఖ్దీర్ (అదృష్టం) పై విశ్వాసముంచుట.

**5.1) అల్లాహ్ పై విశ్వాసముంచుట** – అంటే అల్లాహ్ ఒక్కడే నిజమైన దేవుడని విశ్వసించుట మరియు అల్లాహ్ ఒక్కడే సర్వ ఆరాధనలకు అర్హుడని, మరియు వేరే ఎవ్వరూ ఏ విధమైన ఆరాధనకు అర్హులు కారని కచ్చితంగా నమ్ముట. ఎందుకంటే అల్లాహ్ ఒక్కడే సకలరాశి సృష్టికర్త, అనంతకరుణామయుడు, కృపాశీలుడు, దయచూపువాడు మరియు అందరికీ సకల సదుపాయములు, ఉపాధి చేకూర్చువాడు, మరియు బహిర్గతమైనవి, గుప్తమైనవి అన్నీ తెలిసినవాడు ఎవరైతే విధేయత చూపారో వారికి పుణ్యము ప్రసాదించువాడు మరియు అవిధేయతకు పాల్పడిన వారిని శిక్షించు అధికారము, ఆ అల్లాహ్ కే కలవు. అల్లాహ్ జిన్నులను మరియు మానవులను కేవలం అల్లాహ్ యొక్క ఆరాధన కొరకే సృష్టించెను. సృష్టికర్త మహోన్నతమైనవాడుగా మరియు సృష్టి అంతా ఆయన అధీనంలో ఉన్నదిగా నమ్మాలి. సృష్టికర్త మరియు సృష్టిగాని, సృష్టిరాశులు గాని, ఎప్పటికీ ఒక్కటి కా.లేవు. సృష్టికర్త – మన ప్రభువు, సృష్టి – అల్లాహ్ చే సృష్టింపబడినది, అల్లాహ్ చే ఉనికి ఇవ్వబడినది, మరియు సృష్టిని అంతం చేసే అధికారం, స్థోమత అల్లాహ్ (సృష్టికర్త) కు కలవు అని విశ్వసించాలి.

**జారియత్ : 51:56 - 58 :-** "నేను జిన్నాతులను, మానవులను కేవలం నా ఆరాధన కొరకు మాత్రమే సృష్టించాను. నేను వారి నుండి ఉపాధి కోరడం లేదు. వారిని నేను అన్నం కోరడం లేదు. అల్లాహ్ యే స్వయంగా అందరికీ ఉపాధి కల్పించువాడు, బలమైన వాడూ, సకలకార్యాలు అధీనంలో గలవాడు"

ఈ విషయాన్ని అందరికీ తెలియ జేయుటకు, మరియు అందరినీ అల్లాహ్ వైపుకు పిలుచుటకు అల్లాహ్ తన ప్రవక్తలను పంపెను, దైవ వాణులను అవతరింపజేసెను, నిరాకరించిన వారిని భయపెట్టుటకు ప్రతి జాతి వద్దకు ప్రవక్తల్ని పంపెను, అందరినీ హెచ్చరించెను.

**అన్నహల్ 16:36** :– "మేము ప్రతి సమూహము వద్దకు ప్రవక్తల్ని పంపినాము. "మానవులారా! కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి, తాగూత్ నుండి దూరంగా ఉండండి."(షిర్క్, బహు దైవారాధన, సాటి కల్పించుట నుండి) ఆరాధన అంటే ప్రతి ప్రార్థన అల్లాహ్ కొరకే ప్రత్యేకించుట, వేడుకొనుట, భయపడుట, ఆశించుట, నమాజు ఆచరించుట, ఉపవాసముండుట, జిబహ్ చేయుట, మొక్కుకొనుట లాంటి ప్రార్థనలన్నీ అల్లాహ్ కొరకు అతి ఎక్కువ వినయతతో ఆయన యొక్క గొప్పతనాన్ని స్మరిస్తూ భయపడుతూ, ప్రేమిస్తూ, మనల్ని అల్లాహ్ ముందు అతి బలహీనుడుగా గుర్తుంచుకొని నిర్వర్తించాలి. ఖుర్ ఆన్ అసలు సకలరాశి సృష్టికర్త కేవలం అల్లాహ్ ఆరాధనకొరకు మాత్రమే అవతరింపబడినది అని గుర్తించుకోవలెను.

**అజ్జుమర్ 39:11 :-** (ఓ ప్రవక్తా!) వారికి ఇలా చెప్పు, "ధర్మాన్ని అల్లాహ్ కే ప్రత్యేకించి, ఆయనకు మాత్రమే దాస్యం చేయి అని నాకు ఆజ్ఞ ఇవ్వబడినది."

**బని ఇస్రాయిల్ 17:23**::– " మీ ప్రభువు ఆయన్ని తప్ప మరెవ్వరినీ ఆరాధించవద్దని ఆజ్ఞాపించివేసెను. "

**గాఫిర్ 40:14** :– "మీరు ధర్మాన్ని ప్రత్యేకించి ఒకేఒక్క అల్లాహ్‌నే వేడుకుంటుండండి, అవిశ్వాసులు ఎంత చెడుగా తలచినా(అసహ్యించుకున్నా..)...."

**5.2) దైవదూతలపై విశ్వాసముంచుట** – దైవదూతలు అల్లాహ్ యొక్క సృష్టిఅని మరియు అల్లాహ్ విధేయతలో పని చేయుటకు నిర్ణయించబడిన వారు అని మరియు వారి పేర్లు ఖుర్ఆన్, సహీ హదీసులలో తెలువబడినవి కూడా నమ్మాలి – జిబ్రయీల్ అలైహిస్సలామ్, మీకాయీల్ అలైహిస్సలామ్, ఇస్రాఫీల్ అలైహిస్సలామ్, .......

**ముస్లిం హదీసు :–** ఆయిషా రదియల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించారు, "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉద్బోధించారు"దైవదూతలు జ్యోతి(నూర్)తో పుట్టింపబడినారు,జిన్నాతులు అగ్నితో పుట్టింపబడినారు మరియు ఆదం అలైహిస్సలామ్ దేనితో పుట్టింపబడినారో మీకు తెలుపబడినది" (అంటే మట్టితో)

**5.3) దైవవాణులపై విశ్వాసముంచుట** – అల్లాహ్ ప్రజలకు తౌహీద్ గురించి తెలియజేయటానికి ప్రవక్తలపై దైవవాణులను అవతరింపజేశాడని విశ్వసించాలి. అల్లాహ్ తెలిపిన దైవవాణుల పేర్లు కూడా నమ్మాలి. తౌరాత్,

జుబూర్, ఇంజీల్ యే కాకుండా ఖుర్ఆన్ చివరి దైవవాణి అని కూడా విశ్వసించాలి. అంతే కాకుండా దైవవాణులన్నీ చివరి దైవవాణి ఖుర్ఆన్ ను ధృవీకరిస్తాయి అని మరియు ఖుర్ఆన్ అన్ని దైవ వాణులను ధృవీకరిస్తుందని నమ్మాలి. అంతే కాక ప్రతి ఒక్కళ్ళు ఖుర్ఆన్‌లోని ఆజ్ఞలను తప్పకుండా పాటించాలి.

**అన్ఆమ్ 6:155 :-** "మరియు మేము ఈ గ్రంధాన్ని (నీ పై) అవతరింపజేశాము. ఇది ఎన్నో శుభాలు గల గ్రంధము, కావున మీరు దీనిని అనుసరించండి. భయభక్తులు కలిగి ఉండండి. మీరు కరుణింపబడగలరు."

**అన్నహల్ 16:89** :- "మేము ఈ గ్రంధాన్ని నీ పై అవతరింపజేశాము. ఇది ప్రతి విషయాన్ని స్పష్టంగా వివరిస్తుంది. విధేయుల కొరకు ఉపదేశం, కారుణ్యం, శుభవార్త" ఎవరైనా దైవవాణి (ఖుర్ఆన్) యొక్క ఆజ్ఞలను గాని ఏఒక్క వాక్యాన్ని గాని నిరాకరించిన ఎడల అతను అవిశ్వాసి అగును. ఖుర్ ఆన్ అల్లాహ్ చే అవతరింపబడినదనీ, దానిని అల్లాహ్ యే భద్రపరుస్తాడని విశ్వసించాలి.

**5.4) దైవప్రవక్తల పై విశ్వాసముంచుట** – ప్రవక్తలు (సందేశపరులు) అందరిపై మనము విశ్వాసముంచాలి. నిజమైన ఇస్లాం గురించి తెలుపుటకు, ఋజుమార్గమున నడిచిన వారికి శుభసందేశమిచ్చుటకు మరియు ఋజుమార్గాన్ని నిరాకరించిన వారిని భయపెట్టుటకు మానవుల వైపునకు ప్రవక్తల్ని అల్లాహ్ పంపెను,అని విశ్వసించాలి. అందరి ప్రవక్తలలోను ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ అంతిమ ప్రవక్త అని మరియు ప్రవక్తల ఇమాం అని నమ్మాలి.

**అన్నహల్ 16:36 :-** " మేము ప్రతి సమాజము వద్దకు ప్రవక్తల్ని పంపినాము. ప్రజలందరినీ కేవలం అల్లాహ్ ఒక్కడినే ఆరాధించమని మరియు తాగూత్‌ల (స్వకల్పిత దేవుళ్ళ) నుండి దూరంగా ఉండమని తెలుపుటకు."

**అహ్‌జాబ్ 33:40** :- "(ప్రజలారా!) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ మీ లోని మగవారిలో ఎవ్వరి తండ్రీ కాదు. కాని అల్లాహ్ యొక్క ప్రవక్త మరియు ప్రవక్తల పరంపర ఆయనతో ముగింపబడినది. (అంటే అంతిమ ప్రవక్త)."

ఖుర్ఆన్ మరియు హదీసులలో తెలుపబడిన ప్రవక్తల పేర్లను కూడా నమ్మాలి.

**ఉదాహరణ :-** ఇబ్రాహీం అలైహిస్సలామ్, నూహ్ అలైహిస్సలామ్, మూసా అలైహిస్సలామ్, దావూద్ అలైహిస్సలామ్, ఈసా అలైహిస్సలామ్, సులైమాన్ అలైహిస్సలామ్, హూద్ అలైహిస్సలామ్, సాలేహ్ అలైహిస్సలామ్, ఇస్మాయీల్ అలైహిస్సలామ్, యాఖూబ్ అలైహిస్సలామ్, ఇస్‌హాఖ్ అలైహిస్సలామ్, యూసుఫ్ అలైహిస్సలామ్, యూనుస్ అలైహిస్సలామ్, షుఅయీబ్ అలైహిస్సలామ్, జకరియ్యా అలైహిస్సలామ్, యహ్యా అలైహిస్సలామ్, అయ్యూబ్ అలైహిస్సలామ్, చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహ్ అలైహి వసల్లమ్ ఈ సమాజము వద్దకు (మనవద్దకు) పంపబడిన ప్రవక్త. ప్రవక్తను విశ్వసించడం అంటే ఆయన చెప్పిన ప్రతి ఇస్లామియా మాటను ఎట్టి పరిస్థితిలోను నిరాకరించకుండా నమ్మాలి, విశ్వసించాలి, అమలు చేయాలి.

ప్రవక్త యొక్క సహీ హదీసు తెలుపబడినప్పుడు – ఇది మా ఇమాము దగ్గర లేదు, ఇది మా గురువు గారి దగ్గర లేదు, మా ముర్షద్ గారి దగ్గర లేదు అంటే అది ప్రవక్తని విశ్వసించినట్లు కాదు, నిరాకరించినట్లు. ఇక్కడ గుర్తించుకోవలసినది అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు మాత్రమే షరియత్ నొసంగబడినది. .ఎవరైతే ప్రవక్త ఆదేశానుసారము అమలు చేస్తారో వాళ్ళ కార్యములు మాత్రమే స్వీకరించబడును. ప్రవక్త విధానానికి వ్యతిరేకంగా ఉన్న పని స్వీకరించబడదు, అది ఏ ఇమాము విధానమైనా లేక ముర్షద్ విధానమైనా సరే.

**ముస్లిం హదీసు :-** మన్ అమిల అమలన్ లైస అలైహి అమ్రునా ఫహువరద్ద్: (నా విధానం కాని అమలు ఎవరైనా చేసిన ఎడల ఆ కార్యములు రద్దు చేయబడును.)

మన ప్రియతమ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవన విధానం తెలుసుకొనుట , అమలు చేయుట, వేరేవారికి (తెలియని వారికి) తెలియజేయట ప్రతి ముస్లిం బాధ్యత.

**5.5) ప్రళయ దినంపై విశ్వాసముంచుట –** ఖయామత్ ప్రళయదినం పై విశ్వాసముంచుట అంటే మరణించిన తర్వాత జరగబోయే అన్నీ (ఏవైతే అల్లాహ్ ఖుర్ఆన్ లో తెలిపెనో మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ హదీసులో తెలుపబడినవి అవన్నీ) సమాధిలోని పరీక్ష (మన్ రబ్బుక, మన్ దీనుక, మన్ నబియ్యుక) సమాధిలోని శిక్ష, సమాధిలోని ప్రసన్నత ప్రళయదిన కష్టాలు, ప్రళయదిన లెక్క, పుల్ సిరాత్, మీజాన్, కర్మలపత్రం (ఆమాలునామా) ఇవ్వబడుట, అల్లాహ్ పంపిన సూచనలను అనుసరిస్తూ సత్కార్యాలు చేసిన వారికి కుడిచేతిలో కర్మలపత్రం ఇవ్వబడుట, మరియు అల్లాహ్ పంపిన సూచనలను అనుసరించక దుష్టకార్యాలు చేసిన వారికి ఎడమ చేతిలో కర్మలపత్రం ఇవ్వబడుట. పాపపుణ్యాలకు ఖచ్చితమైన ప్రతిఫలం ఇవ్వబడునని విశ్వసించుట. హౌజకౌసర్, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నొసంగబడునని,స్వర్గం–నరకం ఉన్నాయని విశ్వసించుట. ముక్తిపొందిన (ఉత్తీర్ణుడైన) విశ్వాసి తన ప్రభువు అల్లాహ్‌ని తన కళ్ళతో చూస్తాడు మరియు అల్లాహ్ వారితో మాట్లాడి వారికి నొసంగును. వీటన్నిటినీ ఖుర్ఆన్ మరియు హదీసులలో విశదీకరించినట్లు నమ్మాలి. స్వర్గంలోని సుఖాలు,నరకంలోని కష్టాలు కూడా ఖుర్ఆన్, హదీసులో తెలుపబడిన విధంగానే ఉంటాయని నమ్మాలి.

**5.6) తఖ్‌దీర్ పై విశ్వాసముంచుట –** దీనిలో 4 విషయాలపై విశ్వాసముంచాలి

**అ)** అల్లాహ్ జరగబోయేవి, జరిగిపోయినవి అన్నీ తెలిసినవాడు, అల్లాహ్ ప్రతి జీవి యొక్క ప్రతి చిన్న విషయము, వారి ఉపాధి, వారి కార్యములు వాళ్ళ పరిస్థితి అన్నీ తెలిసిన వాడు, ఉనికిలో ఏదీ అల్లాహ్‌కి తెలియనిది లేదు .
**తౌబా 9:115 :-** "నిశ్చయంగా అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు"

**ఆ)** అల్లాహ్ నిశ్చయించినవన్నీ లిఖించి, గ్రంథరూపంలో భద్రపరచి ఉంచాడు.
**యాసీన్ 36:12 :-** "మరియు మేము ప్రతిదీ ఒక స్పష్టమైన గ్రంథంలో లిఖించి ఉంచాము"

**ఇ)** అల్లాహ్ నిశ్చయించినదే జరుగును
**ఆలె ఇమ్రాన్ 3:40 :-** "అదే విధంగా అల్లాహ్ తాను కోరినదానిని చేస్తాడు"

**ఈ)** సకలరాశి సృష్టికర్త అల్లాహ్ ఒక్కడే. ఆయనకు భాగస్వాములు లేరు.
**అల్ అన్ఆమ్ 6:102** :– "ఆయనే అల్లాహ్, మీ యొక్క ప్రభువు, ఆయన తప్ప వేరే ఆరాధ్యుడు ఎవ్వరూ లేరు (ఆయన తప్ప వేరే ఎవ్వరూ ఆరాధనకు అర్హులు లేరు). ఆయనే సకల రాశి సృష్టికర్త.(కనుక) మీరు ఆయననే ప్రార్థించండి (ఆరాధించండి) ఆయనే ప్రతిదానికి సంరక్షకుడు (ప్రతిదీ జరిపించువాడు).

# ప్రశ్నలు

01. లా ఇలాహ ఇల్లల్లాహ యొక్క షరతులను ఆధారాలను తెలుపండి
02. ముహమ్మదుర్రసూలుల్లాహ సల్లల్లాహు అలైహి వసల్లమ్ యొక్క షరతులను ఆధారాలతో తెలుపండి.
03. దరూద్ యొక్క అర్థం తెలుపండి.
04. సూరె హుజురాత్ 49:15 వ ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
05. అజ్జుమర్ 39:54 వ ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
06. ఆలెఇమ్రాన్ 3:31 వ ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
07. సూరె అన్నిసా 4:80 వ ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
08. తౌహీద్ యొక్క అర్థం తెలుపండి
09. తౌహీద్ లోని మూడు భాగాలు ఆధారాలతో తెలుపండి.
10. తౌహీద్(ఏకదైవారాధన) లాభాలు మరియు బహుదైవారాధన నష్టాలు ఆధారాలతో తెలుపండి.
11. పుణ్యకార్యాల స్వీకరణ కోసం ఏకదైవారాధన షరతు అని ఆధారాలతో తెలుపండి.
12. అల్ కహఫ్ 18:110 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
13. సూరె జుమర్ 39:162 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
14. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం తన సమాజము నుద్దేశించి పలికిన మొదట హితోపదేశం తెలుపండి.
15. ప్రార్థన యొక్క అర్థం వివరించండి.
16. సూరె మూమిన్ 23:117 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
17. భూమిపై బహుదైవారాధన ఎలా ప్రారంభమైనది వివరించండి.
18. సూరె నిసా 4:71 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి
19. సూరె బని ఇస్రాయీల్ 17:36 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
20. అల్లాహ్ యొక్క పేర్లు, గుణగణాలను ఏ విధంగా విశ్వసించాలో తెలుపండి.
21. ఇస్లాం పరిధి నుండి బహిష్కరింపజేసే కార్యాలు తెలుపండి.
22. అన్నిసా 4:116 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
23. ఆలె ఇమ్రాన్ 3:85 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
24. సూరె ముహమ్మద్ 47:9 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
25. విశ్వాసం యొక్క మూలస్థంభాలు ఆధారాలతో తెలుపండి.
26. సూరె అన్నహల్ 16:36 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
27. సూరె జారియాత్ 51:56-58 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.
28. అలె ఇమ్రాన్ 3: 40 ఆయత్ గాని, దాని అర్థం గాని తెలుపండి.

✿ ✿ ✿ ✿ ✿

# (فقه)

# ఫిఖ్

# 1

## Telugu (تـلْغُوا)


బాషా ముహమ్మద్ (సాబ్ బాషా) باشا محمد

**Divya Quran Educational Foundation, Hyderabad.**
**www.teluguquran.com**



المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة

Islamic Propagation Office in Rabwah

P.O.Box 29465 RIYADH 11457 – TEL 4454900 – 4916065
FAX: 4970126 - E-Mail: rabwah@islamhouse.com
http://www.islamhouse.com

# ఫిఖ్ హ్  - ఇస్లాం తర్కశాస్త్రం (ధర్మ శాస్త్రం)

## విషయసూచిక


1. ధర్మ జ్ఞాన ప్రాముఖ్యత    1
2. ఇస్లాం నిర్వచనం    6
3. ఇస్లాం మొదటి కీలకభాగం - అష్షహాద    6
4. ఇస్లాం నాలుగవ కీలకభాగం - తప్పనిసరి దానం (జకాత్)  7
5. ఇస్లాం మూడవ కీలకభాగం - ఉపవాసం ( సౌమ్)   8
6. ఇస్లాం ఐదవ కీలకభాగం - హజ్ కోసం మక్కాయాత్ర    11
7. ఇస్లాం రెండవ కీలకభాగం - నమాజ్ ( సలాహ్)
    1. నమాజు గురించి వివిధ ప్రవక్తలు చేసిన బోధనలు    12
    2. నమాజు ప్రాముఖ్యత ఖుర్ఆన్ & హదీథ్ ఆధారంగా    13
    3. తహారత్ (మలమూత్రాలు విసర్జించి పరిశుద్ధత పొందే పద్ధతి)    15
    4.. వుజు (కాలకృత్యాలు తీర్చుకునే) పద్ధతి  15
    5. గుసుల్ ( స్నానం)  చేసే పద్ధతి    18
    6. నమాజు చేయడానికి గల ముఖ్యమైన నిబంధనలు    20
    7. నమాజు చేయడానికి పాటించవలసిన కనీస విషయాలు    20
    8. నమాజు చేయు విధానం    21
    9. నమాజు ను భగ్నం చేయు ముఖ్య విషయాలు   24
    10. నమాజు సమయంలో చేయవద్దని వారించిన విషయాలు    24
8. ప్రశ్నలు    25

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ

**బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం**

*అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో*

# 1. ధర్మజ్ఞాన ప్రాముఖ్యత : -

## 1. ఖుర్ఆన్ ద్వారా ధర్మ జ్ఞాన ప్రాముఖ్యత నిరూపణ -

﴿........ يَرْفَعِ اللهُ الَّذِينَ آمَنُوا مِنْكُمْ وَ الَّذِينَ أُوتُوا العِلْمَ دَرَجَاتٍ .........﴾ [المجادلة 11:58]

"యర్ ఫ ఇల్లాహు అల్లజీదీన ఆమనూ మిన్కుమ్ వల్లజీన ఊతుల్ ఇల్మ దరజాత" **అల్ ముజాదలహ్ 11:58** - "మీలో విశ్వసించిన వారికి, జ్ఞానము ప్రసాదించబడిన వారికి అల్లాహ్ ఉన్నత స్థానాలను ప్రసాదిస్తాడు"

## 2. హదీసు ద్వారా జ్ఞానప్రాముఖ్యత నిరూపణ -

అబూహురైరా(రదిఅల్లాహుఅన్హు) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త(సల్లల్లాహుఅలైహివసల్లం) ఇలా ప్రకటించారు "ఎవరైతే (ఇస్లాంధర్మ) జ్ఞానాన్ని అభ్యసించే మార్గాన్ని అనుసరిస్తారో, వారికోసం అల్లాహ్ స్వర్గమార్గాన్ని సులభతరం చేస్తాడు" ముస్లిం, తిర్మిజీ

مَنْ سَلَكَ طَرِيقًا يَلْتَمِسُ فِيهِ عِلْمًا سَهَّلَ اللهُ لَهُ بِهِ طَرِيقًا إِلَى الْجَنَّةِ

**<u>ఫిఖ్హ్(తర్కం) యొక్క భాషానిర్వచనం</u>**-"ఏ విషయంలోనైనా లోతుగా దృష్టిసారించడాన్ని మరియు దాని లోతుపాతుల్ని గ్రహించడాన్ని **ఫిఖ్హ్** (తర్కం)" అంటారు.

**<u>ఫిఖ్హ్ (తర్కం) యొక్క పారిభాషికార్థం</u>** - " మానవజీవితంలో తప్పక ఆచరించవలసిన ఇస్లామీయ ఆదేశాలను స్పష్టమైన ఆధారాల ఆధారంగా తెలుసుకోవడం"

**<u>ఫిఖ్హ్ (తర్కం) రెండు అంశాలపై ఆధారపడి ఉంది -</u>**

1) ప్రతి ముస్లింకు అల్లాహ్‌తో గల సంబంధం (అహ్కాముల్ ఇబాదాత్) - ఒక ముస్లింకు తన సృష్టికర్తతో గల సంబంధాలు అంటే అన్ని రకాల ఆరాధనలు మరియు వాటి ఆదేశాలు తెలుసుకోవటం.

2) ప్రతి ముస్లింకు తన సమాజంతో గల సంబంధం (అహ్కాముల్ ముఆమలాత్) - ఒక ముస్లింకు తన సమాజంతో గల సంబంధాలు అంటే సమాజంలో ఎదురయ్యే ప్రతివిషయం మరియు వాటి ఆదేశాలు. (ఇచ్చిపుచ్చుకోవడం. వర్తకవాణిజ్యాలు మొదలైనవి)

పైన పేర్కొన్న విషయాలను బట్టి, విశదంగా తెలిసింది ఏమనగా ఏవిధంగానైతే ఫిఖ్ హ్ **ఆత్మనిబంధనయో** (ఆత్మీయసంబంధమైన నియమావళియో అంటే దాసుని బంధం తన సర్వేశ్వరునితో ఉండడం), **అదే విధంగా పౌరనిబంధన కూడా** (అంటే ఒకవ్యక్తి వ్యవహారం మరొకనితో ఏవిధంగా ఉండాలి) కాబట్టి ఇస్లామీయ ధర్మచట్టం (షరీయత్) మొత్తం సామాజిక, ఆధ్యాత్మిక విషయాలలో అత్యుత్తమ నియమావళిని తెలియజేయటానికే వచ్చిందనేది స్పష్టమౌతున్నది.

**ఇస్లామీయచట్టం(షరియత్) & ఇస్లామీయ తర్కశాస్త్రం(ఫిఖ్) మధ్య గల భేదం:**

ఈ రెండింటి మధ్య కొద్దిగా భేదం గలదు. దానిని గురించి తెలుసుకోవడం అత్యంత అవసరం.

**ఇస్లామీయ ధర్మచట్టం(షరియత్)**:- దైవవాణి అయిన దివ్యఖుర్ఆన్ మరియు చిట్టచివరి దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహుఅలైహివసల్లం) యొక్క ఆచరణలు మరియు సూచనలనే ఇస్లామీయ ధర్మచట్టం(షరియత్) అంటారు. ఇది ఒక నిష్కల్మషమైన మరియు పవిత్రమైన అంశం.

**ఇస్లామీయ తర్కశాస్త్రం(ఫిఖ్)**:- ఇస్లామీయ చట్టాన్ని లేక ధర్మశాసనాన్ని(షరియత్) అర్థం చేసుకుని, వాటిని విపులీకరించడానికి ధర్మవేత్తలు పాటించిన పద్ధతినే **ఇస్లామీయ తర్కశాస్త్రం(ఫిఖ్)** అంటారు. కాబట్టి ఇస్లామీయచట్టపు (షరియత్) అంశాలను అర్థం చేసుకోవడం, అవగాహన చేసుకోవడంలో ఒక ధర్మవేత్తకు మరొక ధర్మవేత్తకు మధ్య కొన్ని అభిప్రాయభేదాలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. కాని ఏ ధర్మశాస్త్రవేత్తా ఖుర్ఆన్ మరియు సహీహదీథ్ లకు వ్యతిరేకంగా తమ అభిప్రాయాలను ఎటువంటి పరిస్థితిలోనూ వ్యక్తం చెయ్యలేదు. సహీహదీథ్ ఆ సమయంలో వారికి చేరకపోవటం వలన వారి అభిప్రాయాలు ఆ సహీహదీథ్ కు భిన్నమై ఉండవచ్చు.

**ఇస్లామీయ ధర్మచట్టం (ధర్మశాస్త్రం - షరియత్) యొక్క మూలాధారాలు:-** నాలుగు.

1. ఖుర్ఆన్ - ఆఖరి దివ్యగ్రంథం, దైవవాణి
2. సున్నత్ - ప్రవక్త పాటించిన, ఆదేశించిన, అనుమతించినవి
3. ఇజ్ మాఀ - ఏకాభిప్రాయం
4. ఖియాస్ - పోలిక, సమతూకం

## విషయాన్ని అర్థం చేసుకునే దిశలో వేర్వేరు అభిప్రాయాల ఆరంభం :-

అప్పుడప్పుడు కొన్ని సంఘటనలు ఉత్పన్నమౌతుంటాయి. వీటి విషయంలో మూలగ్రంధాలైన ఖుర్ఆన్ మరియు హదీథ్ లలో వివరణ, పరిష్కారం స్పష్టంగా లేకపోవచ్చు. అంటే కొన్ని ప్రత్యేక సమస్యల యొక్క నిర్ధారణాధారాలు వాటిలో అర్థం కాకపోవచ్చు. లేదా ఏకాభిప్రాయం ఉన్నటువంటి ఆధారమూ కనబడకపోవచ్చు. అటువంటప్పుడు దాని గురించి స్పష్టమైన తీర్పు, పరిష్కారం తెలుసకొనుటకు ఇజ్తిహాద్ (అంటే ఏదైనా సమస్యకు ధార్మిక పరిష్కారం ఏమిటో తెలుసుకొనుటకు చిత్తశుద్ధితో ఖుర్ఆన్, హదీథ్ మరియు ప్రవక్త సహచరుల ఆదేశాల్లో తీవ్రంగా గాలించుట మరియు ఆలోచించుట) తప్పనిసరిగా చేయవలసిన అవసరం ఉంటుంది. ఇటువంటి సంఘటన స్వయంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క జీవితకాలమందు కూడా తలెత్తినది. కంధక యుద్ధం తర్వాత, ఒకసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ సహచరులకు ఇలా ఆజ్ఞాపించారు "మీలో ఏ ఒక్కరూ అస్ర్ నమాజు చదవకండి, కానీ బనూ ఖురైజా చేరాక" వెంటనే వాళ్ళందరూ బను ఖురైజా వైపునకు ప్రయాణం మొదలు పెట్టారు. బనుఖురైజా నివాసస్థలం చేరకముందే అస్ర్ నమాజు సమయం దాటి పోతుందనేది స్పష్టమైపోయినది. దారిలోనే నమాజు పూర్తి చేయాలా లేక బనుఖురైజా నివాసస్థలం చేరాలా అనే విషయం వారిని సందిగ్ధంలో పడవేసినది. అప్పుడు కొందరు అక్కడే నమజు పూర్తిచేశారు. అస్ర్ సమయం దాటిపోతుందన్న భయం చేత వీరు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆదేశాన్ని ఆలస్యం చేయకుండా త్వరగా నడవండి అనే ఆదేశంగా భావించారు.

మరి కొందరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క వాక్యాలను యధాతధంగా గ్రహించి భావప్రమేయం లేకుండా ఏకధాటిగా ప్రయాణం చేసి, గమ్యస్థానానికి చేరుకుని అసర్ నమాజు పూర్తిచేశారు. ఈ రెండువర్గాల భేదాభిప్రాయాల గురించి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు తెలిసిన తర్వాత వారు ఎవరినీ దోషులనలేదు.

ముందు వివరించినట్లుగా సహీహదీథ్ లన్నీ ఆధర్మవేత్తలకు చేరకపోవటమే వారి మధ్య కలిగిన అభిప్రాయభేదాలకు ప్రధానకారణం. ఇంకా మూలగ్రంధాలను అర్థం చేసుకోవడం, అవగాహన చేసుకోవడంలో తేడాలు కూడా అభిప్రాయభేదాలు లేవనెత్తే కారణాలలో ప్రధానమైనవి. అలాగే సహీహ్(సత్యమైన), హసన్ (ఉత్తమమైన), దయీఫ్(బలహీనమైన) మొదలగు హదీథ్ ల నిర్ధారణ క్రమాలను, భావాన్ని స్పష్టమైన పద్ధతిలో గుర్తించక పోవడం కూడా అభిప్రాయభేదాలకు కారణమైనది.

**ఫిఖ్ (తర్క) శాస్త్ర అధ్యయన కేంద్రాల ఆవిర్భావం :-**

ప్రారంభకాలంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచరగణం యొక్క అభిప్రాయభేదాల ప్రభావం ఎంత మాత్రమూ ఉండేదికాదు. కారణం - వారి మధ్య ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా ఉండేవారు మరియు ప్రతి విషయాన్ని వారికి పునః విశదీకరిస్తూ కూలంకషంగా ఆజ్ఞలను వెలువరిస్తుండేవారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరణానంతరం వారి అనేక సహచరులు వేర్వేరు నగరాలలో, ప్రాంతాలలో వెళ్ళి స్థిరపడ్డారు. అక్కడ వారు, వారి వారి అభిప్రాయాలను ఖుర్ఆన్, హదీసుల ద్వారా వెలుబుచ్చుతూ వచ్చారు. కాని సహచరుల తర్వాత కాలంలోని వారు (ఎక్కడైతే సహీహదీథ్ అందలేదో అక్కడ) తమ అభిప్రాయాలు తెలిపి, ఆ అభిప్రాయాన్ని సహీ హదీథ్ తో సరిచూసుకోనంత వరకు తమ తమ అభిపాయాలు **ప్రామాణికమైనవి కాజాలవని** ప్రకటించేవారు. కాని వారి తర్వాత కాలంలోని ప్రజలు, ఆ ధర్మవేత్తల అభిప్రాయాలకే అమితంగా విలువనిచ్చి, సహీహదీథ్ లపై  నిజమైన శ్రద్ధ చూపలేదు.  ఈ విధంగా ప్రసిద్ధి చెందిన నలుగురు(క్రింద తెలుపబడిన) ధర్మవేత్తల పేర్ల మీదుగా నాలుగు వర్గాలు ఆవిర్భవించాయి.

**1)**ఇమాం అబు హనీఫా (నోమాన్ బిన్ థాబిత్) రహమహుముల్లాహ్   080హి - 150హి

**2)** ఇమాం మాలిక్  బిన్ అనస్   రహమహుముల్లాహ్   093హి - 170హి

**3)** ఇమాం మొహమ్మద్ బిన్ ఇద్రీస్ అల్-షాఫఇ రహమహుముల్లాహ్  150హి - 204హి

**4)** ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ రహమహుముల్లాహ్   164హి - 241హి

పైన పేర్కొన్న ధర్మవేత్తలలో కొందరు ఒకరికొకరు గురుశిష్యులు, ఒకరితో ఇంకొకరు సంబంధం కల్గినవారు. ఇంకా వారందరూ ఒకరినొకరు అమితంగా ఆదరించుకునేవారు

**గమనిక** :- ప్రతి ముస్లిం సహోదరుడు ఏదో ఒక వర్గాన్ని ప్రత్యేకించి అనుసరించవలసిన విధి లేదన్న విషయం గ్రహించాలి. ఇస్లాం మూలసిద్ధాంతాలలో ముస్లింసమాజం వర్గాలుగా, కూటములుగా విభజింపబడటం పూర్తిగా నిషేధింపబడినది. అందుచే వాస్తవిక ధర్మశాస్త్రాలైన దివ్యఖుర్ఆన్ & సహీహదీథ్ లకు మనస్పూర్తిగా ప్రాముఖ్యత నిచ్చి, వాటి జ్ఞానాన్ని సంపాదించి, ఆచరించి, ఇతరులకు తెలియజేయటానికి శాయశక్తులా కృషి చెయ్యాలి. కేవలం దీని ద్వారా మాత్రమే బాధాకరమైన, కఠినమైన నరకశిక్ష నుండి తప్పించుకోగలరు.

## ఇస్లాం పదం యొక్క నిర్వచనం :-

తనకు తాను స్వయంగా ఏకైక ఆరాధ్యుడైన అల్లాహ్ కు సమర్పించుకొనుటయే ఇస్లాం. అంటే అల్లాహ్ యొక్క ఆజ్ఞల ప్రకారం శాంతియుతంగా జీవిస్తూ, ఆయనకు విధేయుడిగా ఉండటం. ఇంకో మాటలో విధేయతాపరత్యమునే "ఇస్లాం" అని అంటారు. అల్లాహ్ యొక్క ఆదేశాలను సంపూర్ణంగా శిరసావహించడం మరియు వాటిని అత్యంత సాదరంగా, సమర్ధవంతంగా ఆచరించడం.

## ఇస్లాం యొక్క కీలకభాగాలు - ఐదు:

1. **అష్షహాద**: "షహాదతు అఽల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్" "ఆరాధ్యుడు ఎవడూ లేడు ఒక్క అల్లాహ్ తప్ప,ముహమ్మద్ అల్లాహ్ యొక్క ప్రవక్త" అని సాక్ష్యమివ్వడం
2. **ఇఖాముస్సలాత్** : నమాజు స్థాపించడం
3. **ఈత ఉజ్జకాత్** : జకాత్ చెల్లించడం
4. **సౌము షహ్ రి రమదాన్** : రమదాన్ మాసపు ఉపవాసములుండడం
5. **హజ్జు బైతిల్లాహిల్ హరామ్** : కాబా గృహం యొక్క హజ్ చేయడం.

**రెండవ కీలకభాగమైన నమాజ్ గురించి ఇప్పుడు చాలా వివరంగా నేర్చుకుంటాము. మిగిలిన నాలుగు కీలకభాగాల నిర్వచనం మాత్రమే ఈ లెవెవ్ లో తెలుసుకుని, వివరంగా వచ్చే లెవెల్స్ లో చదవబోతున్నాం.**

### 1) ఇస్లాం యొక్క తొలి కీలక భాగం – అష్షహాద :-

﴿وَمَا خَلَقْتُ الجِنَّ وَالإِنْسَ إِلَّا لِيَعْبُدُونِ﴾ [الذاريات 51:56]

**జారియాత్ 51:56** - "వమా ఖలఖ్ తుల్ జిన్న వల్ ఇన్స ఇల్లా లి అఽబుదూన్"
"నేను జిన్నాతులనూ, మానవులనూ నా ఆరాధనకు తప్ప మరి దేనికొరకూ సృష్టించలేదు"

**అల్ అన్ఆమ్ 6:162** [الأنعام 6:162] ﴿قُلْ إِنَّ صَلَاتِي وَنُسُكِي وَ مَحْيَايَ وَ مَمَاتِي لله رَبِّ العَالَمِينَ﴾
"ఖుల్ ఇన్న సలాతీ, వ నుసుకీ, వ మహ్యాయ, వ మమాతీ లిల్లాహి రబ్బిల్ ఆలమీన్"
(ఓ ప్రవక్తా!) ప్రకటించు "నా నమాజు, నా సకల ఉపాసనారీతులు, నా జీవనం, నామరణం సమస్తమూ సర్వలోకాల ప్రభువైన అల్లాహ్ కొరకే"

**<u>ఆరాధన యొక్క నిర్వచనం</u>** : "బహిర్గతమైనదైనా లేక అంతర్గతమైనదైనా అల్లాహ్ కు ప్రీతి ప్రదమైనట్టి ప్రతి పలుకూ, పనీ ఆరాధన అనబడును"

**<u>అష్హద :సాక్ష్యమిచ్చుట</u> -**

అష్హద అంటే "**అష్ హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్ హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్" అని సాక్ష్యమివ్వటం**

"**అష్ హదు** = నేను సాక్ష్యమిస్తున్నాను, **అన్ లా ఇలాహ** = (వాస్తవమైన) ఆరాధ్యుడు ఎవడూ లేడు, **ఇల్లల్లాహు** = కేవలం ఒక్క అల్లాహ్ తప్ప, **వ** = మరియు, **అష్ హదు అన్న** = నేను సాక్ష్యమిస్తున్నాను, **ముహమ్మదర్రసూలల్లాహ్** = ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ యొక్క ప్రవక్త

{ప్రపంచంలో ఏ ప్రాంతంవారైనా, పెద్దచిన్న తేడా లేకుండా, స్త్రీపురుష భేదం లేకుండా, బీదగొప్ప తారతమ్యం లేకుండా, ఏ మతం,కులం లేక జాతివారైనా సరే "వాస్తవమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు ఒక్క అల్లాహ్ తప్ప మరియు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అల్లాహ్ యొక్క ప్రవక్త" అని సాక్ష్యమిచ్చినట్లైతే అతడు ఇస్లాం ధర్మం స్వీకరించినట్లు (అంటే సర్వలోక సృష్టికర్తైన అల్లాహ్ కు స్వయంగా సమర్పించుకున్నట్లు) గా పరిగణింపబడును. ఎవరైతే ఇస్లాం స్లీకరించారో వారిని ముస్లిం (ముస్లిం అనే అరబీ భాష పదానికి అర్థం (అల్లాహ్ కు) సమర్పించుకున్నవాడు}

**2) <u>ఇస్లాం యొక్క 2వ కీలకభాగం - నమాజ్</u>** :- దీనిని 5వ కీలకభాగం తర్వాత చదువుదాం

## 3) <u>ఇస్లాం యొక్క మూడవ కీలక భాగం – జకాత్</u> :-

ఇది ధనికుల నుండి వసూలు చేసి పేదలకు ఇవ్వబడే ఆర్థిక హక్కు. ఇస్లాంలో నమాజు తర్వాత దీనికే అత్యధిక ప్రాధాన్యం ఉంది. నిర్ణీత సంపద కలిగిన ప్రతిముస్లిం తన సంపద నుంచి సంవత్సరానికి రెండున్నర శాతం చొప్పున ధనం తీసి నిరుపేదలు, ధర్మసంస్థాపనా కార్యకలాపాలకోసం విధిగా వినియోగించాలి.

[النور٢٤:٥٦] ﴿وَ أَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ وَ أَطِيعُوا الرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ﴾

**అన్నూర్** 24:56 "వ అఖీముస్సలాత వ ఆతూజ్జకాత వ అతీఉర్రసూల ల అల్లకుమ్ తుర్హమూన్" "నమాజును స్థాపించండి, జకాత్ ఇవ్వండి, దైవప్రవక్తకు విధేయులుగా ఉండండి, అప్పుడు మీరు కరుణించబడతారు"

**<u>జకాతు నిర్వచనం</u>** : నిర్ణీత కాలమందు, ఒక నిర్ణీత వర్గం వారికి, నిర్ణీత నియమాలకు అనుగుణంగా సంపదనుండి చేయు ఓ విద్యుక్త దానం (త్యాగం).

**జకాతు చెల్లించడంలో గల లాభాలు :**

1. అల్లాహ్ ఆదేశపాలన - ప్రతి కోణం నుంచి ప్రతిస్ఫుటింపజేయాలి.
2. పేదల-నిరుపేదల ఉద్ధారణ జరుగుతుంది.
3. దీనిలో మానవుడు, దయా, కరుణ, కనికరం వంటి ఉదారగుణాలను పెంపొందించుకుని, పిసినిగొట్టు వంటి హీనగుణం నుంచి బయటపడతాడు.

**జకాతు విధిగా గల సంపద ( సొమ్ము ) మరియు దాని రకాలు :**

1. బంగారము, వెండి, నగదు - పూర్తి సంవత్సరకాలం మోతాదుకు మించి నిల్వ ఉన్న ఎడల - ప్రతి సంవత్సరం
2. వర్తక-వాణిజ్య వస్తువులు - ప్రతి సంవత్సరం
3. పశు సంపద - మోతాదుకు మించి ఉన్న పశువులు - ప్రతి సంవత్సరం
4. వ్యవసాయ ఉత్పాదనలు-భూమి నుండి పండించే అన్నిరకాల పంటలు-ప్రతి పంటకు

**జకాతు పొందు హక్కుదారులు :**

﴿ إِنَّمَا الصَّدَقَاتُ لِلْفُقَرَاءِ وَالمَسَاكِينِ وَالعَامِلِينَ عَلَيْهَا وَالمُؤَلَّفَةِ قُلُوبُهُمْ وَ فِي الرِّقَابِ وَ الغَارِمِينَ وَ فِي سَبِيلِ اللهِ وَ ابْنِ السَّبِيلِ فَرِيضَةً مِنَ اللهِ وَ اللهُ عَلِيمٌ حَكِيمٌ ﴾[التوبة:60] **అత్తౌబ 9:60**

"ఇన్న మస్సదఖాతు లిల్ ఫుఖరాఇ, వల్ మసాకీని, వల్ ఆమిలీన అలైహా వల్ ము అల్లఫతి ఖులూబుహుం వ ఫిర్రిఖాబి వల్ గారిమీన వ ఫీ సబీలిల్లాహి వబ్నిస్సబీలి. ఫరీజతమ్ మినల్లాహి వల్లాహు అలీమున్ హకీం..... "

"ఈ జకాతు నిధులు అసలు కేవలం నిరుపేదలకు, అక్కరలు తీరని వారికి, జకాతు వ్యవహారాలకై నియుక్తులైన వారికి, ఇంకా ఎవరి హృదయాలను గెలుచుకోవడం అవసరమో వారికి, ఇంకా బానిసల విముక్తికీ, రుణగ్రస్తుల సహాయానికీ, అల్లాహ్ మార్గంలోనూ, బాటసారుల (ఆతిథ్యానికి వినియోగించడం) కొరకు, ఇది అల్లాహ్ తరపు నుండి విధించబడిన ఒకవిధి. అల్లాహ్ అన్నీ తెలిసినవాడూ, వివేకవంతుడూను"

## 4) ఇస్లాం యొక్క నాలుగవ కీలకభాగం - రమదాన్ మాసపు ఉపవాసాలు :-

ఖుర్ఆన్ నందు అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నారు:

﴿يَا أَيُّهَا الَّذِينَ آَمَنُوا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِينَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ﴾[البقرة:183]

**అల్ బఖర 2:183** "యా అయ్యుహల్లదీన ఆమనూ కుతిబ అలైకుముస్సియాము కమా కుతిబ అలల్లదీన మిన్ ఖబ్లికుమ్ ల అల్లకుమ్ తత్తఖూన్"

“ఓ విశ్వసించిన ప్రజలారా! ఉపవాసం మీకు విధిగా నిర్ణయించబడినది. ఏవిధంగా మీకు పూర్వం ప్రవక్తలను అనుసరించేవారికి కూడా విధించబడినదో. దీనివలన మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది”

**ఉపవాసం నిర్వచనం :**

“ఉపవాసం ఓ ఆరాధన. ఫజ్ర్ (ప్రాత:కాలం) నుండి మగ్రిబ్ (సూర్యాస్తమయం) వరకు అన్నపానీయాల నుండీ, ఉపవాసమును భంగపరచు ప్రతి విషయమూ, పనులనుండీ మానవుడు దూరముండడమే ఉపవాసం.”

**ఉపవాస ప్రాముఖ్యత :**

**బుఖారి మరియు ముస్లిం** - “అన్ అబిహురైర రదిఅల్లాహు అన్హు అన్నన్నబియ్య సల్లల్లాహు అలైహివసల్లం ఖాల: ఖాలల్లాహు అజ్జవజల్ల - కుల్లు అమలిబ్ని ఆదమ లహు ఇల్లా అస్సియాము, ఫఇన్నహు లి వ అనా అజ్ జీ బిహీ వస్సియాము జున్నతున్,ఫఇజా కాన యౌము సౌమి అహదికుమ్ ఫలా యర్ ఫుస్ యౌమఇదిఁవ్వలా యస్ ఖబ్. ఫఇన్ సాబ్బహు అహదున్, ఔ ఖాతలహు - ఫల్ యఖూల్ ఇన్నిమ్రుఉన్ సాయిమున్. వల్లదీ నఫ్సు ముహమ్మదిన్ బియదిహి లఖలూఫు ఫమిస్సాఇమి అత్యబు ఇందల్లాహి యౌమల్ ఖియామతి మిర్రీహిల్ మిస్కి వ లిస్సాఇమి ఫర్హతాని యఫ్ రహు హుమా ఇదా అఫ్ తర ఫరిహ లిఫిత్ రిహి వ ఇదా లఖియ రబ్బహు ఫరిహ బి సౌమిహి”

అబూహురైర రదిఅల్లాహు అన్హు ఉల్లేఖన ప్రకారం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఇలా తెలిపారు, అల్లాహ్ అజ్జవ జల్ సూచిస్తున్నారు - “**మానవుని ప్రతికార్యం తనకై కాగా ఉపవాసం నా కొరకు** కాబట్టి దాని ప్రతిఫలం నేనే ఇస్తాను” వాస్తవానికి ఈ ఉపవాసం ఒక ఢాలు మరియు కవచమూను. కాబట్టి మీలోనుంచి ఏదినమున ఎవరైతే ఉపవాసంతో ఉంటారో వారు ఉపవాసాన్ని భంగం చేయునట్టి ఏ దుర్చేష్టనూ చేయరాదు. అంటే భార్యతో రసక్రియలలో పాల్గనడం, ఎవరితోనైనా దుర్భాషలాడడం చేయరాదు. ఒకవేళ ఎవరైనా వారితో దర్భాషలాడినా, వాదులాడినా, ఉపవాసి ఆ వాదులాడు, దర్భాషలాడు వానితో **నేను ఉపవాసిని** అనాలి. మరలా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నారు - “ఎవరిచేతిలోనైతే ముహమ్మద్ ప్రాణాలు ఉన్నాయో ఆయన సాక్షిగా - ఉపవాసి నోటివాసన అల్లాహ్ వద్ద ప్రళయ దినాన ముష్క్(కస్తూరి), అంబర్ ల పరిమళాలకంటే ఎన్నో రెట్లు ఉత్తమమైనదీ మరియు శ్రేష్ఠమైనదీను కానుంది”. ఉపవాసి కొరకు రెండు సందర్భాలు అత్యంత సంతోష కరమైనవి, వాటియందు అతను

అమితమైన సంతోషాన్ని పొందుతాడు. వాటిలో మొదటిది - ఉపవాస విరమణా సమయం (ఇఫ్తార్ సమయం)లో ఇఫ్తార్ చేస్తున్నందుకు, రెండవది - తన ప్రభువైన అల్లాహ్ ను కలుసుకునే సమయం. ఆ సమయమునందు తను తన ఉపవాసం మూలంగా అమితమైన సంతోషాన్ని పొందుతాడు.

**ఉపవాసం వలన లాభాలు :**

ఉపవాసం వలన లాభాలు కోకొల్లలు, క్రింద పేర్కొన్న రెండు వాటిలో ముఖ్యమైనవి.

1. మనపై విధిగా గల అల్లాహ్ ఆదేశపాలన జరుగుతుంది.
2. ఈ ఉపవాసంతో విశ్వాసులలో భక్తిశ్రద్ధలు పెరిగి, **అల్లాహ్ అనుక్షణం వారిని గమనిస్తున్నాడు** అనే భావం పెరిగి, మరింత దృఢమౌతుంది. కాబట్టి అల్లాహ్ ఆదేశానుసారం ఆరాధన నందు సమయం గడిపి , ఆయన నివారించిన వాటినుండి ఉపవాసి దూరంగా ఉంటాడు. అల్లాహ్ ఓర్పు, అంకిత భావనలను ఎరిగినవాడు.

**ఉపవాసాన్ని భంగ పరచు విషయాలు**:

ఈ క్రింద తెలిపిన విషయాలు ఉపవాసాన్ని భంగ పరుచును.

1. తినడం, త్రాగడం, పొగత్రాగడం మొదలగునవి.
2. తిను, త్రాగు పదార్థాల కోవకు చెందిన వాటి వినియోగం
3. ఇష్టపూర్వకంగా కావాలని వాంతి చేసుకోవటం
4. ఎక్కువ మోతాదులో రక్తం ఎక్కించడం
5. పురుటి ముట్టు, బహిష్టుల కారణంగా
6. హస్తప్రయోగం లేదా ఏదేని ఇతర విధానం ద్వారా వీర్యం స్కలింపజేసిన (ఉపవాసంలో ఉన్నా, లేకపోయినా ఇటువంటి పనులు పూర్తిగా నిషేధింపబడినవి)
7. భార్యతో రతిక్రియ జరపటం

**ఫిత్ ర దానం:**

1. ఆ యా ప్రాంతాలలోని ప్రధాన ఆహారధాన్యంనుంచి ఒక **సాఅ** దానం చెయ్యాలి. (ఒక **సాఅ** అంటే నాలుగుదోశెడులు) ఉదా :గోధములు, బియ్యము మొ,,
2. ఈ ఫిత్ ర దానం ప్రతి ముస్లిం పేద-నిరుపేదలకు ఇవ్వాలి.
3. పండుగ రోజుకు ఒకటి లేక రెండుదినాల ముందు నుండి పండుగ నమాజు ప్రారంభమయ్యే లోపల దీనిని పంచిపెట్టాలి.

## 5) ఇస్లాం యొక్క ఐదవ కీలకభాగం - కాబా గృహం యొక్క హజ్ చేయడం :-

﴿......وَلِلهِ عَلَى النَّاسِ حِجُّ البَيْتِ مَنِ اسْتَطَاعَ إِلَيْهِ سَبِيلًا وَمَنْ كَفَرَ فَإِنَّ اللهَ غَنِيٌّ عَنِ العَالَمِينَ﴾ [آل عمران:97]

**ఆలే ఇమ్రాన్ 3:97:** "వ లిల్లాహి అలన్నాసి హిజ్జుల్ బైతి మనిస్ తతాఅ ఇలైహి సబీలా, వ మన్ కఫర ఫ ఇన్నల్లాహ గనియ్యున్ అనిల్ ఆలమీన్"

ప్రజలపై అల్లాహ్ కు ఉన్న హక్కు ఏమిటంటే, ఈ గృహానికి(కాబాగృహం) వెళ్ళే శక్తి గలవారు దాని హజ్ (యాత్ర) చేయాలి. ఈ ఆజ్ఞను పాలించడానికి తిరస్కరించేవాడు **అల్లాహ్ కు ప్రపంచ ప్రజల అవసరం ఎంతమాత్రం లేదు** అని స్పష్టంగా తెలుసుకోవాలి

**హజ్ లక్ష్యం ఏమిటి? -** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీథ్ యొక్క భావమేమనగా జమరాత్ పై రాళ్ళు విసరడం, సఫా-మర్వాల మధ్య పరుగెత్తడం (సఈ) ఇవన్నీ కేవలం అల్లాహ్ ను స్తుతిస్తూ, (అల్లాహ్) ఆదేశాలను పూర్తి చేయడం కొరకే.

**హజ్ యొక్క ప్రాముఖ్యత : బుఖారి మరియు ముస్లిం హదీసు**

అన్ అబి హురైర రదిఅల్లాహు అన్హు అన్ననబియ్య సల్లల్లాహు అలైహి వసల్లం ఖాల **"మన్ హజ్జ, ఫలమ్ యర్ ఫుస్ వలమ్ యఫ్ సుఖ్, రజఅ కయౌమిన్ వలదత్ హు ఉమ్ముహు"**

**అనువాదం:** అబి హురైర రదిఅల్లాహు అన్హు ఉల్లేఖన ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు"ఎవరైతే హజ్ చేసి,హజ్ నందు భార్యతో సంభోగించడం, ఎవరితోనూ తగవులాడడం లాంటివి చేయకపోయినట్లైతే అతడు ఏవిధంగానైతే తల్లి గర్భం నుంచి పరిశుద్ధంగా పాపరహితంగా జన్మించెనో అలాగే హజ్ నుంచి మరలును"

**బుఖారి మరియు ముస్లిం హదీసు:** అన్ అబి హురైర రదిఅల్లాహు అన్హు అన్ననబియ్య సల్లల్లాహు అలైహి వసల్లం ఖాల **"అల్ ఉమ్రతు ఇలల్ ఉమ్రతి కప్ఫారతున్ లిమా బైనహుమా వల్ హజ్జుల్ మబ్ రూరు లైసలహు జజాఉన్ ఇల్లల్ జన్నతు"**

**అనువాదం:** అబి హురైర రదిఅల్లాహు అన్హు గారి ఉల్లేఖన ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు "ఒక ఉమ్రా మరో ఉమ్రా వరకు జరుగునటువంటి పాపాలకు ప్రక్షాళన. మరియు అల్లాహ్ ప్రసన్నత నొందిన హజ్ కు ప్రతిఫలం స్వర్గం మాత్రమే."

**గమనిక**:ఘోరపాపాలైన వ్యభిచారం, తల్లిదండ్రుల హక్కుల ఉల్లంఘన మొదలగు పాపాలు పశ్చాత్తాప హృదయంతో క్షమాపణ వేడుకుంటే మాత్రమే ప్రక్షాళన అగును.

**హజ్ వలన కలిగే కొన్ని లాభాలు: 1.**అల్లాహ్ యొక్క ఆదేశపాలన జరుగుతుంది. 2.ఇస్లాం సమస్త విశ్వజన మతం అన్న విషయం విశదమవుతుంది. 3. ప్రళయదిన కలయిక తలంపుకు వస్తుంది

## 2) ఇస్లాం యొక్క రెండవ కీలకభాగం - నమాజును స్థాపించడం :-

ఇస్లాం యొక్క అత్యంత ముఖ్యమైన ఈ కీలకభాగం గురించి వివరంగా తెలుసుకుందాం

**ఖుర్ఆన్ లో నమాజ గురించి అల్లాహ్ ప్రకటించిన ఆజ్ఞను తెలుసుకుందాం:**

1. **అన్ నిసా 4:103** సమస్త విశ్వాసులను ఉద్దేశించి అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు

﴿..إِنَّ الصَّلَاةَ كَانَتْ عَلَى الْمُؤْمِنِينَ كِتَابًا مَوْقُوتًا﴾ [النساء:103]

"ఇన్నస్సలాత కానత్ అలల్ ముఅ్మినీన కితాబన్ మౌఖూతా"

నిశ్చయంగా నమాజు విశ్వాసులపై నిర్ణీత సమయాలలో విధిగాపాటించవలసిన ధర్మం

ఇక నమాజు గురించి **వివిధ ప్రవక్తలు చేసిన బోధనలు** తెలుసుకుందాం.

2. **దివ్యఖుర్ఆన్, ఇబ్రహీం 14:40** - **ఇబ్రహీం** అలైహిస్సలామ్ యొక్క ప్రార్థన

﴿رَبِّ اجْعَلْنِي مُقِيمَ الصَّلَاةِ وَ مِنْ ذُرِّيَّتِي..﴾ إبراهيم : 40

"రబ్బిఅజ్ అల్ ని ముఖీమస్సలాతి వ మిన్ దుర్రియ్యతి"

"ప్రభూ! నన్ను నమాజు స్థాపించువానిగా చెయ్యి, నా సంతతిలో కూడా ఈపని చేసేవాళ్ళను లేపు"

3. **దివ్యఖుర్ఆన్, తాహా 20:14 మూసా** అలైహిస్సలామ్ కు ఇవ్వబడిన ఆదేశం

﴿...وَ أَقِمِ الصَّلَاةَ لِذِكْرِي. .. ﴾ [طه:14]

"వఅఖిమిస్సలాత లిదిక్ రీ"

"నా జ్ఞాపకం కోసం నమాజు స్థాపించు"

4. **దివ్యఖుర్ఆన్, మరియమ్ 19:31 ఈసా** అలైహిస్సలామ్ కు ఇవ్వబడిన ఆదేశం

﴿...وَأَوْصَانِي بِالصَّلَاةِ وَالزَّكَاةِ مَا دُمْتُ حَيًّا﴾ [مريم:31]

"వ ఔసాని బిస్సలాతి వజ్జకాతి మా దుమ్తు హయ్యా"

"నేను జీవించి ఉన్నంత కాలం నమాజును, జకాతును పాటించు" అని ఆజ్ఞాపించాడు.

5. **దివ్యఖుర్ఆన్, అల్ అంకబూత్ 29:45** ప్రపంచ ప్రజలందరి కోసం పంపబడిన చిట్టచివరి ప్రవక్త **ముహమ్మద్** సల్లల్లాహుఅలైహిస్సలామ్ కు ఇవ్వబడిన ఆదేశం -

﴿اتْلُ مَا أُوحِيَ إِلَيْكَ مِنَ الكِتَابِ وَ أَقِمِ الصَّلَاةَ ..﴾ [العنكبوت:45]

"ఉత్ లు మా ఊహియ ఇలైక మినల్ కితాబి వ అఖిమిస్సలాత్"

"వహీ ద్వారా నీ వద్దకు పంపబడిన గ్రంథాన్ని పారాయణం చెయ్యి, నమాజును స్థాపించు"

## నమాజు యొక్క ప్రాముఖ్యత :

1. **దివ్యఖుర్ఆన్ అల్ అంకబూత్ 29:45**

﴿....إِنَّ الصَّلَاةَ تَنْهَى عَنِ الفَحْشَاءِ وَالمُنْكَرِ وَلَذِكْرُ اللهِ أَكْبَرُ....﴾ [العنكبوت:45]

"ఇన్నస్సలాత తన్ హా అనిల్ ఫహ్ షాఇ, వల్ మున్ కరి, వల దిక్రుల్లాహి అక్బర్"

"నిశ్చయంగా నమాజు అశ్లీల కార్యాల నుండి, చెడు పనుల నుండి నిరోధిస్తుంది. అల్లాహ్ సంస్మరణ దీనికంటే కూడా చాలా గొప్ప విషయం "

2. **దివ్యఖుర్ఆన్ అల్ మఆరిజ్ 70:34-35**

﴿وَ الَّذِينَ هُمْ عَلَى صَلَاتِهِمْ يُحَافِظُونَ. أُولَئِكَ فِي جَنَّاتٍ مُكْرَمُونَ﴾ [المعارج: 35,34] ﴾

"వల్లదీన హుమ్ అలా సలాతిహిమ్ యుహాఫిజూన్ ఉలాఇక ఫీ జన్నాతిమ్-ముక్రమూన్"

"తమ నమాజులను కాపాడుకనేవారు-ఇలాంటివారు సగౌరవంగా స్వర్గవనాలలో ఉంటారు"

3. **బుఖారి మరియు ముస్లిం హదీథ్:** "అన్ అనసిన్ రదిఅల్లాహు అన్హు ఖాల - ఫురిదత్ అలా రసూలిల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం లైలత ఉస్రియ బిహీ అస్సలవాతు ఖంసీన, సుమ్మ నుఖిసత్ హత్తా జుఇలత్ ఖంసా, సుమ్మ నూదియ యా ముహమ్మద్ ఇన్నహూ లాయుబద్దలుల్ ఖౌలు లదయ్య, వ ఇన్నలక బి హాదిహిల్ ఖంసి - ఖంసీన్"

**అనువాదం:** "అనస్ రదియల్లాహు అన్హు ఉల్లేఖించారు - ఏ రాత్రి నందు అయితే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు మేరాజ్ పయనం ప్రాప్తమైనదో, ఆ రాత్రి ఆయనపై ప్రతిదినం యాభై పూటల నమాజు విధించబడినది. తరువాత తగ్గుతూ తగ్గుతూ చివరికి ఐదు పూటలైనది. అనంతరం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను కేకవేస్తూ పెద్ద శబ్దంతో పిలిచి తెలపడమైనది - "ఓ ముహమ్మద్! నా వద్ద మాట మారదు. నిశ్చయంగా ఈ ఐదుపూటల నమాజుకై మీకు - యాభైపూటల నమాజుకు సమానమైన ప్రతిఫలం దొరుకుతుంది"

4. **బుఖారి మరియు ముస్లిం:** అన్ అబి హురైరత రదిఅల్లాహు అన్హు ఖాల సమిఁతు రసూలుల్లాహి సల్లల్లాహు అలైహివసల్లం యఖూల్ "అర ఐతుమ్ లౌఅన్న నహరన్ బిబాబి అహదికుమ్ యగ్ తసిలు మిన్ హు కుల్లయౌమిన్ ఖమ్ స మర్రాతిన్ హల్ యబ్ ఖ మిన్ దరనిహి షయ్ఉన్? ఖాలూ - లాయబ్ ఖ మిన్ దరనిహి షయ్ఉన్, ఖాల - ఫదాలిక మసలుస్సలవాతిల్ ఖమ్ సి, యమ్ హుల్లాహు బిహిల్ ఖతాయా"

**అనువాదం:** అబి హురైర రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - నేను ఒకనాడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వివరిస్తుండగా విన్నాను "మీరు తెలుపండి! ఒకవేళ మీలోని ఎవరి వాకిటనుండి అయినా ఏదేని నది ప్రవహిస్తుందనుకోండి, మీరు అందులో ప్రతిరోజూ ఐదుపూటలా స్నానం చేస్తుంటే ఇక మీ శరీరం పై మైలు-మురికి మిగిలి ఉంటాయా?"

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులు ఎంత మాత్రం ఉండదని జవాబిచ్చారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం ఇలా అన్నారు - "ఇదే ఉపమానం ఐదుపూటలా నమాజుదియూను.అల్లాహ్ దీని ద్వారా తన దాసుని సర్వపాపాలను రూపుమాపును"

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ سَمِعْتُ رَسُولَ الله صَلَّى اللهُ عَلَيْهِ وَ سَلَّمَ يَقُولُ: إِنَّ أَوَّلَ مَا يُحَاسَبُ بِهِ الْعَبْدُ يَوْمَ الْقِيَامَةِ مِنْ عَمَلِهِ صَلَاتُهُ فَإِنْ صَلُحَتْ فَقَدْ أَفْلَحَ وَأَنْجَحَ وَإِنْ فَسَدَتْ فَقَدْ خَابَ وَخَسِرَ. [الترمذي 413].

5. అన్ అబీ హురైరత రజియల్లాహు అన్హు ఖాల సమిఅతు రసూలల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ యఖూలు: "ఇన్న అవ్వల మా యుహాసబు బిహిల్ అబ్దు యౌమల్ ఖియామతి మిన్ అమలిహీ సలాతుహూ, ఫఇన్ సలుహత్ ఫఖద్ అఫ్లహ వ అంజహ వఇన్ ఫసదత్ ఫఖద్ ఖాబ వ ఖసిర".

6. **అనువాదం:** ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని అబూ హురైరా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "మానవునితో అతని ఆచరణల్లో మొదటి లెక్క, తీర్పు అతని నమాజు గురించి ఉండును. అది బాగుంటే అతడు పాస్ అయి విజయం పొందినట్లే. అది పాడుంటే అతడు నష్టపోయి, మునిగినట్లే".

7. **<u>హదీథ్ :</u>** అన్ అబ్దిల్లాహ్ ఇబ్నె ఖుర్ తిన్ రదిఅల్లాహు అన్హు ఖాల "ఖాల రసూలల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం - **అవ్వులు మా యుహాసబు అలైహిల్ అబ్దు యౌమల్ ఖియామతిస్సలాత, ఫఇన్ సలహత్ సలహత్ సాయిర అమలిహి వ ఇన్ ఫసదత్ ఫసద సాయిరు అమలిహి"** తబ్రాని

అబ్దుల్లాహ్ ఇబ్నె ఖుర్ తిన్ రదిఅల్లాహు అన్హు ఉల్లేఖన ప్రకారము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు "ప్రళయదినం నాడు అన్నింటికంటే ముందు దాసునితో తన నమాజును గురించి ప్రశ్నించబడును.ఒకవేళ తన నమాజు సరిగా ఉంటే మిగిలిన అన్ని కార్యాలు సరిగా ఉంటాయి. ఒకవేళ నమాజు విషయంలో కొరత, అసంపూర్ణతలు చోటు చేసుకున్నట్లయితే మిగిలిన అన్ని కార్యాలందునూ కొరత, అసంపూర్ణతలు ఉంటాయి"

8. **<u>హదీథ్</u>** :

عَنْ بُرَيْدَةَ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: **(الْعَهْدُ الَّذِي بَيْنَنَا وَبَيْنَهُمْ الصَّلَاةُ فَمَنْ تَرَكَهَا فَقَدْ كَفَرَ)** . [الترمذي ٢٦٢١ النسائي ٤٥٩ ابن ماجة ١٠٧٩]

అన్ జరీన్ రదియల్లాహు అన్హు అన్నన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం ఖాల "అల్ అహ్ దుల్లదీ బైననా వ బైనహు ముస్సలాతు,ఫమన్ తరకహా ఫఖద్ కఫర"

**<u>అనువాదం</u>:** జరీరిన్ రదిఅల్లాహు అన్హు ఉల్లేఖన ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు "మన మరియు అవిశ్వాసుల మధ్య గల వ్యత్యాసం నమాజుయే, అంటే ఎవరైతే దాన్ని పరిత్యజించెనో వాడు తిరస్కారి అగును"

## తహారత్ (పరిశుద్ధత) :

**ఆత్మ** సంబంధమైన పరిశుభ్రత, **శారీరక** సంబంధమైన **పరిశుభ్రత** అని రెండు రకాలు

1. **ఆత్మసంబంధమైన పరిశుభ్రత** అంటే పరిశుభ్రమైన హృదయం కలిగిఉండడం అని అర్ధం

**అ)** అవిశ్వాసం, కపటం మొదలగు వాటినుండి పరిశుభ్రమగుట

**ఆ)** కోపము, వైషమ్యాలతో సాటి ముస్లింలపై ప్రతీకారం, ఈర్ష్య-ద్వేషాల నుంచి ఆత్మను, మనస్సును పరిశుభ్రపరచుకొనుట.

2. **శారీరిక పరిశుభ్రత** అంటే మనదేహమును శుభ్రముగా ఉంచుకోవటం

**అ)** భార్యతో రతిక్రియలు జరుపుట వంటి అపవిత్ర స్థితి నుండి పవిత్రమగుట

**ఆ)** మల-మూత్రాదుల వంటి అపరిశుద్ధ వస్తువుల నుండి పరిశుద్ధతను పొందుట

## వుజూ (కాలకృత్యాలు) : ( నిరూపణ ఖుర్ఆన్ ద్వారా )[المائدة:6]

﴿يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا قُمْتُمْ إِلَى الصَّلَاةِ فَاغْسِلُوا وُجُوهَكُمْ وَأَيْدِيَكُمْ إِلَى الْمَرَافِقِ وَامْسَحُوا بِرُءُوسِكُمْ وَأَرْجُلَكُمْ إِلَى الْكَعْبَيْنِ...﴾

**దివ్యఖుర్ఆన్ అల్ మాయిద 5:6** "యా అయ్యుహల్లదీన ఆమనూ ఇదా ఖుమ్ తుమ్ ఇలస్సలాతి ఫగ్ సిలూ వుజూహకుమ్ వ ఐదియకుమ్ ఇలల్ మరాఫిఖి వమ్ సహూ బి రుఊసికుమ్ వ అర్ జులకుమ్ ఇలల్ కఅఁబైన్"

**అనువాదం:** "ఓ విశ్వసించిన ప్రజలారా! మీరు నమాజుకొరకు లేచినప్పుడు మీ ముఖాలను మరియు మోచేతుల వరకు చేతులను కడుక్కోండి, తలపై తడి చేతులతో తుడవండి, కాళ్ళను చీలమండాల వరకు కడుక్కోండి"

**వుజూ ప్రాముఖ్యత :**

**ముస్లిం:** అన్ అబి హురైర రదిఅల్లాహు అన్హు అన్నన్నబియ్య సల్లల్లాహు అలైహి వసల్లం ఖాల "ఇదా తవజ్జఅల్ అబ్దుల్ ముస్లిము అవిల్ ముఅమిను (1) ఫగసల **వజ్ హహు** ఖరజ మిన్ వజ్ హిహి కుల్లు ఖతీఅతిన్ **నజర** ఇలైహా బిఐనైహి మఅల్ మాఇ ఔ మఅఁ ఆఖిరి ఖత్రిల్ మాఇ, (2) ఫఇదా గసల **యదైహి** ఖరజ మిన్ యదైహి కుల్లు ఖతీఅతిన్ కాన బతషత్ హా **యదాహు** మఅఁల్ మాఇ ఔ మఅఁ ఆఖిరి ఖత్రిల్ మాఇ. (3) ఫఇదా గసల **రిజ్ లైహి** ఖరజత్ కుల్లు ఖతీఅతిన్ మషత్ హా **రిజ్ లాహు** మఅఁల్ మాఇ ఔ మఅఁ ఆఖిరి ఖత్రిల్ మాఇ హత్తా యఖ్రుజ నఖియ్యమ్మినద్దునూబ్"

**అనువాదం :** అబి హురైర రదిఅల్లాహు అన్హు ఉల్లేఖన ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు - ఎప్పుడైతే ముస్లిం (అల్లాహ్ దాసుడు) వజూలో తన **ముఖం** కడుగునో అప్పుడు ఆ నీటితో గాని లేక నీటి చివరి బిందువుతో గాని అతను (తన)

**కళ్ళతో** చూచినటువంటి (చిన్న) పాపాలన్నీ కడిగివేయబడతాయి. మరియు ఎప్పుడైతే రెండు **చేతులను** కడుగునో తన రెండు చేతులతో చేసినటువంటి (చిన్న) పాపాలన్నీ ఆ నీటితో గాని లేక నీటి చివరి బిందువుతో గాని కడిగివేయబడతాయి. మరియు ఎప్పుడైతే రెండు **కాళ్ళను** కడుగునో తన రెండు కాళ్ళ సహాయంతో అతను నడిచివెళ్ళి చేసినటువంటి (చిన్న) పాపాలన్నియూ ఆ నీటితో గాని లేక నీటి చివరి బిందువుతో గాని కడిగివేయబడతాయి. తుదకు వజూతో అతను పూర్తిగా **పరిశుద్ధుడౌ**తాడు.

**అబూ దావూద్** : అన్ అలీ బిన్ అబితాలిబ్ రదిఅల్లాహు అన్హు ఖాల - ఖాల రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం " మిఫ్ తాహుస్సలాతిత్తుహూర్"

**అనువాదం:** అలీ బిన్ అబితాలిబ్ రదిఅల్లాహు అన్హు ఉల్లేఖన ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు - నమాజు యొక్క తాళం చెవి పరిశుభ్రతయే.

**వుజూ యొక్క నిబంధనలు :**

1. పరిశుభ్రతా సంప్రాప్త సంకల్పం (మనస్సులో) చేసుకోవలెను
2. స్వచ్ఛమైన, శుద్ధమైన నీటిని వినియోగించవలెను
3. వజూనందు శుభ్రపరచవలసిన శరీరాంగములను ఏదేని వస్తువు కప్పి ఉంచినట్లైతే దానిని తొలగించవలెను . ఉదా,, చేతి టైట్ గా ఉండి నీరు చొరబడనీయని స్థితిలో ఉన్న గడియారము, క్రీడాకారుల చేతిబంధం.

**వజూ ప్రత్యేకతలు:** అంటే వజూ నందు గల విధులు, పద్ధతులు(సున్నతులు)

**వజూ నందు గల విధులు (తప్పకుండా చేయవలసినవి):**

**1.** ముఖం పూర్తిగా కడగాలి(నీరు పుక్కలించడం, గర్ గర చెయ్యడం, ముక్కును శుభ్ర పరచడం కూడా చెయ్యాలి)

**2.** రెండు చేతులను మోచేతుల వరకు కడగాలి

**3.** తల మరియు చెవులు తడపాలి

**4.** రెండు కాళ్లను, చీలమండలాల వరకు కడగాలి

**5.** క్రమపద్ధతిని పాటించాలి. అంటే దేని తర్వాత ఏది చెయ్యాలో అదే క్రమంలో చెయ్యాలి

**వజూ నందు సున్నతులు (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన పద్ధతులు):**

(ఆచరిస్తే ఎక్కువ పుణ్యాలు లభిస్తాయి, కాబట్టి వీటిని తప్పక పాటించటానికి ప్రయత్నించవలెను)

**01.** "బిస్మిల్లాహ్" అని ఉచ్ఛరించడం

**02.** రెండు చేతులనూ మణికట్టువరకు నీటితో మూడుసార్లు కడగాలి, మరియు చేతివేళ్ల నడుమ ఖిలాల్ చేయాలి (అప్పుడే నిదుర నుండి లేచిన వారికైతే ఇది అనివార్యం)

**03.** మూడుసార్లు నోట నీరుతీసుకుని పుక్కిలించి ఉమ్మివేయాలి. అదేవిధంగా మూడుసార్లు ముక్కు నందునూ నీరు ఎక్కించి తీసివేయాలి

**04.** మూడుసార్లు ముఖం కడగాలి

**05.** గడ్డమునందు నీటితో ఖిలాల్ చేయాలి.

**06.** మొదట కుడి చేతిని మోచేతి వరకు కడగాలి, తరువాత అదేవిధంగా ఎడమ చేతిని కూడా కడగాలి.

**07.** తల యొక్క మసహ్ చేయాలి. ముందు నుదుటి వైపునుండి తడిచేతులను తల వెనుక వరకు తీసుకెళ్లి మరల అక్కడ నుండి ముందుకు తీసుకురావాలి.

**08.** మొదట కుడికాలిని పాదం యొక్క పై కట్టు (చీలమండలం) వరకు కడగాలి. తరువాత ఎడమకాలిని కూడా కడగాలి.

**09.** కుడివైపు నుండి మొదలు పెట్టాలి

**10.** తప్పనిసరిగా వజూను ఒక క్రమపద్ధతిలో మాత్రమే చేయాలి. (అంటే ఖుర్ఆన్ నందు ఆదేశించబడిన క్రమంలో)

**11.** వజూ తరువాత ఈ దుఆ చేయాలి "అష్ హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహదహు లాషరీకలహు వఅష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు, అల్లాహుమ్మజ్ అల్నీ మినత్తవ్వాబీన వజ్ అల్నీ మినల్ ముతతహ్హిరీన్" - నేను సాక్ష్యమిస్తున్నాను - (వాస్తవమైన) ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు, కేవలం ఒక్క అల్లాహ్ తప్ప. ఆయనకు ఎవ్వరూ సాటికారు. మరియు నేను సాక్ష్యమిస్తున్నాను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) అల్లాహ్ దాసుడు మరియు అల్లాహ్ యొక్క వాస్తవమైన ప్రవక్త. ఓ అల్లాహ్! నన్ను పశ్చాత్తాపపడు మరియు పరిశుద్ధంగా ఉండే వారిలోని వాడిగా చేయుము.

**<u>హదస్ అల్ అస్గర్ : వజూను భగ్నపరచు విషయాలు</u>**

1. మల-మూత్రాదుల విసర్జన మరియు (అపానవాయువు)నిష్క్రమణ వలన
2. దీర్ఘనిద్ర - మరుపుచేత
3. కామవాంఛ చేతగానీ, మామూలుగాగానీ నేరుగా మర్మాంగాలను స్పర్శించుట వలన
4. ఒంటె మాంసం తినడం వలన

**కాలి మేజోడులపై మసహ్ చేయడం :** కాలి మేజోడులపై మసహ్ చేయగలమనుటకు ఆధారం :బుఖారి మరియు ముస్లిం - అనిల్ ముగీరతిబ్ని షుఅబత రదిఅల్లాహు అన్హు ఖాల :

కున్తు మఅన్నబియ్యి (సల్లల్లాహు అలైహి వసల్లం) వహువ యత వజ్జఉ ఫఅహ్ వయ్ తు లి అన్ జఅ ఖుప్ఫైహి ఫఖాల- దఅహుమా ఫఇన్నీ అద్ ఖల్ తుహుమా తాహిరతైన్. ఫమసహ అలైహిమా.

**అనువాదం**: ముగీర బిన్ షేబ రదిఅల్లాహు అన్హు **అంటున్నారు** : **నేను రసూలుల్లాహ్** సల్లల్లాహు అలైహి వసల్లం **తో ఉన్నాను. అప్పుడు ప్రవక్త** సల్లల్లాహు అలైహి వసల్లం **వజూ చేయబోగా నేను ఆయన కాలిమోజోడులను తీయడానికి వంగగా ప్రవక్త** సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా చెప్పారు - **"ఉండనివ్వండి! వీటిని తీయకండి! నేను ఈరెండు మోజోడులను పరిశుద్ధ అవస్థలో తొడిగాను"** అంటూ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) తనరెండు మోజోడులపై మసహ్ చేశారు"

**మోజోడులపై మసహ్ ఎప్పుడు చేయగలం ?**

**1.** మోజోడులను వజూచేసిన తరువాత తొడిగి ఉండాలి

**2.** మురికి, మాలిన్యాల నుండి మోజోడులను శుభ్రపరచి ఉండాలి

**3.** ఇస్లామీయ ధర్మశాస్త్రం (షరియత్) దీనికి ఏర్పరచిన పరిమిత సమయం మించరాదు

**అ)** స్థానికులకు ఒక రాత్రి-ఒక పగలు (24 గంటలు)

**ఆ)** బాటసారులకు మూడు రాత్రులు-మూడు పగళ్లు (72 గంటలు)

**గమనిక:** తొలిసారి మసహ్ చేసినప్పటి నుండి మసహ్ యొక్క సమయం మొదలగును

**4.** వజూనందు కాలిని ఎంతవరకు కడుగుతామో, అంతవరకు మోజోడు కూడా కప్పిఉంచాలి

**5.** ఈ రెండు మోజోడులు సక్రమ (హలాల్) సంపాదనతో కొనుకున్నవై ఉండాలి.

**మసహ్ చేయు విధానం :**

**1.** రెండు చేతులను నీటితో తడుపుకొనవలెను

**2.** పాదపు ఉపరితలభాగంపై అంటే పై భాగంపై చేతిని సరచాలి. అంటే కాలివేళ్ళనుండి మొదలుపెట్టి, పాదపు కట్టు వరకు అలా చేయాలి. కేవలం ఒక్కమారు చేస్తే చాలు.

**3.** కుడి చేతితో కుడుపాదంపై , ఎడమ చేతితో ఎడమ పాదంపై మసహ్ చేయాలి

**మసహ్ ను భంగ పరచు విషయాలు :**

**అ)** మోజోళ్ళను కాలి నుండి తీసివేయడం వలన

**ఆ)** గుసుల్ విధిగా చేయవలసి రావడం వలన

**ఇ)** నిర్ణీత కాలం గడచి పోవడం వలన

## గుసుల్ (స్నానం చేయటం):

﴿.....وَإِنْ كُنْتُمْ جُنُبًا فَاطَّهَّرُوا ......﴾ [المائدة:6]

**దివ్యఖుర్ఆన్ లోని అల్ మాయిద 5:6** "వ ఇన్ కున్ తుమ్ జునుబన్ ఫత్తహ్హరూ "

**అనువాదం** : "మీరు అపరిశుద్ధులుగా ఉంటే స్నానం చేసి శుద్ధులు కండి"

**ఏఏ కారణాల వలన గుసుల్ వాజిబ్ (విధి) అయిపోతుంది?**

1. వీర్యస్ఖలనం చేత - స్వప్నం వలన కానీ, స్త్రీలతో సరసాలాడడం వలన కానీ.
2. రతిక్రియలలో పాల్గొనడం వలన - వీర్యస్ఖలనం అయిననూ, అవకపోయిననూ
3. స్త్రీల వస్త్రస్రావం నిలిచిపోయాక అంటే బహిష్టు ఆగిపోయిన తరువాత
4. పురుటి ముట్టు నిలిచిపోయాక అంటే ప్రసవానంతర రక్తస్రావం నిలిచిపోయాక
5. అవిశ్వాసి ఇస్లాం స్వీకరించాక
6. ముస్లిం యొక్క మరణం తర్వాత (అంటే మృతశరీరానికి గుసుల్ ఇవ్వడం)

**గుసుల్ విధానం : గుసుల్ నందు చేయవలసిన తప్పనిసరి కార్యాలు:**

1. పరిశుద్ధతను పొందు సంకల్పం చేయాలి
2. దేహం మొత్తాన్ని నీటితో కడగాలి (ముక్కులో నీరు ఎక్కించడం, గరగరచేయడం, నోటిలో నీరు తీసుకుని పుక్కిలించడం కూడా భాగమే)
3. వెంట్రుకల మధ్య కూడా వేళ్ళతో శుభ్రం (ఖిలాల్) చేయాలి.

**గుసుల్ లోని సున్నతులు :**

1. ఆరంభానికి ముందు **బిస్మిల్లాహ్** అనడం
2. రెండు అరిచేతులను మూడేసి సార్లు కడగడం
3. మర్మస్థానాన్ని ఎడమచేతితో కడగడం, దుర్గంధాన్ని దూరం చేయడం
4. వజూ చేయడం
5. తల వెంట్రుకలను మూడుసార్లు కడగడం
6. మొత్తం శరీరాన్ని కడగడం, మొదట కుడిభాగాన్ని కడుగుతూ ప్రారంభించాలి. తరువాత ఎడమభాగం కడగాలి.

**పరిశుభ్రత (వుజూ లేదా గుసుల్) తప్పనిసరైనటువంటి విషయాలు - పనులు:**

**1) చిన్న హదస్** : మల-మూత్రాల వంటి వాటి నుండి పరిశుభ్రత పొందటం

- నమాజు నిర్వర్తించడానికి
- కాబా గృహం యొక్క ప్రదక్షిణలు చేయడానికి
- ఖుర్ఆన్ ముట్టుకొనుటకు లేక చేతితో పట్టుకుని చదువుటకు

**2) పెద్ద హదస్** : అపవిత్రత నుండి పవిత్తత పొందటం

- చిన్న హదస్ తో ఏఏ పనులు చేయడం నిషేధించబడినవో(హరాం చేయబడినవో) వాటిని ఈ స్థితి(పెద్ద హదస్)లో కూడా పరిశుద్ధులవనంత వరకు చేయడం

నిషేధించబడినవే (హరాం చేయబడినవే) ఉదా,, నమాజు, కాబా ప్రదక్షిణ, ఖుర్ఆన్ ముట్టుకొనుట మొదలగునవి.

- ఖుర్ఆన్ పఠనం కొరకు
- మస్జిద్ నందు కూర్చొనుటకు.

## నమాజును చేయడానికి గల ముఖ్యమైన నిబంధనలు:

**1.** ముస్లిం అయి ఉండాలి

**2.** మతి స్థిమితం గలవారై ఉండాలి

**3.** లౌక్య మెరిగిన వారై ఉండాలి

## నమాజు చేయడానికి పాటించవలసిన కనీస విషయాలు:

1. నమాజు సమయం గుర్తించడం:

| విధిగా (ఫర్జ్) నమాజ్ | రకాతుల సంఖ్య | నమాజు చదవగల సమయం |
|---|---|---|
| ఫజర్ | రెండు | వేకువజాము నుండి సూర్యోదయానికి ముందు వరకు |
| జొహర్ | నాలుగు | సూర్యుడు పడమరకు వాలినది మొదలు ప్రతి వస్తువు నీడ దానికి సమానమగు వరకు |
| అసర్ | నాలుగు | ప్రతి వస్తువు నీడ దానికి సమానముగా వాలి ఉన్నది మొదలు సూర్యాస్తమయసమయానికి ముందు వరకు |
| మగ్.రిబ్ | మూడు | సూర్యాస్తమయం మొదలుకొని ఆకాశమందు సూర్యుని వెలుతురు మాయమవు వరకు |
| ఇషాఀ | నాలుగు | మగ్ రిబ్ తరువాత నుండి నడిరేయి వరకు |

2. శరీరాంగాలను కప్పి ఉంచడం :

- పురుషులకు నాభి నుంచి మోకాళ్ళ వరకు
- స్త్రీల కొరకు పూర్తి శరీరం-(నమాజునందు అరచేతులు,ముఖము కనిపించవచ్చును)

3. పరిశుద్ధులై ఉండుట :

- చిన్న హదస్ నుండి పరిశుద్ధులవటం - అంటే వజూను భగ్నం చేయు అంశాల నుండి పరిశుద్ధులగుట
- పెద్ద హదస్ నుండి పరిశుద్ధలవటం - అంటే గుసుల్ ను తప్పనిసరి అయిన స్థితిలో దానిని పూర్తి చేసి, పరిశుద్ధత పొందుట

4. జాగ్రత్త పడవలసిన విషయాలు:

- శరీరాన్ని అపరిశుభ్రత నుండి శుభ్రపరచడం
- దుస్తులను పరిశుభ్రంగా ఉంచడం
- ప్రదేశమును పరిశుభ్రంగా ఉంచడం

5. ఖిబ్లా వైపునకు మరలడం
6. సంకల్పం చేయడం (ఏ నమాజు చదవనున్నామో, ఆ నమాజు సంకల్పం చేయడం)

## నమాజు చేయు విధానం:

**బుఖారి** మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా శెలవిచ్చారు "సల్లూ కమా రఅయితమూని ఉసల్లి" మీరు అలాగే నమాజు చదవండి, నన్ను ఏ విధంగా నమాజు చదవుతూ చూస్తున్నారో. నమాజు చేయు విధానం వివరంగా క్రింద ఇవ్వబడినది.

**01. ఖియామ్** : అంటే నమాజు చదువుటకు నిలబడుట

**02. తక్బీర్ - ఎ - తహ్ రీమ** : అంటే అల్లాహు అక్బర్ అని నమాజు ప్రారంభించడం

- రెండు చేతులనూ అల్లాహు అక్బర్ అంటూ చెవుల వరకు లేక భుజాల వరకు ఎత్తడం
- కుడిచేతిని ఎడమచేతిమీద రొమ్ము మధ్య భాగాన ఉంచవలెను.
- "సుబహానకల్లాహుమ్మ వబిహందిక వతబారకస్ముక వతఆల జద్దుక వలా ఇలాహగైరుక" అని చదవాలి
- సజ్దా చేయనున్న చోట దృష్టిని ఉంచాలి

**03. సూరతుల్ ఫాతిహా :**

- మొదట "అఊజు బిల్లాహి మినష్షైతానిర్రజీం" చదవాలి
- "బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం" అనాలి
- తరువాత **సూరతుల్ ఫాతిహా** చదవాలి

<u>గమనిక</u> **:** సూరత్ అల్ ఫాతిహా తరువాత ఆమీన్ (**ఓ అల్లాహ్ ! మా విన్నపాల్ని అంగీకరించు**) అనాలి.

- సూరతుల్ ఫాతిహా తరువాత ఏదైనా ఒక పూర్తి సూరహ్ లేదా సూరహ్ లోని కొన్ని వచనాలు (ఆయత్ లు) చదవాలి.

**04. రుకూ చెయ్యాలి :**

- రెండు చేతులనూ **అల్లాహు అక్బర్** అంటూ చెవుల వరకు లేక భుజాల వరకు ఎత్తడం

- నడుం(వీపు) పై భాగాన్ని ముందుకు వంచి, రెండు చేతులను రెండు మోకాళ్ళ చిప్పలపై ఉంచి, కంటి చూపు కాళ్లబొటన వేలిపై ఉంచవలెను. దీనిని రుకూ అంటారు
- రుకూ లో మూడు సార్లు **సుబ్ హాన రబ్బియల్ అజీం** అనాలి

**05. రుకూ నుండి లేవాలి**

- రుకూ నుంచి లేచి నిలబడుతూ, రెండుచేతులను భుజాల వరకు లేదా రెండు చెవులకు సమంగా లేపుతూ నమాజు చదివించేవారైనా లేదా ఒంటరి నమాడజు చేసుకునే వ్యక్తి అయినా **సమిఅల్లాహు లిమన్ హమిద** అనాలి
- అందరూ **రబ్బనా వలకల్ హమ్ ద్** అనాలి

**06. సజ్దా చేయాలి:**

- సజ్దాలోకి వెళ్లడానికి ముందు **అల్లాహు అక్బర్** అనాలి
- సజ్దానందు మూడుసార్లు **సుబ్ హానరబ్బియల్ అలా** అనాలి
- సజ్దా లో ఏడు అంగాలు భూమిని తాకాలి - 1. ముఖం(నుదురు,ముక్కు) 2. రెండు చేతులు 3. రెండు మోకాళ్ళు 4. రెండు పాదాల వ్రేళ్ళు

**07. జల్సా ఇస్తిరాహత్ చేయాలి** - అంటే రెండు సజ్దాల నడుమ కూర్చోడం

- సజ్దా నుండి తల ఎత్తునప్పుడు **అల్లాహు అక్బర్** అనాలి
- రెండు సజ్దాల నడుమ నిదానంగా కూర్చొని మూడుసార్లు **రబ్బిగ్ ఫిర్ లి** అనాలి

**08. తొలి సజ్దా తరువాత రెండవ సజ్దా చేయడం :**

- సజ్దాలోకి వెళ్లునప్పుడు **అల్లాహు అక్బర్** అనాలి
- సజ్దానందు మూడుసార్లు **సుబ్ హానరబ్బియల్ అఃలా** అనాలి

**గమనిక** : పైన పేర్కొన్న ఈ ప్రక్రియలన్నీ కలసి <u>**ఒక రకాతు**</u> అనబడును

**09.** మొదటి రకాతు పూర్తి అయ్యాక **రెండవ రకాతుకై ఖియామ్ చేయ్యడం** అంటే లేచి నిలబడడం

- లేచి నిలబడుతూ **అల్లాహు అక్బర్** అనాలి

**10.** మొదటి తషహ్హుద్ చేయాలి: అంటే రెండు రకాతుల తరువాత తషహ్హుద్ లో కూర్చోవాలి

- రెండు రకాతుల తర్వాత కూర్చుని ఈ దుఆ చదవాలి

"అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు వస్సలాము అలైక అయ్యుహ న్నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహు అస్సలాము అలైనా వ అలాఇబాదిల్లా హిస్సాలిహీన్, అష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వ అష్ హదు అన్న ముహమ్మదన్ అబ్ దుహు వ రసూలుహు"

**అనువాదం**: స్తుతి, శారీరక - ఆర్థిక పరమైన ఆరాధనలన్నియూ అల్లాహ్ కొరకే, ఓప్రవక్తా! మీపై అల్లాహ్ కరుణా కటాక్షాలు మరియు శుభాలు కురియుగాక, అల్లాహ్ శుభాలు మాపై మరియు పుణ్యాత్ములైన అల్లాహ్ దాసులపై కురియుగాక, నేను సాక్ష్యమిస్తున్నాను వాస్తవమైన ఆరాధ్యుడు ఎవడు లేడు, కేవలం ఒక్క అల్లాహ్ తప్ప మరియు సాక్ష్యమిస్తున్నాను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ దాసుడు మరియు ఆయన పంపిన ప్రవక్త అని.

## 11. ఆఖరి తషహ్హుద్ :

- ఆఖరి తషహ్హుద్ లో అత్తహియ్యాతు తరువాత దరూద్ షరీఫ్ చదవాలి.

"అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదున్ మజీద్.
అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్ త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదున్ మజీద్"

**ఓ అల్లాహ్!** ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) పై కరుణ చూపించు మరియు ఆయన పరివారం పై కూడా - ఏ విధంగానైతే నీవు ఇబ్రాహీం అలైహిస్సలాం పై మరియు ఆయన పరివారం పై కరుణ చూపించావో, నిశ్చయంగా నీవు ప్రశంనీయుడవూ, విధాతవూనూ.
**ఓ అల్లాహ్**! ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం) పై శుభాలు కురిపించు మరియు ఆయన పరివారం పై కూడా , ఏ విధంగానైతే నీవు ఇబ్రాహీం అలైహిస్సలాం పై మరియు ఆయన పరివారం పై శుభాలు కురిపించావో, నిశ్చయంగా నీవు ప్రశంసనీయుడవూ, విధాతవూనూ.

## 12. దరూద్ షరీఫ్ తరువాత ఈదుఆ చదవాలి

"అల్లాహుమ్మ ఇన్నీ అఊదుబిక మిన్ అదాబి జహన్నమ వ అదాబిల్ ఖబ్ రి వమిన్ ఫిత్నతిల్ మహ్యా వల్ మమాతి వమిన్ ఫిత్నతిల్ మసీహిద్దజ్జాల్"
ఓ అల్లాహ్! నేను నీ శరణు వేడుతున్నాను నరకయాతన నుండి మరియు సమాధి యాతన నుండి, మరియు శరణువేడుకుంటున్నాను జీవన్మరణాల నుండి మరియు మసీహ్ దజ్జాల్ చెడు నుండి.

## 13. సలాం చేయడం :

- నమాజు ముగించునప్పుడు ముఖాన్ని కుడివైపునకు మరల్చి అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహ్ అనాలి

▪ మళ్ళీ ఎడమవైపుకు కూడా అదేవిధంగా అనాలి

**14.** నమాజును నిర్వర్తించునపుడు ఈ కార్యాలన్నింటి యందు లగ్నము-వినమ్రతలతో పాటు నెమ్మది-నిదానం కూడా ఉండాలి.

**<u>నమాజ ను భగ్నం చేయు ముఖ్య విషయాలు:</u>**

1. నమాజులో ఏదేని నియమాన్ని (రుక్న్ లేదా వాజిబ్) తెలిసి విడిచిపెట్టడం
2. వజూ భగ్నం అయిపోవడం
3. నమాజునందు ఎవరితోనైనా మాట్లాడడం లేక వికటాట్టహాసం చేయడం
4. నమాజు నందు తినడం , త్రాగడం
5. నమాజులో లేని కొత్త కొత్త చేష్ఠలు చేయడం

**<u>నమాజు స్థితిలో మక్రూ (చేయకపోతే మంచిది) విషయాలు</u>**:

1. నమాజు చదువుతూ ఆకాశం వైపు చూడడం, లేదా కళ్ళను మూసి ఉంచడం, లేదా సజ్దా చేసేచోట కాక దృష్టిని అటూఇటూ మరల్చుతూ ఉండడం
2. అనవసరపు చేష్టలు చేయడం
3. వెంటనే టాయ్‌లెట్ వెళ్ళవలసిన అవసరం ఏర్పడిననూ ఓర్పు వహించడం
4. తను తినాలనుకుంటున్న భోజనం ఎదురుగా ఉన్నా, దానిని విడిచి నమాజు చేయటం.

# ప్రశ్నలు

1. జ్ఞానము యొక్క ప్రాముఖ్యతను ఖుర్ఆన్ మరియు హదీథ్ ల ఆధారంగా వివరించండి. (ఖుర్ఆన్ ఆయత్ మరియు హదీథ్ యొక్క రావి, ముహద్దిస్ ల పేరు కూడా తెలుపండి)
2. ఫిఖ్(తర్కము) యొక్క భాషా నిర్వచనం తెలుపండి.
3. ఫిఖ్(తర్కము) యొక్క పారిభాషకార్థము తెలుపండి.
4. ఫిఖ్ యొక్క రెండు అంశాలను తెలుపండి.
5. ఇస్లామీయచట్టం (షరియత్) మరియు ఇస్లామీయ తర్కశాస్త్రం కి మధ్య గల వ్యత్యాసాన్ని తెలుపండి
6. ఇస్లామీయ చట్టం యొక్క ప్రధానాంగములు తెలుపండి.
7. ముస్లింలలో వర్గాలు ఏర్పడుటకు దోహదమైన కారణాలు తెలుపండి.
8. ఇస్లాం లో వర్గాలుగా ఏర్పడుట పరిమితించబడినదా? నిషేధించబడినదా? తెలుపండి.
9. ఇస్లాం జీవితవిధానంలో ప్రధానాధారాలు తెలుపండి.
10. ఇస్లాం యొక్క మూలస్థంభాలను (కీలకభాగాలను) తెలుపండి.
11. ఇస్లాం యొక్క మూలస్థంభాలను ఆధారాలతో వివరించండి.
12. షహాద అర్థం తెలుపండి.
13. జకాత్ అర్థం తెలుపండి.
14. సౌమ్ (ఉపవాసం) నిర్వచనం తెలుపండి.
15. సౌమ్ (ఉపవాసం) ను భగ్నపరచు విషయాలు తెలుపండి.
16. ఫిత్రా దానం గురించి తెలుపండి.
17. సలాహ్ (నమాజు) స్థాపనకు ఆధారం తెలుపండి.
18. నమాజు అసలు చేయనివారు మరియు అప్పుడప్పుడు ఎగకొట్టేవారి గురించిన ఆజ్ఞలు తెలుపండి.
19. పరిశుద్ధతను వివరించండి.
20. వజూ విధానం తెలుపండి.
21. వజూలోని విధులు తెలుపండి.
22. వజూలోని సున్నతులు తెలుపండి.
23. వజూను భంగపరచే విషయాలు తెలుపండి.
24. మేజోళ్ళపై మసా విధానం మరియు షరతులు తెలుపండి.
25. గుసుల్ ఏ కారాణాల వలన విధి అగును?
26. గుసుల్ విధానం, గుసుల్ లోని విధులు, సున్నతులు తెలుపండి.
27. సలాహ్ (నమాజు) యొక్క నియమనిబంధనలన్నీ తెలుపండి.
28. సలాహ్ రోజుకు ఎన్నిసార్లు చదవాలి, వాటిసమయములు, రకాతులు తెలుపండి.
29. చదవేవాటితో సహా నమాజు సంపూర్ణవిధానం తెలుపండి.
30. సలాహ్ (నమాజు)ను అసంపూర్ణం చేయు విషయాలు తెలుపండి.

# (حديث)

# హదీథ్

# 1

## Telugu (تـلْغُوا)


సయ్యద్ యూసుఫ్ పాషా & ముహమ్మద్ కరీముల్లాహ్

سيد يوسف باشا ، محمد كريم الله



**Divya Quran Educational Foundation, Hyderabad.**
**www.teluguquran.com**

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة
Islamic Propagation Office in Rabwah
P.O.Box 29465 RIYADH 11457 – TEL 4454900 – 4916065
FAX: 4970126 - E-Mail: rabwah@islamhouse.com
http://www.islamhouse.com

# హదీథ్ శాస్త్రం

## విషయసూచిక

1. హదీథ్ నిర్వచనం 1

2. (ఇస్లాం) ధర్మజ్ఞానపు విశిష్టత 7

3. అభివాదం మరియు అన్నదానం యొక్క ఔన్నత్యం 9

4. మర్యాదపూర్వకమైన సంభాషణ మరియు
స్నేహపూర్వకంగా కలవటం 12

5. క్షమాగుణం మరియు సహనం 14

6. నైతిక ప్రవర్తన 17

7. ముస్లింలు విధిగా ఒకరినొకరు ప్రేమించాలి 19

8. చెడుగుణాలు ఇస్లాంలో అనుమతింపబడలేదు 21

9. నాలుకతో మరియు చేతితో ఇతరులకు నష్టం కలిగించకూడదు 24

10. సత్యం పలకటాన్ని ప్రోత్సాహించటం 26

11. స్నేహితుల ప్రభావం 29

12. ధర్మప్రచారం మరియు దాని ప్రతిఫలం 32

**బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం**

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# <u>హదీథ్ శాస్త్రపరిచయం - మొదటి భాగం</u>

## 1. హదీథ్ నిర్వచనం

హదీథ్ అంటే ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క **ఆదేశాలు**, **ఆచరణలు**, వారు **అనుమతించిన పద్ధతులు** మరియు వారి వ్యక్తిగత **ప్రవర్తన**కు సంబంధించిన విషయాలు.

### నిర్వచనం యొక్క వివరణ

<u>**A) ఆదేశాలు**</u> - ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) తన మాటల ద్వారా ప్రజలను ఆజ్ఞాపించినవి.

**ఉదాహరణ**- ఉమర్ బిన్ ఖత్తాబ్ (రదియల్లాహు అన్హు) ఇలా చెప్పారు - ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఇలా చెబుతుండగా నేను విన్నాను "చేసిన పనులకు లభించబోయే ప్రతిఫలం పూర్తిగా సంకల్పంపై ఆధారపడి ఉంటుంది. మరియు ప్రతి మనిషి అతడి సంకల్పాన్ననుసరించి ప్రతిఫలం పొందుతాడు. కాబట్టి ఎవరైతే ప్రాపంచిక ప్రయోజనాల కోసం లేదా స్త్రీని పెళ్ళాడడం కోసం వలస వెళ్తారో అతడి వలస కేవలం దాని కోసమే అవుతుంది." .............సహీ బుఖారి హదీథ్ గ్రంథం

<u>**B) ఆచరణలు**</u> - ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) స్వయంగా అచరించి, ప్రజలకు చూపినవి.

**ఉదాహరణ** - ప్రవక్త భార్య ఆయేషా (రదియల్లాహు అన్హా) ఇష్టానుసారంగా ఉండే నఫిల్ (తప్పనిసరి కాని) ఉపవాసాల ఆచరణ పద్ధతి గురించి వివరిస్తూ ఇలా చెప్పారు "ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఒక్కోసారి **ఇక ఉపవాసాలు ఆపరు** అనుకునేటంత తరచుగా ఉపవాసాలుండేవారు మరియు

ఇంకోసారి **ఇక ఉపవాసాలుండరు** అనుకునేటంత ఎక్కువకాలం ఉపవాసం నిలిపేసేవారు" ......................సహీబుఖారి & సహీముస్లిం హదీథ్ గ్రంథాలు

**<u>C)అనుమతించిన పనులు</u>** - ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) **ఆమోదించిన** సహచరుల ఆచరణలు.

**ఉదాహరణ**-అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ (రదియల్లాహు అన్ హుమా) ఇలా తెలిపారు - "అల్ అహ్జాబ్ యుద్ధం తర్వాత ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులకు బనుఖురైదా (మదీనా దగ్గరి ఒక ప్రాంతం) చేరుకుని మాత్రమే అసర్ నమాజ్ పూర్తిచేయమని ఆదేశించారు. కొంతమంది సహచరులు బనుఖురైదా లోనే అసర్ నమాజ్ పూర్తిచేసారు. కాని కొంతమంది నిర్ణీత సమయం దాటిపోతున్నదనే భయంతో బనుఖురైదా చేరక ముందే దారిలోనే అసర్ నమాజ్ పూర్తిచేసారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) సహచరులు పాటించిన ఈ రెండు విభిన్న పద్ధతులలో దేనినీ తప్పు పట్టలేదు." ...సహీ బుఖారి & సహీ ముస్లిం హదీథ్ గ్రంథాలు

**<u>D)ప్రవర్తన</u>** - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క భౌతికలక్షణాలు, గుణగణాలు మరియు వ్యక్తిగత స్వభావపు విషయాలు.

**ఉదాహరణ -** "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు ఎక్కువగా దయ చూపేవారు మరియు రమదాన్ నెలలో వారిలో దయాగుణం మరీ ఎక్కువగా ఉండేది." ...........సహీ బుఖారి & సహీ ముస్లిం హదీథ్ గ్రంథాలు.

## 2. హదీథ్ మరియు సున్నత్ ల మధ్య ఉన్న భేదం.

శాస్త్రీయపరంగా హదీథ్ మరియు సున్నత్ ల మధ్య ఎటువంటి తేడా లేదు. కాని తర్కశాస్త్ర నియమాలు మరియు సిద్ధాంతాల (ఫిఖ్) దృష్టిలో మాత్రమే అవి వేర్వేరుగా నిర్వచించబడినాయి. కాబట్టి తర్కశాస్త్రనియమాల ప్రకారం **<u>హదీథ్</u>** అంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఆదేశాలు, ఆచరణలు మరియు వారి అనుమతులు మాత్రమే. మరియు **<u>సున్నత్</u>** అంటే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క ఆదేశాలు, ఆచరణలు, అనుమతులతో పాటు వారి భౌతికలక్షణాలు & శీలస్వభావం నిర్వచనంలో ఉంటాయి

సున్నత్ లను కూడా అనుసరించిన వారికి ఎక్కువ పుణ్యం లభిస్తుంది. ఒకవేళ ఏదైనా కారణం వలన సున్నత్ లను ఆచరించకపోతే ఎటువంటి శిక్ష పడదు.

## 3. ఇస్లాం ధర్మసూత్రాలకు 2వ మూలం హదీథ్&సున్నత్ లు.

ఇస్లాం ధర్మసూత్రాల మొదటిమూలం దివ్యఖుర్ఆన్. హదీథ్ & సున్నత్ లు ధర్మసూత్రాలకు 2వ మూలం. అంతే కాకుండా దివ్యఖుర్ఆన్ కు వివరణ కూడా. అల్లాహ్ ఆజ్ఞలు దివ్యఖుర్ఆన్ లో కొన్నచోట్ల సామాన్య విషయాలుగా కనబడవచ్చు (ఉదాహరణ-"మరియు క్రమబద్ధంగా నమాజును స్థాపించండి") నమాజును క్రమబద్ధంగా ఎలా పాటించాలి? అనే విషయం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) జీవనవిధానాన్ని గమనిస్తేనే మనకు తెలుస్తుంది. ప్రతి ముస్లిం నియమిత సమయాలలో ప్రతిరోజు ఐదు సార్లు క్రమపద్ధతిలో నమాజు చేయాలనే విషయాన్ని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా ఆచరించి, దివ్యఖుర్ఆన్ లోని **నమాజును స్థాపించండి** అనే అల్లాహ్ ఆజ్ఞను పూర్తిచేసే పద్ధతి చూపెట్టినారు. అంటే ఖుర్ఆన్ లోని ఆదేశాల స్పష్టమైన వివరణ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితవిధానం నుండి లభిస్తుంది.

## 4. దివ్యఖుర్ఆన్ & సున్నత్ ల నుండి సాక్ష్యం.

**దివ్యఖుర్ఆన్ 5:92 లో** అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు "..అల్లాహ్ మాటను మరియు ఆయన (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్) మాటను వినండి. వాటిని (సారాయి, జూదం, దైవేతరమందిరాలు, పాచికల ద్వారా జోస్యం) మానుకోండి. కాని మీరు గనుక ఆజ్ఞలను పాలించకపోతే, బాగా తెలుసుకోండి, మా ప్రవక్తపై ఉన్న బాధ్యత కేవలం ఆజ్ఞలను స్పష్టంగా అందచేయటమే"

మరోచోట **దివ్యఖుర్ఆన్ 16:44 లో** అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు - "....పూర్వపు ప్రవక్తలను కూడా మేము స్పష్టమైన నిదర్శనాలతోనూ, గ్రంథాలతోనూ పంపి ఉన్నాము. ఇప్పుడు ఈ జ్ఞాపిక (ఖుర్ఆన్)ను నీ(ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్)పై అవతరింప జేశాము, ప్రజల ముందు వారికోసం అవరింపజేయబడిన ఉపదేశాన్ని నీవు స్పష్టంగా వివరించటానికి, (స్వయంగా) ప్రజలు కూడా ఆలోచించటానికి"

ఒకసారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఇలా ప్రకటించారు - "నా పద్ధతిని మరియు సరైన దారిచూపబడిన, వివేకవంతమైన ఖలీఫాల (ప్రవక్త తర్వాత వచ్చిన సహచర నాయకులు) పద్ధతిని అనుసరించండి.గట్టిగా పట్టుకోండి మరియు పళ్ళతో నొక్కి పట్టుకోండి, మరియు (ఇస్లాంలో) క్రొత్తపద్ధతులను బహిష్కరించండి. ఎందుకంటే ప్రతి క్రొత్తపద్ధతి (ఇస్లాంలో) నూతన కల్పనలకు దారితీస్తుంది మరియు ప్రతి కల్పిత విషయం (ఇస్లాం నుండి) పెడదారి పట్టిస్తుంది" .......**అబుదావూద్ & తిర్మిజీ హదీథ్ గ్రంథాలు**

ఇంకోసారి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లమ్) ఇలా ప్రకటించారు- "అత్యంత ఉత్తమమైన వచనాలు - అల్లాహ్ యొక్క వచనాలు (దివ్యఖుర్ఆన్) మరియు అత్యంత ఉత్తమమైన ఆచరణ మార్గం - ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క మార్గం మరియు అత్యంత చెడ్డవిషయాలు క్రొత్త పద్ధతులు అంటే (ఇస్లాంలో) నూతన కల్పితాలు కనుక్కోవటం"
సహీ ముస్లిం హదీథ్ గ్రంథం

## 5. హదీథ్ విజ్ఞానశాస్త్రం (హదీథ్ ముస్తలహ్)

అస్సనద్(ఉల్లేఖకుల పరంపర) మరియు అల్ మతన్(అసలు విషయం) ను గుర్తించడానికి అవసరమైన నియమనిబంధనలున్న శాస్త్రాన్నే **హదీథ్ ముస్తలహ్ అంటే హదీథ్ విజ్ఞానశాస్త్రం** అంటారు.

**అస్సనద్**(ఉల్లేఖకుల పరంపర): హదీథ్ ను రికార్డు చేసిన గ్రంథకర్త (బుఖారీ, ముస్లిం, తిర్మీజీ, అబుదావుద్..) నుండి **క్రమపద్ధతిలో** ఒక్కొక్కరిగా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) వరకు హదీథ్ ను ఉల్లేఖించిన వారందరి పేర్లు (వారి వివరాలు& నిబంధనలు)

**అల్ మతన్**: హదీథ్ లోని అసలు విషయం.

**ఉదాహరణ**: సహీముస్లిం హదీథ్ గ్రంథంలోని ఒక హదీథ్ లో ఇలా రికార్డు చేయబడినది - ముహమ్మద్ బిన్ ఉబైద్ మాకు తెలిపారు, అబు అవానాహ్ మాకు తెలిపారు , అబి హుసైన్ ద్వారా, అబి సాలెహ్ ద్వారా, అబిహురైరా రదియల్లాహు అన్హు ఇలా తెలిపారు - ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్)

ఒకసారి ఇలా ప్రకటించారు "**ఎవరైతే కావాలని నాకు అవిధేయుడిగా ఉంటాడో, అతడి స్థానం నరకాగ్నియే**"

పై హదీథ్ లోని **అల్ మతన్** - "**ఎవరైతే కావాలని నాకు అవిధేయుడిగా ఉంటాడో, అతడి స్థానం నరకాగ్నియే**"

పై హదీథ్ లోని **సనద్** -

**సహీ ముస్లిం** అనే సుప్రసిద్ధ హదీథ్ గ్రంథం
ముహమ్మద్ బిన్ ఉబైద్
అబుఅవానాహ్
అబిహుసైన్
అబి సాలెహ్
అబి హురైరా (రదియల్లాహు అన్హు)
**ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్)**

## 6. హదీథ్ విజ్ఞానశాస్త్ర ముఖ్యలక్ష్యం

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) హదీథ్ లను అసలైన రూపంలో ఎటువంటి కల్పితాలకు, (మార్పులు/చేర్పులకు) తావివ్వకుండా భద్రపరచడం.

## 7. హదీథ్ విజ్ఞానశాస్త్రం కేవలం ముస్లింల ప్రత్యేకత

హదీథ్ ఉల్లేఖనల ప్రామాణికత ఒకరి తర్వాత మరొకరుగా, చివరికి ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) వరకు చేరటం, అంతే కాకుండా ఉల్లేఖించిన వారి గుణశీలాల గురించిన విశ్వసనీయమైన సమాచారం కూడా భద్రపరచటమనేది ముస్లింలలో తప్ప మరే జాతిలోనూ, ఏ కాలంలోనూ, ఏ ఇతర మతాల మూల ప్రతులలో మరియు గ్రంథాలలో కనబడని ఒక ప్రత్యేకమైన విజ్ఞానశాస్త్రం. ఇంకా సనద్ అంటే ఉల్లేఖకుల పరంపర గురించి ప్రశ్నించటం గాని, వారి గుణశీలాల గురించి పరిశీలించటం మరియు పరిశోధించడం గాని చేయకుండానే ఇతర మతగ్రంథాలు మరియు చారిత్రక గ్రంథాలు తిన్నగా కేవలం ఉల్లేఖకుల ప్రకటనల పైనే ఆధారపడి ఉన్నాయి,

# ప్రశ్నలు

1. హదీథ్ అంటే ఏమిటో ఉదాహరణలతో నిర్వచించండి
2. ఇస్లాం ధర్మసూత్రాలకు మొదటి మూలం ఏది?
3. ఇస్లాం ధర్మసూత్రాలకు రెండవ మూలం ఏది? దాని ప్రాముఖ్యతను వివరించండి.
4. అల్లాహ్ మాటను, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మాటను మాత్రమే అనుసరించాలని మరియు సరైన దారిలో నడపబడిన ఖలీఫాల పద్ధతినే పాటించాలనే ఆజ్ఞలను నిరూపించండి?
5. అత్యంత ఉత్తమమైన వచనాలు, అత్యంత ఉత్తమమైన ఆచరణ మార్గం మరియు అత్యంత చెడ్డ విషయాలేవి?
6. హదీథ్ విజ్ఞానశాస్త్రం అంటే ఏమిటి? హదీథ్ విజ్ఞానశాస్త్రపు లక్ష్యం ఏమిటి?
7. అస్సనద్ మరియు అల్ మతన్ అంటే ఏమిటి?ఉదాహరణతో వ్రాయండి
8. హదీథ్ విజ్ఞానశాస్త్రం కేవలం ముస్లింల ప్రత్యేకత - వివరించండి
9. సహాబాలంటే ఎవరు? వారి పేరు వచ్చినప్పుడు ఏమని పలకాలి? ఎవరైనా ఐదుగురు సహాబాల పేర్లు వ్రాయండి.

## ఇస్లాం ధర్మజ్ఞానపు విశిష్ఠత:

1. **దివ్య ఖుర్ఆన్ నుండి :-** ధర్మజ్ఞానపు ప్రాధాన్యత గురించి ఖుర్ఆన్ ద్వారా అల్లాహ్ పంపిన కొన్ని సందేశాలు క్రింద తెలుపబడినవి.

﴿.....وَ قُلْ رَبِّ زِدْنِي عِلْمًا﴾ [طه:114]

"వ ఖుల్ రబ్బి జిద్ నీ ఇల్ మా" దివ్యఖుర్ఆన్, త్వాహా 20:114

మరియు ఇలా వేడుకో "నా ప్రభూ! నాలో జ్ఞానాన్ని పెంపొందించు"

---

﴿.....قُلْ هَلْ يَسْتَوِي الَّذِينَ يَعْلَمُونَ وَ الَّذِينَ لَا يَعْلَمُونَ ...﴾. ]الزُّمر:9].

"....ఖుల్ హల్ యస్తవీ అల్లదీన యాలమూన వల్లదీన లా యాలమూన్....."

...వీరిని ప్రశ్నించు"జ్ఞానులు, అజ్ఞానులూ ఎప్పుడైనా సమానులు కాగలరా?. "

దివ్యఖుర్ఆన్, అజ్జుమర్ 39: 9

---

﴿....يَرْفَعِ اللهُ الَّذِينَ آمَنُوا مِنْكُمْ وَ الَّذِينَ أُوتُوا الْعِلْمَ دَرَجَاتٍ....﴾ ]المجادلة:11]

"యర్ఫ ఇల్లాహు అల్లదీన ఆమనూ మిన్కుమ్ వల్లదీన ఊతుల్ ఇల్మ దరజాత"

మీలో విశ్వసించినవారికీ, జ్ఞానవంతులకూ అల్లాహ్ ఉన్నత స్థానాలు ప్రసాదిస్తాడు ...

దివ్యఖుర్ఆన్,అల్ ముజాదిలహ్ 58:11

---

﴿...إِنَّمَا يَخْشَى اللهَ مِنْ عِبَادِهِ الْعُلَمَاءُ...﴾ [فاطر:28]

"ఇన్నమా యఖ్ షల్లాహ మిన్ ఇబాదిహిల్ ఉలమా"

యదార్థం ఏమిటంటే అల్లాహ్ దాసులలో జ్ఞానులు మాత్రమే ఆయనకు భయపడతారు.........

దివ్యఖుర్ఆన్,ఫాతిర్ 35:28

2. **హదీథ్ గ్రంథాల నుండి:-** ధర్మజ్ఞానపు ప్రాముఖ్యత గురించి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క కొన్ని ఆదేశాలు క్రింద తెలుపబడినవి.

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ప్రకటనను వారి సహచరుడు మఆవియా రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు -

"అల్లాహ్ ఎవరికైనా మంచి చేయాలని తలిస్తే - వారిలో (ఇస్లాం) ధర్మజ్ఞానాన్ని పెంపొందించి వారిని కరుణిస్తాడు" **సహీబుఖారి & సహీముస్లిం హదీథ్ గ్రంథాలు**

---

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ప్రకటనను వారి సహచరుడు అబుహురైరా రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు -

"ఎవరైతే జ్ఞానాన్ని పెంపొందించుకునే ఆశయంతో బయలుదేరుతారో అల్లాహ్ స్వర్గాన్ని చేరుకునే రహదారిని వారికోసం సుగమం చేస్తాడు"సహీముస్లింహదీథ్ గ్రంథం

**వివరణ :-** ఇస్లాం ధర్మానికి (మతానికి) సంబంధించిన జ్ఞానం మరియు అవగాహనంటే

1.పవిత్ర ఖుర్ఆన్ మరియు హదీథ్ ల జ్ఞానం

2.వాటిలోని ఇస్లామీయ ఆజ్ఞలు

3.వాటిలో అనుమతింపబడిన మరియు నిషేధింపబడిన విషయాల జ్ఞానం.

ఈ హదీథ్ లు జ్ఞానం యొక్క ఔన్నత్యాన్ని, వైశిష్ట్యాన్ని చాటిచెప్పున్నవి. అటువంటి ఉన్నతమైన జ్ఞానపు వెలుగులో జీవించడమనేది మనపై అనంత కరుణామయుడైన అల్లాహ్ చూపుతున్న ప్రత్యేక కరుణా కటాక్షం. మరియు అల్లాహ్ మనకు ప్రసాదించిన అత్యంత విలువైన కానుకలలో ముఖ్యమైనదీ సహాయం(ఉపకారం).

## ప్రశ్నలు

1.జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను దివ్యఖుర్ఆన్ ఆధారంగా వివరించండి.

2.జ్ఞానం యొక్క ప్రాధాన్యతను హదీథ్ ల ఆధారంగా వివరించండి.

3.ఇస్లామీయ ధర్మజ్ఞానం అంటే దేనికి సంబంధించిన జ్ఞానం?

4.అల్లాహ్ కు భయపడే వారెవరు?

5.అల్లాహ్ ఎవరికైనా మంచి చేయాలని తలిస్తే ఏమి చేస్తాడు?

6.ధర్మజ్ఞానం సంపాదించే సంకల్పంతో బయలుదేరిన వారికోసం అల్లాహ్ ఏమి చేస్తాడు?

7.అల్లాహ్ ఉన్నత స్థానాలను ఎవరికి ప్రసాదిస్తాడు?

8.జ్ఞానవంతులు - అజ్ఞానవంతులు ఎప్పుడైనా సమానులు కాగలరా?

9.జ్ఞానం కోసం అల్లాహ్ ను ఎలా ప్రార్థించాలి?

10. ఇస్లాం ధర్మజ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి రోజు చదవటానికి ప్రతి ఇంట్లో కనీసం ఉండవలసిన గ్రంథాల పేర్లు?

# హదీథ్ :01 - అభివాదము & అన్నదానం యొక్క ఔన్నత్యం

عَنْ عَبْدِاللهِ بْنِ عَمْرٍو (رضي الله أنهُ) أَنَّ رَجُلاً سَأَلَ رَسُوْلَ اللهِ ﷺ :

أَيُّ الإِسْلاَمِ خَيْرٌ ؟ قَالَ تُطْعِمُ الطَّعَامَ وَ تَقْرَأُ السَّلاَمَ عَلَى مَنْ عَرَفْتَ وَ مَنْ لَمْ تَعرِفْ (رواه البخارى)

అన్ అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ బిన్ అల్ ఆస్ రదిఅల్లాహు అన్హుమా అన్న రజులన్ సఅల రసులుల్లాహి సల్లల్లాహుఅలైహివసల్లం "అయ్యుల్ ఇస్లామి ఖైర్?" ఖాల "తుత్ఇముత్తఆము వ తఖ్రవుస్సలామ అలా మన్ అరఫ్త వ మన్ లమ్ తఆరిఫ్" రవాహ్ అల్ బుఖారి

**తాత్పర్యం:-** అన్ = ఉల్లేఖన, అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ బిన్ అల్ ఆస్ = అమర్ బిన్ అల్ ఆస్ కుమారుడు అబ్దుల్లాహ్, రదిఅల్లాహు అన్హుమా = అల్లాహ్ వారితో ఇష్టపడుగాక, అన్న= ఖచ్చితంగా, రజులన్ = ఒకతడు, సఅల = ఇలా ప్రశ్నించాడు, రసులుల్లాహి = ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్)తో, అయ్యు = ఏది, అల్ ఇస్లామి = ఇస్లాంలో, ఖైర్ = ఉత్తమమైనది? ఖాల = తెలిపారు (ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్)), తుత్ఇముత్తఆమ = నీవు భోజనం చేయించు(అన్నంపెట్టు), వ = మరియు, తఖ్రవు = నీవు చదువు (చేయ్యి), అస్సలామ = సలాం(అభివాదం), అలా = పైన, మన్ = ఎవరైతే, అరఫ్త = నీకు పరిచయం ఉన్నారో, వ = మరియు, మన్ = ఎవరైతే, లమ్ తఆరిఫ్ = నీకు పరిచయం లేరో. రవాహ్అల్ బుఖారి=సహీబుఖారి హదీథ్ గ్రంథంలో రికార్డు చేయబడినది.

**అనువాదం:-** అబ్దుల్లాహ్ ఇబ్నె అమ్ర్ బిన్ అల్ ఆస్ రదిఅల్లాహు అన్ హుమా ఇలా ఉల్లేఖించారు - ఒక వ్యక్తి ప్రవక్త(ముహమ్మద్)సల్లల్లాహు అలైహి వసల్లమ్ తో ఇలా ప్రశ్నించాడు **"ఇస్లాంలో అన్నింటికంటే ఉత్తమమైన విషయం ఏది?"** ప్రవక్త (సల్లల్లాహుఅలైహి వసల్లం) ఇలా జవాబిచ్చారు **"నీవు అన్నం తినిపించు. మరియు నీవు సలాం చేయి తెలిసినవారికైనా మరియు తెలియనివారికైనా సరే"**సహీబుఖారి అనే హదీథ్ గ్రంథంలో రికార్డుచేయబడినది.

**వివరణ:-** అల్ సలామ్ (శాంతి) అనేది అల్లాహ్ యొక్క అనేక శుభనామాలలో ఒకటి. అస్సలాము (మీపై శాంతి కురువుగాక) అనడం అంటే మీరు అల్లాహ్ రక్షణలో శాంతిగా ఉండమని అర్థం లేదా అల్లాహ్ సాంగత్యంలో మీరు ఉండండి అని అర్థం. ఆ విధంగానే, ఆకలితో ఉన్నవారికి, పేదవారికి, ఏ ఆధారంలేని వారికి (దిక్కులేనివారికి) అన్నంపెట్టడం అలాగే వారి అవసరాలలో, ఆపత్సమయాల్లో ఆదుకోవడం అనేది ఉన్నతమైన గుణాలలో, ఉత్తమమైన సంస్కారాలలో లెక్కించ బడును. అలాగే మనకు పరిచయం ఉన్న వారికైనా,

లేనివారికైనా అభివాదం చేస్తూ "అస్సలాము అలైకుమ్" అనడం (అంటే వారిపై అల్లాహ్ యొక్క శాంతి కురవాలని - వారు అల్లాహ్ రక్షణలో, ప్రశాంతంగా, క్షేమంగా ఉండాలని కోరుకోవడం) ఉన్నతమైన సుగుణం. పై హదీథ్ లో సూచించబడిన ఈ రెండు పనులు (అన్నార్తులకు అన్నం పెట్టడం, ఇతరులకు అభివాదం చేయడం) సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందించి, పగ, ద్వేషం, వైరభావం, ఒకరిపట్ల మరొకరిలో దురాలోచనలను దూరం చేస్తాయి. ఎటువంటి అభివాదం కూడా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పిన "అస్సలాము అలైకుమ్" అనే అభివాదానికి సరితూగదు, ప్రత్యామ్నాయం అసలే కాదు.

**సలాం చేసే విధానం:-** మూడు రకాలుగా సలాం చేస్తుండడం మనం గమనిస్తుంటాము.

1. అస్సలాము అలైకుమ్
   మీ పై అల్లాహ్ యొక్క శాంతి (వర్షించు) ఉండుగాక
2. అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్
   మీ పై అల్లాహ్ యొక్క శాంతి & కరుణ (వర్షించు) ఉండుగాక
3. అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతహు
   మీ పై అల్లాహ్ యొక్క శాంతి, కరుణ & ఆశీర్వాదం (వర్షించు) ఉండుగాక

అల్లాహ్ వద్ద అన్నింటికంటే ఎక్కువ పుణ్యాన్ని (ప్రతిఫలాన్ని) ఆర్జించి పెట్టేది పైన తెలిపిన వాటిలో మూడవ విధంగా (సంపూర్ణంగా) అభివాదం చేయడం.

**ఈ హదీథ్ అమలు చేయడం వలన కలిగే లాభాలు:**

1. సలాం చేయడమనేది ఐచ్ఛికమైన విషయం కానీ జవాబుగా **ప్రతి సలాం చేయడం విధి తప్పనిసరి బాధ్యత.**

2. పాశ్చాత్య విధానంలో లాగా "**గుడ్ మార్నింగ్**" లేదా "**గుడ్ ఈవినింగ్**" అనడం ఎంతమాత్రమూ ఇస్లామిక్ అభివాదం కాదు.

3. మనకు పరిచయం ఉన్న వారికైనా, లేనివారికైనా సలాం చేసే అలవాటును అలవరచుకోవాలి.

4. ఎదుటి వ్యక్తి మన శబ్దం వినలేనంత దూరంలో ఉన్నట్లైతే సలాం యొక్క పదాలను (ఉదా,, అస్సలాము అలైకుమ్ లేదా అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్ లేదా అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతహు) ఉచ్ఛరిస్తూ (పలుకుతూ) చేయి పైకెత్తి సంజ్ఞ ద్వారా సలాం చేయవచ్చును.

5. ఫోన్లో ముందుగా సలాంచేసి, తర్వాత మాటలు ప్రారంభించటం అలవర్చుకోవాలి

6. ఎవరివద్దనైనా సెలవు తీసుకుంటున్నప్పుడు సలాం చేస్తూ సెలవు తీసుకోవడం అలవర్చుకోవాలి.

7. పేదవారికి, అన్నార్తులకు సహాయం చేయడాన్ని, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పిన విధంగా సలాం (అభివాదం) చేయడాన్ని విధిగా ప్రోత్సహించాలి.

**హదీథ్ ఉల్లేఖించినవారి పరిచయం:-** అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ బిన్ అల్ ఆస్ బిన్ వాయల్ అస్సహామి రదిఅల్లాహు అన్ హుమా ఖురైష్ వంశస్థులు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తాతగారైన కాబ్ బిన్ లోయి మరియు అబ్దుల్లాఇబ్నె అమర్ తాతగారు ఒక్కరే. తొలికాలంలోనే ఇస్లాం స్వీకరించారు. ఎక్కువ హదీసులు ఉల్లేఖించిన వారిలోని వారు.

## ప్రశ్నలు

1. "ఇస్లాంలో అన్నింటికంటే ఉత్తమమైనది ఏది?"ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహి వసల్లం ఇలా జవాబిచ్చారు________,_______ మీకు తెలిసినవారైనా, తెలియనివారైనా కూడా"

2. అన్నార్తులకు, పేదవారికి అన్నం పెట్టడం, పరిచయం ఉన్నవారికీ లేనివారికీ కూడా అభివాదం చేయడం సమాజంలో _________________ పెంపొందించి & పగ, ద్వేషం, వైరభావం, ఒకరిపట్ల మరొకరిలో _________________ దూరం చేస్తాయి

3. సలాం చేయడం లోని మూడు విధానాలు?

a)
b)
c)

4. సలాం చేయడం అనేది __________ కానీ జవాబుగా ప్రతి సలాము చేయడం ________ తప్పనిసరి బాధ్యత.

5. పాశ్చాత్య విధానంలో లాగా "గుడ్ మార్నింగ్" లేదా "గుడ్ ఈవినింగ్" అనడం ఎంతమాత్రమూ ____________ అభివాదం కాదు

6. మనకు పరిచయం ఉన్న______,_______ సలాం చేయడం మనం అలవరచుకోవాలి

7. మనం సలాం చేస్తున్న వ్యక్తి మన శబ్దం వినలేనంత దూరంలో ఉన్నట్లైతే సలాము యొక్క పదాలను ఉచ్చరిస్తూ (పలుకుతూ) _____________________ సలాం చేయవచ్చును.

8. _______________సహాయం చేయడాన్ని, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పిన విధంగా ____________ చేయడాన్ని విధిగా ప్రోత్సహించాలి.

9. అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ బిన్ అల్ ఆస్ రదిఅల్లాహు అన్హు గురించి వ్రాయండి.

## హదీథ్ 02 - మర్యాదపూర్వకమైన సంభాషణ & స్నేహపూర్వకంగా కలవటం

عَنْ اَبِیْ ذَرٍّ قَالَ لِی النَّبِیُّ ﷺ لَا تَحْقِرَنَّ مِنَ الْـمَعْرُوْفِ شَيْـئاً وَلَوْ أَنْ تَلْقَى أَخَاكَ بِوَجْهٍ طَلْقٍ (رواه مسلم)

**తాత్పర్యం:-** అన్ అబిదర్ రదిఅల్లాహు అన్హు ఖాల – ఖాలన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం "లా తహ్ ఖిరన్న మినల్ మఅరూఫి షైఅన్ – వలౌ అన్ తల్ ఖా అఖాక బి వజ్ హిన్ తల్ ఖ్"

అన్ = ఉల్లేఖన , అబిదర్ = ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క సహచరుడు(సహాబి), రదిఅల్లాహు అన్హు = అల్లాహ్ వారితో ఇష్టపడుగాక , ఖాల = తెలిపారు, లీ = నాకు, అన్నబియ్యు = ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్), లా తహ్ ఖిరన్న = చిన్నదిగా భావించవద్దు (అల్పమైనదిగా), మినల్ మాఃరూఫి= పుణ్యాలో నుండి , షైఅన్ = ఏదైనా, వలౌ = ఒకవేళ, అన్ తల్ ఖా = నీవు కలుసుకో, అఖాక = తోటి సోదరుడితో, బి వజ్ హిన్ తల్ ఖ్ = ఆహ్లాదకరమైన చిరునవ్వుతో కూడిన ముఖంతో.

**అనువాదం:-** అబిదర్ రదిఅల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు "(ఓ అబూదర్!) ఏ మంచిపనినైనా అల్పమైనదిగా భావించకు, ఒకవేళ అది నీ తోటి సోదరుణ్ణి చిరునవ్వు ముఖంతో ఆహ్లాదకరంగా కలవడమైనా సరే," **సహీముస్లిం హదీథ్ గ్రంథం**

**వివరణ:-** ఈ హదీథ్ - ఇస్లాం మనకు బోధించే మరియు చేయమని ప్రోత్సహించే మంచి పనులలో అవి ఎంత చిన్నవైనా వాటిని ఎప్పుడూ అల్పమైనవిగా భావించరాదని తెలియజేస్తున్నది.ఒక ముస్లిం తన తోటి ముస్లిం సోదరుణ్ణి ఎప్పుడు కలిసినా, పలకరించినా మనస్పూర్తిగా, పూర్తి సంతోషంగా, నవ్వు ముఖంతో పలుకరించాలి - ఇది చాలా అల్పమైన విషయంగా కనిపించినప్పటికీ. ఎందుకంటే రూపం ఎప్పుడూ అంతరంగాన్ని ప్రతిబింబిస్తూ ఉంటుంది. సంతోషపూర్వకంగా, నవ్వు ముఖంతో మన తోటి సోదరులను కలవడం, వారిలో కూడా సంతోషాన్ని, తన తోటి సదరులపట్ల - అల్లాహ్ కొరకు - ప్రేమాభిమానాలను, గౌరవాన్ని పెంపొందిస్తాయి. ఇస్లాం నైతిక విలువలకు, సంస్కారానికి విలువనిచ్చే మతమని ఈ హదీథ్ తెలియజేస్తున్నది.

**ఈ హదీథ్ అమలు చేయడం వలన కలిగే లాభాలు :-**

1.(షరియత్ కులోబడి)మంచిపని ఎంత చిన్నదైనాసరే అల్పమైనదిగా ఎప్పుడూ తలంచరాదు.

2. తోటి వారితో ఎప్పుడూ ఆహ్లాదకరంగా, సంతోషంగా కలవాలి.

3. తోటి ముస్లిం సోదరులతో సోదరభావాన్ని బలంగా నాటే, మరియు పెంపొందించే ఇలాంటి విషయాలను ప్రోత్సహించాలి.

4. మన తోటి ముస్లిం సహోదరుని ముఖం సంతోషంతో వికసించేలా చేయడం, చిరునవ్వుతో వెలిగేలా చేయడం కూడా పుణ్యకార్యాలలో ఒకటి అని మర్చిపోరాదు.

**హదీథ్ ఉల్లేఖించినవారి పరిచయం:** అబిదర్ రదిఅల్లాహు అన్హు ఇస్లాం ధర్మవిషయాల అమలులో ఎటువంటి రాజీ పడనివ్యక్తిగా ప్రసిద్ధిచెందారు. ప్రారంభకాలంలోనే ఇస్లాం స్వీకరించారు. మక్కా నుండి మదీనా వలస పోయినవారిలో ఒకరు. 32హి సంవత్సరం, మూడవ ఖలీఫా ఉస్మాన్ (రదిఅల్లాహు అన్హు) కాలంలో మరణించారు.

## ప్రశ్నలు

**1.** "లా తహ్ ఖిరన్న మినల్ _____ షైఅన్ - వలౌ అన్ తల్ ఖా _____బి వజ్ హిన్ తల్ ఖ్"

2. "(ఓ అబూదర్!) ఏ మంచిపనినైనా ______ భావించకు, ఒకవేళ అది నీ తోటి సోదరుణ్ణి __________ ముఖంతో ఆహ్లాదకరంగా కలవడమైనా సరే,"

3. ఇస్లాం ప్రోత్సహించే మంచి పనులు ఎంత చిన్నవైనా వాటిని ________ భావించరాదు

4. ఒక ముస్లిం తన తోటి వారిని ఎప్పుడు కలిసినా, పలకరించినా మనస్పూర్తిగా, పూర్తి సంతోషంగా, చిరునవ్వు ముఖంతో పలుకరించాలి. _______ ( తప్పు / ఒప్పు)

5. రూపం ఎప్పుడూ _______ ప్రతిబింబిస్తూ ఉంటుంది.

6. సంతోషంగా మనతోటి సోదరులను కలవడం, వారిలో కూడా సంతోషాన్ని, తనతోటి వారిపట్ల - అల్లాహ్ కొరకు - ప్రేమాభిమానాలును, గౌరవాన్ని ___________.

**7.** __________ నైతిక విలువలకు, సంస్కారానికి విలువనిచ్చే సత్యమైన ధర్మం.

**8.** (షరియత్ కులోబడి)_________ఎంత చిన్నదైనాసరే అల్పమైనదిగా ఎప్పుడూ తలంచరాదు.

**9.** తోటి వారితో ఎప్పుడూ __________, __________ కలవాలి.

10. తోటి ముస్లిం సోదరులతో సోదరభావాన్ని బలంగా నాటే, మరియు పెంపొందించే ఇలాంటి విషయాలను __________.

11. మన తోటి ముస్లిం సహోదరుని ముఖం సంతోషంతో వికసించేలా చేయడం, చిరునవ్వుతో వెలిగేలా చేయడం కూడా __________ ఒకటి అని మర్చిపోరాదు.

**12.** అబిదర్ రదిఅల్లాహు అన్హు గురించి వ్రాయండి.

## హదీథ్: 03 - క్షమాగుణం & సహనం

عَنْ عَائِشَةَ رضى الله عنها أَنَّهَا قَالَتْ : مَا خُيِّرَ رَسُوْلُ اللهِ ﷺ بَيْنَ أَمْرَيْنِ إلاَّ أَخَذَ أَيْسَرَهُمَا مَا لَـمْ يَكُنْ إِثْماً ، فَإِنْ كَانَ إِثْماً كَانَ أَبْعَدَ النَّاسِ مِنْهُ ، وَ مَا انْتَقَمَ رَسُولُ اللهِ ﷺ لِنَفْسِهِ إِلاَّ أَنْ تُنْتَهَكَ حُرْمَةُ اللهِ فَيَنْتَقِمُ للهِ بِهَا

(رواه البخاری)

**అన్ ఆయిషత** రదిఅల్లాహు అన్హా **అన్నహా ఖాలత్ - మా ఖుయ్యిర ర్రసూలుల్లాహి** సల్లల్లాహు అలైహి వసల్లం, **బైన అమరైని, ఇల్లా అఖజ ఐసర హుమా మాలమ్ యకున్ ఇథ్మన్, ఫఇన్ కాన, ఇథ్మన్, కాన అబ్ అదన్నాసి మిన్హు, వమా ఇన్ తఖమ రసూలుల్లాహి** సల్లల్లాహు అలైహి వసల్లం **లినఫ్ సిహి, ఇల్లా అన్ తున్ తహక, హుర్ మతుల్లాహి ఫయన్ తఖిము లిల్లాహి బిహ్"** **రవాహ్ బుఖారి మరియు ముస్లిం.**

**తాత్పర్యం:-** అన్ =ఉల్లేఖన, ఆయిషత రదిఅల్లాహు అన్హా = ఆయిష అనే పేరు గల ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క భార్య, అన్నహా, ఖాలత్ = ఖచ్చితంగా ఆవిడ చెప్పారు, మా ఖుయ్యిర = ఎన్నుకునేవారు కాదు, రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం = ప్రవక్త, బైన = మధ్య, అమరైని = రెండు విషయాల, ఇల్లా = కాని (తప్పక), అఖజ = ఎన్నుకున్నారు, ఐసర హుమా = ఆ రెండు విషయాలలో తేలికైనది (సులభమైనది), మాలమ్ యకున్ = అప్పటివరకు జరగకపోవటం, ఇథ్మన్ = అపరాధం, ఫఇన్ = కాని, కాన = జరగటం , ఇథ్మన్ = అపరాధం, కాన = ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఉండేవారు, అబ్ అదన్నాసి = ప్రజలలో అందరికంటే దూరంగా, మిన్హు = దానినుండి , వ = మరియు , మా ఇన్ తఖమ = ప్రతీకారం తీసుకోలేదు, రసూలుల్లాహి = ప్రవక్త, సల్లల్లాహు అలైహి వసల్లం = అల్లాహ్ ఆయనను ఉన్నతస్థానానికి చేర్చుగాక, లి నఫ్ సిహి = తనకోసం, ఇల్లా = కాని, అన్ తున్ తహక = నష్టం కలిగించటం, హుర్ మతుల్లాహి = అల్లాహ్ ద్వారా నిషేధించబడినవి, ఫయన్ తఖిము = వారు ప్రతీకారం తీసుకునేవారు, లిల్లాహి బిహ్ = కేవలం అల్లాహ్ కోసం. సహీబుఖారి మరియు సహీముస్లిం హదీథ్ గ్రంథాలలో రికార్డుచేయబడినది.

**అనువాదం:-** ఆయిష రదిఅల్లాహు అన్హా ఇలా ఉల్లేఖించారు - ఎప్పుడైనా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు విషయాలలో ఏదో ఒకటి ఎన్నుకునే అవకాశం ఉన్నట్లైతే, అపరాధం (దైవశాసనానికి వ్యతిరేకం) కానంతవరకు వారు తేలికైన విషయాన్నే ఎంచుకునేవారు. కానీ ఒకవేళ అది అపరాధమైనదైతే (దైవశాసనానికి వ్యతిరేకమైన విషయమైతే), ప్రజలందరిలోను

ఆయనే దానికి ఎక్కువ దూరంగా ఉండేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన (వ్యక్తిగత కారణాల) కోసం ఎపుడూ ఏ విషయంలోనూ ప్రతీకారం తీర్చుకోలేదు. కానీ ఎప్పుడైతే అల్లాహ్ యొక్క ఆదేశాలకు నష్టం కలుగుతుందో అటువంటి సందర్భాలలో వారు అల్లాహ్ కోసం ప్రతీకారం తీర్చుకునే వారు. **బుఖారి మరియు ముస్లిం**

**వివరణ:-** ఇస్లాం సౌలభ్యతకు, తద్వారా శాంతికీ, సహనానికి ఉదాహరణ అని ఈ హదీథ్ తెలియపర్చుచున్నది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడూ ఉత్తమమైన విషయాలనే బోధించారు. అపరాధపు గుర్తులు ఏమాత్రం కనిపించినా మిగతా వారందరి కంటే ముందుగా అటువంటి విషయాలకు దూరమయ్యేవారు. అదే విధంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తనపై జరిగిన ఏవిధమైన హింసాయుత సంఘటనకు, అందులో పాల్గొన్నవారిపై ఎప్పుడూ ప్రతీకారం తీర్చుకోలేదు. పైగా వారిని శిక్షించే అవకాశమున్నా వారిని క్షమించి వదిలివేసారు. తన పై కత్తి దూసి దుర్భషలాడిన అరేబియన్ ఎడారి వాసినీ, తన మెడలో కండువా (అంగవస్త్రం)వేసి - కనుగ్రుడ్లు ఉబికి వచ్చేటంత విపరీతంగా చుట్టుచుట్టి, (మెలివేసి)గుంజి, తన ప్రాణాలు తీయాలని ప్రయత్నించిన మరో వ్యక్తినీ క్షమించి వదిలివేయడం - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క క్షమాగుణానికి, సహనానికి ప్రతీకలు.

అల్లాహ్ యొక్క పవిత్రతకు, ఔన్నత్యానికీ, గౌరవానికీ భంగం కలిగించిన వారి విషయంలో అల్లాహ్ కోసం తప్ప తన వ్యక్తిగత కారణాలకోసం ఎప్పుడూ ఎవరిపైనా ప్రతీకారం తీర్చుకోని కరుణామూర్తి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అని పై ఉదాహరణలు స్పష్టం చేస్తున్నాయి.

**ఈ హదీథ్ అమలు చేయడం వలన కలిగే లాభాలు :-**

1. ఇస్లాం - అపరాధం (అల్లాహ్ శాసనానికి వ్యతిరాకం) కానంతవరకూ, అన్ని విషయాల్లోనూ సౌలభ్యానికీ, సహనానికీ పెద్దపీట వేసే ధర్మం అని గమనించాలి
2. క్షమాగుణం, సహనం ముస్లింలలో సామరస్యానికీ, భ్రాతృత్వానికీ దారి తీస్తాయి.
3. క్షమాగుణం, సహనం, ఓర్పు పాటించడంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ఉదాహరణగా తీసుకోవాలి.
4. విశ్వాసులలో - ఇతరులను క్షమించే గుణం కలవారు, సహనశీలురు అల్లాహ్ వద్ద గొప్ప ప్రతిఫలం పొందుతారనే విషయాన్ని గర్తుంచుకోవాలి.
5. క్షమాగుణం, సహనశీలత అనేవి మానవహక్కులకు సంబంధించినవే కానీ, భగవద్దత్తమైన (Divine Rights) హక్కులు కావు అని గమనించండి.

6. క్షమాగుణం, సహనశీలత అనేవి చేతగానితనం, బలహీనత, పిరికితనం వల్ల బయటపడే గుణాలు కావు. కేవలం అల్లాహ్ వద్ద ప్రతిఫలం పొందే ఆకాంక్ష మాత్రమే వాటిని ప్రేరేపిస్తుంది.
7. చెడును వ్యతిరేకించకపోవడం క్షమాగుణం, సహనశీలత కానేకావు.

**హదీథ్ ఉల్లేఖించినవారి పరిచయం :-** ఆయిషత రదిఅల్లాహు అన్హా విశ్వాసులందరికీ తల్లిలాంటివారు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భార్యలలో ఒకరు. వీరు అబూబకర్ సిద్దీఖ్ రదిఅల్లాహు అన్హు కుమార్తె. ఇస్లాం కు సంబంధించిన విషయంలో వీరు ఒక గొప్ప విద్యావేత్త (ఫఖీ) గానూ, నిష్ణాతురాలిగానూ పేరు గాంచారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీథులలో చాలా వరకు వీరు ఉల్లేఖించినవే.

## ప్రశ్నలు

01. ఎప్పుడైనా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండు విషయాలలో ఏ ఒక్కదానిసైనా ఎంచుకోవలసివస్తే, ______________________ కానంతవరకు వారు __________ విషయాన్నే ఎంచుకునేవారు. కానీ ఒకవేళ అది _______________, దానిని పరిహరించడంలో (వర్జించు, దాని నుండి తొలగి ఉండు), చాలా__________ ఉండేవారు.
02. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తనపై ___________ అరేబియన్ ఎడారివాసినీ, తన మెడలో కండువా (అంగవస్త్రం)వేసి, కనుగ్రుడ్లు ఉబికి వచ్చేటంత కఠినంగా విపరీతంగా చుట్టుచుట్టి (మెలిపేసి) గుంజి, తనను ___________ మరో వ్యక్తినీ క్షమించి వదిలిపేశారు.
03. తన మెడలో ________ వేసి, _________ ఉబికి వచ్చేటంత విపరీతంగా చుట్టుచుట్టి (మెలిపేసి) గుంజిన మరో వ్యక్తినీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం క్షమించి వదిలిపేశారు.
04. ఇస్లాం - ___________ ___________ కానంతవరకూ, అన్ని విషయాల్లోనూ ____________, ___________ పెద్దపీట వేసే మతం అని గమనించాలి.
05. _________, _________ముస్లింలలో సామరస్యానికీ, భ్రాతృత్వానికీ దారి తీస్తాయి.
06. ______________, ______________ పాటించడంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఉదాహరణగా తీసుకోవాలి.
07. విశ్వాసులలో - ఇతరులను ________గుణం కలవారు, _________ అల్లాహ్ వద్ద గొప్ప _________ పొందుతారనే విషయాన్ని గర్తుంచుకోవాలి.
08. క్షమాగుణం, సహనశీలత అనేవి ______________ సంబంధించినవే కానీ, భగవద్దత్తమైన (Divine Rights) హక్కులు కావు అని గమనించండి.

## హదీథ్ :04 - నైతిక ప్రవర్తన (నీతిబద్ధమైన నడవడిక)

عَنْ عَبْدِ اللهِ بْنِ عَمَرٍ و رضی الله عنهما قَالَ : لَمْ یَکُنِ النَّبِیُّ ﷺ فَا حِشاً وَّلاَ مُتَفَحِّشاً وَّ کَانَ یَقُوْلُ : إِنَّ مِنْ خِیَارِکُمْ أَحْسَنُکُمْ أَخْلَاقاً (رواه البخاری)

అన్ అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ రదిఅల్లాహు అన్హుమా ఖాల - "లమ్ యకున్ అన్నబియ్యు (సల్లల్లాహు అలైహి వసల్లమ్) - ఫాహిషన్ వలా ముతఫాహ్..హిషన్ - వకాన యఖూల్ ఇన్న మిన్ ఖియారికుమ్ అహ్ సనుకుమ్ అఖ్ లాఖ." రవాహుల్ **బుఖారి**

**తాత్పర్యం :-** అన్ = ఉల్లేఖన, అబ్దుల్లాహ్ ఇబ్నె ఉమర్ = ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క సహచరుడు(సహాబి), రదిఅల్లాహు అన్హుమా = అల్లాహ్ వారితో ఇష్టపడుగాక , ఖాల = తెలిపారు, లమ్ యకున్ = ఉండేవారు కాదు, అన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లమ్ = ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్), ఫాహిషన్ = అసభ్యకరమైన, అసహ్యకరమైన మాటలు పలికే కలవారు, వ = మరియు, లా ముతఫాహిషన్ = అసహ్యకరమైన ప్రవర్తన కలిగిన వారూ కాదు, వ = మరియు, కాన యఖూలు = తెలిపేవారు , ఇన్న = ఖచ్చితంగా, మిన్ ఖియారికుమ్ = మీలో మంచివారు (ఉన్నతమైన వారు), అహ్ సనుకుమ్ అఖ్ లాఖ = మంచి గుణాలు కలిగిన వారు. ఇమాం బుఖారి రికార్డు చేసినారు.

**అనువాదం:-** అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ రదిఅల్లాహు అన్హుమా ఇలా ఉల్లేఖించారు "ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) "ఫాహిష్(అసభ్యకరమైన సంభాషణ చేసేవారు)" మరియు "ముతఫాహిష్ (అసభ్యకరంమైన ప్రవర్తన కలవారు)" కానీ కారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) అంటూ ఉండేవారు "మీలో ఉత్తమమైన వారు (ఎవరంటే), (ఎవరైతే) ఉత్తమమైన, ఉన్నతమైన గుణగణాలు (నడవడి )కలవారు.

**వివరణ:-** ఈ హదీథ్ లో - ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఉత్తమమైన నడవడి, సభ్యత, సౌజన్యం కలవారు అనడానికి నిదర్శనం ఉన్నది. ఆయన ఎప్పుడూ అసభ్యకరంగా మాట్లాడటం గానీ, తనచుట్టూ ఉన్నవాళ్ళను నవ్వించడానికి ఆ విధమైన సంభాషణ చేయడం గానీ ఎప్పుడూ చేయలేదు. అసభ్యకరమైన నడవడి ఏ విషయంలోనైనా సరే (మనపట్ల) అసహ్యం, ఏహ్యాభావం కలగచేస్తుంది. మనం సంభాషించేతీరు, ఉపయోగించే మాటలు, మనచేష్టలు, మన గుణగణాలు, స్వభావం (మనం ఇతరులకు ఆపాదించే గుణగణాలు) ఇవన్నీ మన సభ్యత, అసభ్యతలను తెలియచేస్తాయని గమనించాలి. ప్రవక్త (సల్లల్లాహు

అలైహి వసల్లమ్) ఒకసారి ఇలా అన్నారు "అసభ్యకరంగా ప్రవర్తించే వారినీ, నీతిబాహ్యులను అల్లాహ్ ఇష్టపడడు"

**ఈ హదీథ్ అమలు చేయడం వలన కలిగే లాభాలు :-**

1. ఇస్లామీయ చట్టాల గొప్పదనం ఏమిటంటే - ఇస్లాం ప్రతి విషయంలోనూ నీతివంతమైన నడవడికి ప్రాధాన్యం ఇస్తుంది. ఇతరులకు నష్టం లేక కష్టం కలిగించడాన్నుంచి ఎల్లప్పుడూ దూరంగా ఉండాలని, ప్రీతిపాత్రమైన నడవడి కలిగి ఉండడాన్ని, మంచిపనులు చేయడాన్ని అన్ని వేళలా ప్రోత్సహిస్తుందని గమనించాలి.

2. ధర్మబద్ధతకు,సన్మార్గశీలతకు కట్టుబడి ఉండడం అంటే నీతిబాహ్యమైన వాటికి దూరంగా ఉండడం.

3. తీర్పుదినం నాడు - నీతివంతమైన ప్రవర్తన, నడవడి - మనల్ని ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఉన్నస్థానానికి (వారికి) దగ్గరగా చేస్తుందని గమనించండి.

4. మన ఇతరులను గౌరవించడం, వారిపట్ల దయ, కనికరం తో ప్రవర్తించడం - ధర్మబద్ధతకు, సన్మార్గశీలతకు నిదర్శనం అని గమనించాలి.

5. సన్మార్గశీలత మనల్ని అల్లాహ్ అనుగ్రహానికి దగ్గర చేస్తుంది.

**హదీథ్ ను ఉల్లేఖించినవారి పరిచయం:-**ఈ హదీథ్ ను ఉల్లేఖించినవారి పేరు అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ బిన్ ఆస్ బిన్ వయల్ అస్సహామీ రదిఅల్లాహు అన్హుమా. ఈయన ఖురైష్ తెగకు చెందినవారు. ఈయన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) వంశానికి చెందినవారే. ఈయన వంశవృక్షంలో ఉన్న ముత్తాత కాబ్ బిన్ లోయి మరియు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) వంశవృక్షంలోఉన్న ముత్తాత కాబ్ బిన్ లోయి ఒకరే. ముందుగా ఇస్లాం స్వీకరించినవారిలో (సాబిఖీన్ అల్ అవ్వలీన్) ఒకరు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) హదీథ్ లను ఎక్కువ సంఖ్యలో ఉల్లేఖించినవారిలో వీరిపేరు కూడా వినిపిస్తుంది.

## ప్రశ్నలు

01. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) _____________, ____________" కానీ కారు.

02. "అల్లాహ్ _____________ ప్రవర్తించే వారినీ, _____________ ఇష్టపడడు"

03. ఇస్లాం ప్రతివిషయంలోనూ _____________ నడవడికి ప్రాధాన్యం ఇస్తుంది.

04. _____________ మనల్ని అల్లాహ్ అనుగ్రహానికి దగ్గర చేస్తుంది.

05.అబ్దుల్లాహ్ ఇబ్నె అమర్ బిన్ ఆస్ బిన్ వయల్ రదిఅల్లాహు అన్హుమా గురించి వ్రాయండి.

06. మంచి వ్యక్తులు కలిగి ఉండే ఉన్నతమైన గుణం ______________

## హదీథ్:05 - ముస్లింలు విధిగా ఒకరినొకరు ప్రేమించాలి (ప్రేమాభిమానాలతో గౌరవించాలి)

عَنْ أَنَسٍ رضی الله عنه عَنِ النَّبِيِّ ﷺ قَالَ: لَا يُؤْمِنُ أَحَدُكُمْ حَتَّى يُحِبَّ لِأَخِيْهِ مَا يُحِبُّ لِنَفْسِهِ (رواه البخاري)

అన్ అనస్ ఇబ్నె మాలికి రదిఅల్లాహు అన్హు అనిన్నబియ్యి (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఖాల, "లా యూమిను అహదకుమ్ హత్తా యుహిబ్బ లిఅఖీహి, మా యుహిబ్బు లి నఫ్ సిహి"

**తాత్పర్యం:-** అన్ = ఉల్లేఖన, అనస్ ఇబ్నె మాలికి = ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క సహచరుడు(సహాబి), రదిఅల్లాహు అన్హు = అల్లాహ్ వారితో ఇష్టపడుగాక, అనిన్నబియ్యి = ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ప్రకటించారు, ఖాల = తెలిపారు, లా = కాదు, యూమిను = విశ్వాసి , అహదకుమ్ = మీలో ఎవరూ, హత్తా = అప్పటి వరకు, యుహిబ్బ = కోరుకోవటం, లి = కోసం, అఖీహి = తోటి సోదరుడి, మా = ఏదైతే, యుహిబ్బు = కోరుకోవటం, లి = కోసం, నఫ్సిహి = తనకోసం .

**అనువాదం:-**అనస్ ఇబ్నె మాలిక్ రదిఅల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఇలా అన్నారు "మీలో ఒక్కరు కూడా అప్పటి వరకూ నిజమైన విశ్వాసి కాజాలరు. (ఎప్పటివరకూ అంటే) మీరు మీ కొరకు దేనినైతే ఇష్టపడతారో మీ తోటి ముస్లిం సోదరునికి కూడా (అలాంటిదే ఉండాలని) ఆవిధంగానే ఉండాలని (మనస్ఫూర్తిగా) కోరుకోనంతవరకు." **సహీబుఖారి హదీథ్ గ్రంథం**

**వివరణ:-** ఈ హదీథ్, ఒక ముస్లిం తన తోటి ముస్లిం సోదరులను విధిగా ప్రేమించాలనీ, గౌరవించాలనీ తెలియజేయు చున్నది. ఇస్లాంలో అనుమతించబడిన మేరకు - మన ముస్లిం సోదరుల ఆశలు, ఆశయాలు సాకారం అయ్యేలా మనం వారికి అన్ని విధాలా సహాయం చేయాలి, సహకరించాలి. ఈ హదీథ్ సోదర ముస్లింల పట్ల సమానత్వం వైపునకు, వారి పట్ల మనం చూపవలసిన పరస్పర గౌరవం, వినయం, వినమ్రత వైపుకు మన దృష్టిని మరల్చుచున్నది. మనలోనుండి తోటివారి పట్ల ద్వేషం, అసూయ, ఏహ్యాభావం, హీనభావం మరియు మన తోటి ముస్లిం సోదరుల పట్ల మోసపూరిత ఆలోచనలను దూరం చేసుకోనంత వరకు, వారిపట్ల (సహజసిద్ధమైన) **ప్రేమ, అభిమానం, గౌరవం మనలో పుట్టుకురావు** అని గమనించాలి.

**ఈ హదీథ్ ఆచరించడం వలన కలిగే లాభాలు:-**

1. మనతోటి ముస్లిం సోదరులను ప్రేమించడం లేక అసహ్యించుకోవడం (అంటే మన అంతరంగ మరియు బహిర్గత ప్రవర్తన) అనేవి అల్లాహ్ పట్ల మనలోని సంపూర్ణమైన విశ్వాసాన్ని పరీక్షించే గీటురాళ్ళ వంటి విషయాలలో ఇవి కూడా ఉన్నాయని గమనించాలి.

2. తోటివారిపట్ల అసూయా, ద్వేషభావాలు - అల్లాహ్ పట్ల మనలోని విశ్వాసాన్ని తగ్గిస్తాయి.

3. మన తోటివారు మంచిగా ఉండాలని కోరుకోవడం, అందుకని వారికి సహాయసహకారాలు అందజేయడం, వారిని చెడు మరియు తప్పుడు మార్గాల నుండి వారించడం అనేవి కేవలం అల్లాహ్ కొరకు మాత్రమే మనలో వారిపట్ల ప్రేమాభిమానాలు ఉన్నాయనడానికి నిదర్శనం.

4. ఇతరుల బాగోగుల గురించి ఆలోచించక, అన్ని మంచి విషయాలు మనకే సొంతం అవ్వాలనుకునే స్వార్థపరత్వం, నీచమనస్తత్వం గురించి ఈ హదీథ్ మనల్ని హెచ్చరిస్తున్నది.

**హదీథ్ ను ఉల్లేఖించినవారి పరిచయం:-** ఈ హదీథ్ ను ఉల్లేఖించిన వారి పేరు అనస్ ఇబ్నె మాలిక్ రదియల్లాహి అన్హు. వీరు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) సేవలో తన జీవితాన్ని గడిపారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క హదీథ్ లు ఎక్కువగా ఉల్లేఖించిన వారిలో వీరి పేరు కూడా ఉంది.

## <u>ప్రశ్నలు</u>

01. మీరు మీ కొరకు దేనినైతే ఇష్టపడతారో మీ తోటి ముస్లిం సోదరునికి కూడా ______________________________________ (మనస్ఫూర్తిగా) కోరుకోవాలి.

02. ఒక ముస్లిం తన తోటి ముస్లిం సోదరులను_____ప్రేమించాలి మరియు గౌరవించాలి.

03. సోదర ముస్లింల పట్ల సమానత్వం, పరస్పర గౌరవం, వినయం, వినమ్రతం చూపటమనేది కేవలం అల్లాహ్ కోసం మాత్రమే పాటించాలా? లేక వారి నుండి తమ అవసరాలు తీర్చుకోవడానికా?

04. ఈ హదీథ్ అమలు చేయటం ద్వారా సమాజంలో ఎటువంటి మార్పులు వస్తాయి?

## హదీథ్:06 - మానవుల మధ్య శత్రుత్వం పెంపొందించే పగ, వైరం, ద్వేషం, ఈర్ష్య, అసూయ, ఓర్వలేనితనం మొదలైన చెడు(దుష్ట)గుణాలు ఇస్లాంలో అనుపతింపబడలేదు.

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمْ قَالَ: " لاَ تَبَاغَضُوْا ، وَلَا تَحَاسَدُوْا ، وَلَا تَدَابَرُوْا ، وَكُوْنُوْا عِبَادَ اللهِ إِخْوَانًا ، وَلَا يَحِلُّ لِمُسْلِمٍ أَنْ يَّهْجُرَ أَخَاهُ فَوْقَ ثَلَاثَةِ أَيَّامٍ" متفق عليه

అన్ అనసిబ్నె మాలికి రదిఅల్లాహు అన్హు - అన్న రసూలల్లాహి (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఖాల, "లా తబాగదూ, వలా తహాసదూ, వలా తదాబరూ, వకూనూ ఇబాదల్లాహి ఇఖ్ వానా, వలా యహిల్లు లిముస్లిమిన్, ఐఁయ్యహ్ జుర అఖాహు ఫౌఖ తలాతతి అయ్యామ్" **ముత్తఫిఖున్ అలైహి**

**తాత్పర్యం :-** అన్ ≡ ఉల్లేఖన, అనస్ ఇబ్నె మాలిక్ ≡ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) సహచరుడు, రదిఅల్లాహు అన్హు ≡ అల్లాహ్ వారితో ఇష్టపడుగాక, అన్, ఖాల ≡ తెలిపారు, లా తబాగదూ ≡ మీలో మీరు ద్వేషించుకోవద్దు(పగబూనవద్దు), వ ≡ మరియు, లా తహాసదూ ≡ మీలో మీరు ఈర్ష్య, అసూయ పడవద్దు, వ ≡ మరియు, లా తదాబరూ ≡ మీరు ఒకరికి ఇంకొకరు వీపు చూపుకోవద్దు(శత్రుత్వంతో దూరం కావద్దు), వ ≡ మరియు, కూనూ ఇబాదల్లాహ్ ≡ అల్లాహ్ యొక్క దాసులై ఉండండి, ఇఖ్ వానా ≡ సోదరత్వంతో ఉండండి, వ ≡ మరియు, లా యహిల్లు ≡ హలాల్ చేయబడలేదు(అనుమతి ఇవ్వబడలేదు), ఐఁయ్యహ్ జుర ≡ వదిలివేయటం, అఖాహు ≡ తమ సోదరుడిని, ఫౌఖ తలాతతి అయ్యామ్ ≡ మూడు రోజులు కంటే ఎక్కువగా. ముత్తఫిఖ్ అలైహి ≡ బుఖారి మరియు ముస్లిం రికార్డు చేశారు.

**అనువాదం:-** అనస్ ఇబ్నె మాలిక్ రదిఅల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఇలా హితోపదేశం చేశారు "1. మీరు ఒకరినొకరు ద్వేషించుకోవద్దు. 2. మీరు ఒకరినొకరు అసూయ (ఈర్ష్య) పడవద్దు. 3. మీరు ఒకరినొకరు వీపు చూపుకోవద్దు (దూరం కావద్దు). మరియు అల్లాహ్ దాసులై సోదరత్వంతో ఉండండి. ఇతర (ముస్లిం) సోదరులతో మూడు రోజులకంటే ఎక్కువగా (అయిష్టంతో) మాట్లాడకుండాఉండడం అనుమతింపబడలేదు" **(బుఖారి మరియు ముస్లిం)**

**వివరణ:** ఈ హదీథ్ ద్వారా ముస్లింలు తమలో తాము ఏవిధంగా సోదరభావంతో ప్రేమ, సామరస్యం (పొందిక), సానుభూతి(ఇతరుల దుఃఖంలో పాలుపంచుకోవడం) వంటి మంచి గుణాలు కలిగి ఉండాలో ప్రవక్త(సల్లల్లాహు అలైహి వసల్లమ్) మనకు బోధించారు. ఇంకా

ఉన్నతమైన లక్షణాలకు పునాది అయినటువంటి మర్యాదపూర్వకమైన ప్రవర్తన ఎలా మనలను చెడు నడవడికకు దూరంగా ఉంచుతుందో, మన హృదయాలను ద్వేషం మరియు దురుద్దేశం నుంచి విముక్తి కలిగిస్తుందో తెలుపబడినది. నిష్కపటమైన మరియు పారదర్శకతతో కూడిన పరస్పర సోదరభావం అత్యున్నతమైన ఇస్లామీయ జీవన విధానానికి దారి చూపుతుంది. ఈ హదీథ్ ద్వారా తెలిసే మరొక ముఖ్య విషయం - కేవలం అల్లాహ్ కోసం మాత్రమే ఏర్పడిన ముస్లిం సోదరబంధం (పరస్పర సహాయానికి ఏర్పడిన సోదరబంధం) రక్తసంబంధం కంటే ఎంతో గొప్పది. అల్లాహ్ పై ఉన్న విశ్వాసం ఆధారంగా ఏర్పడటం వలన ఆ బంధంలో పూర్తి నిజాయితీ ఉంటుంది. ఇతరులకు నిస్వార్ధసేవ చేయటం ద్వారా అల్లాహ్ ను ఇష్టపరచడానికి చేసే కృషి సఫలం కావటానికి, తోటివారికి కీడుచేసే పనులనే కాకుండా అటువంటి ఆలోచనలను కూడా తన దరిదాపులకు రాకుండా జాగ్రత్త పడతాడు. కాబట్టి **సరైన కారణం** లేకుండా తోటి ముస్లిం సోదరుడి నుండి మూడు రోజులకంటే ఎక్కువగా అయిష్టతతో దూరంగా ఉండకూడదు. ఇక్కడ **సరైన కారణం** అంటే - చెడు అలవాట్లు ఉన్నవారికి కావాలని దూరంగా ఉండటం వలన అతడు తను చేసే పాపకార్యాలను వదిలివేస్తాడేమో అనే కారణం లేదా అతని చెడు అలవాట్లు తనమీద ప్రభావం చూపుతాయోమో అనే భయం.

**ఈ హదీథ్ అమలు చేయడం వలన కలిగే లాభాలు:**

1. ద్వేషం, అసూయ, పరోక్షంలో నిందించటం (చాడీలు చెప్పటం) తత్కాలావేశానికి వశం కావడం ఇస్లాం లో నిషేధించబడినది.
2. ఎట్టి పరిస్థితిలోను ఇతర ముస్లిం సోదరునికి హాని కలిగించకూడదు.
3. మూడు రోజులకంటే ఎక్కువగా ఒక ముస్లిం సోదరుని వెలి పెట్టడం నిషేధించబడినది.
4. సోదరత్వం మరియు గాఢపరిచయం ముస్లింల మధ్య స్థిరపడాలి.

**హదీథ్ ను ఉల్లేఖించినవారి పరిచయం :-** ఈ హదీథ్ ను ఉల్లేఖించినవారి పేరు అనస్ ఇబ్నె మాలిక్ రదియల్లాహి అన్హు. వీరు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) సేవలో తన జీవితాన్ని గడిపారు. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) యొక్క హదీథ్ లు ఎక్కువగా ఉల్లేఖించిన వారిలో వీరి పేరు కూడా ఉంది.

# <u>ప్రశ్నలు</u>

1. లా _______, వలా _______, వలా _______, వకూనూ ఇబాదల్లాహి ఇఖ్ వానా, వలా _______ లిముస్లిమిన్, అయియ్యుహ్ జుర అఖాహు ఫౌఖ _______అయ్యామ్.
2. ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లమ్) ఇలా హితోపదేశం చేశారు 1. మీలో ఒకరినొకరు _______కోకూడదు. 2. మీ మధ్య _______ ఉండకూడదు. 3. ఒకరినొకరు _____ చూపుకోవద్దు (దూరం కావద్దు).
3. ఏ ముస్లిం కూడా తోటి ముస్లిం సోదరుడితో _______రోజులకంటే ఎక్కువగా అయిష్టంతో దూరంగా ఉండడం (మాట్లాడకపోవడం) అనుమతింపబడలేదు.
4. ముస్లింలు తమలో తాము _______తో ప్రేమ, సామరస్యం (పొందిక), సానుభూతి (ఇతరుల దుఃఖంలో పాలుపంచుకోవడం) వంటి మంచి గుణాలు కలిగి ఉండాలి.
5. ఉన్నతమైన లక్షణాలకు పునాది ______________ ప్రవర్తన.
6. మర్యాదపూర్వకమైన ప్రవర్తన _______నడవడికకు దూరంగా ఉంచుతుంది.
7. మర్యాదపూర్వకమైన ప్రవర్తన హృదయంలోని ______ మరియు _____తొలగిస్తుంది.
8. నిష్కపటమైన మరియు పారదర్శకతతో కూడిన ______________అత్యున్నతమైన ఇస్లామీయ జీవన విధానానికి దారి చూపుతుంది.
9. కేవలం అల్లాహ్ కోసం మాత్రమే ఏర్పడిన _______బంధం (పరస్పర సహాయానికి ఏర్పడిన సోదరబంధం) _______సంబంధం కంటే ఎంతో గొప్పది.
10. కేవలం అల్లాహ్ కోసమే ఏర్పడిన సోదర బంధంలో పూర్తి _______ఉంటుంది.
11. _______సేవల ద్వారా అల్లాహ్ ను ఇష్టపరచడానికి కృషి చేయాలి.
12. తోటివారికి _______చేసే పనులకు, ఆలోచనలకు దూరంగా ఉండాలి.
13. **సరైన కారణం** లేకుండా తోటి ముస్లిం సోదరునితో _______రోజులకంటే ఎక్కువగా అయిష్టతతో దూరంగా ఉండకూడదు.
14. చెడు అలవాట్లు ఉన్నవారికి కావాలని దూరంగా ఉండటం వలన అతడు చేసే పాపకార్యాలను వదిలిపేసే అవకాశమున్నది. ( తప్పు / ఒప్పు)
15. ఇతరుల చెడు అలవాట్లు తనమీద ఓ పరిస్థితిలో ప్రభావం చూపుతాయి?
16. ద్వేషం, అసూయ, పరోక్షంలో నిందించటం (చాడీలు చెప్పటం) తత్కాలావేశానికి వశం కావడం వంటివి ఇస్లాం లో ______________.
17. ఎట్టి పరిస్థితిలోను ఇతర ముస్లిం సోదరునికి _______ కలిగించకూడదు.

## హదీథ్:07 నాలుకతో & చేతితో ఇతరులకు కష్టం, నష్టం కలిగించకూడదు

عَنْ أَبِي مُوْسى الْأَشْعَرِيِّ رَضِي اللهُ عَنْهُ قَالَ : قُلْتُ "يَا رَسُوْلُ اللهِ ! أَيُّ الْإِسْلَامِ أَفْضَلُ؟ "
قَالَ : "مَنْ سَلِمَ الْمُسْلِمُوْنَ مِنْ لِسَانِهِ وَيَدِهِ". رَوَاهُ الْبُخَارِي

అన్ అబి మూస అల్అషఅరీ రదిఅల్లాహు అన్హు ఖాల : ఖుల్తు **“యా రసూలుల్లాహ్! ఐయ్యుల్ ఇస్లామి అఫ్దలు?** ” ఖాల - **“మన్ సలిమల్ ముస్లిమూన మిన్ లిసానిహి, వ యదిహి** ” రవాహ్ అల్ బుఖారి.

**తాత్పర్యం : -** అన్ = ఉల్లేఖించారు, అబి మూస అల్అషఅరీ = ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహచరుడు. రదిఅల్లాహు అన్హు = అల్లాహ్ ఆయనను ఇష్టపడుగాక, ఖాల = చెప్పారు, ఖుల్తు యా రసూలుల్లాహ్ = ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను వారిలా ప్రశ్నించారు, ఐయ్యుల్ ఇస్లామి = ఇస్లాంలో ఏది, అఫ్దలు = ఉత్తమమైనది, ఖాల = చెప్పారు, మన్ = ఎవరు, సలిమ = భద్రత కలిగించటం, అల్ ముస్లిమూన = (ఇతర) ముస్లింలకు, మిన్ = నుండి, లిసానిహి = అతడి నాలుక, వ = మరియు, యదిహి = అతడి చేతి (నుండి).

**అనువాదం :-** అబిమూస అల్ అషఅరీ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను “ఇస్లాంలో ఉత్తమమైనది ఏది?” అని ప్రశ్నించగా, వారు ఇలా జవాబు చెప్పారు “ఇతర ముస్లింలు ఎవరి చేయి మరియు నాలుక నుండి భద్రత పొందుతారో (ఇతర ముస్లింలపై నోటితో మరియు చేతితో దాడి చెయ్యకపోవటం ఉత్తమమైనది)” సహీబుఖారి

**వివరణ :-** మన నాలుక (తిట్లు తిట్టడం,దుర్భాషలాటడం) ద్వారా ఇతర ముస్లింలకు ఎటువంటి కష్టం కలిగించకూడదనే విషయాన్ని ఈ హదీసు స్పష్టంగా తెలియజేస్తున్నది. మన హృదయభావాలను నిర్దిష్టంగా, స్పష్టంగా, ఖచ్చితంగా ప్రకటించే శక్తిసామర్థ్యాలు ఒక్క నాలుకకు మాత్రమే ఉన్నాయి. కాబట్టి ఇక్కడ నాలుక ను ప్రత్యేకంగా పేర్కొన్నారు.
ఇంకా మన చేతుల ద్వారా ఇతర ముస్లింలకు ఎలాంటి కష్టం, నష్టం కలిగించకూడదని ఈ హదీసు స్పష్టంగా ప్రకటిస్తున్నది. మన ఆలోచనల, భావాల ఆచరణకు తరచుగా చేతులనే వాడటం జరుగుతుంది. కాబట్టి ఇక్కడ చేయి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు.

**ఈ హదీథ్ ఆచరించడం వలన కలిగే లాభాలు:-**

1. ఎంత అల్పమైనపైనా సరే, ఇతరుల హక్కులను ఉల్లంఘించటం, అతిక్రమించడం ఎంత మాత్రమూ తగదు. "అల్లాహ్ జ్ఞానం నుండి మన ఆలోచనలు,మాటలు, చేతలు ఏ సమయంలోనూ తప్పించకోలేవు" అనే నగ్నసత్యాన్ని అన్నివేళలా గుర్తించుకోవలెను.
2. ఇతరులకు హాని, అపాయం కలిగించనివారే ఉత్తమమైన ముస్లింలు.
3. తిట్లు తిట్టడం, నిందలు మోపటం, శాపనార్థాలు పెట్టడం, జుగుప్సాకరమైన కలహించే స్వభావం గల దుర్భాషలాడటం తగదు.
4. ఇతరులకు ఇష్టంలేని వాటిని ప్రస్తావించడం కూడా వారికి హాని కలిగించడమే.
5. ఇతరుల అనుమతి లేకుండా వారి వస్తువులను తాకకూడదు, అస్సలు తీసుకోకూడదు.

**హదీథ్ ను ఉల్లేఖించినవారి పరిచయం:**

ఈ హదీథ్ ను ఉల్లేఖించిన వారి పూర్తి పేరు అబిమూసా అబ్దుల్లాహ్ బిన్ ముస్లిం అషఅరీ రదియల్లాహ అన్హు. బాగా ప్రసిద్ధి చెందిన ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లమ్) సహచరులలో వీరు కూడా ఒకరు. కూఫా పట్టణానికి గవర్నర్ గా సేవలందించారు. 50వ హిజ్రీ సంవత్సరంలో మరణించారు.

## ప్రశ్నలు

1. **"యా రసూలుల్లాహ్! ఐయ్యుల్ ఇస్లామి అఫ్దలు?"** ఖాల - **"మన్ సలిమల్ ముస్లిమూన మిన్ _________, వ _________ "**
2. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను "ఇస్లాంలో ఉత్తమమైనది ఏది?" అని ప్రశ్నించగా, వారు ఇలా జవాబు చెప్పారు "ఇతర ముస్లింలు ఎవరి _________ మరియు _________ నుండి భద్రత పొందుతారో.
3. ఇతర ముస్లింల పై నోటితో మరియు చేతితో దాడి చెయ్యక పోవటం _________
4. మన నాలుక (తిట్లు తిట్టడం) ద్వారా ఇతరులకు _________ కలిగించకూడదు.
5. మన హృదయభావాలను నిర్దిష్టంగా, స్పష్టంగా, ఖచ్చితంగా ప్రకటించే శక్తిసామర్ధ్యాలు ఒక్క _________ మాత్రమే ఉన్నాయి.
6. మన చేతుల ద్వారా ఇతర ముస్లింలకు ఎలాంటి _________ కలిగించకూడదు.
7. మన ఆలోచనల, భావాల _________ కు తరచుగా చేతులనే వాడటం జరుగుతుంది.
8. ఎంత అల్పమైనపైనా సరే, ఇతరుల హక్కులను ఉల్లంఘించటం, అతిక్రమించడం ఎంత మాత్రమూ _________.
9. "అల్లాహ్ జ్ఞానం నుండి మన ఆలోచనలు, మాటలు, చేతలు _________________"

## హదీథ్08: సత్యం పలకటాన్ని ప్రోత్సహించటం-అసత్యం పలకటాన్ని నిరోధించటం

عَنْ عَبْدِاللهِ بْنِ مَسْعُوْدْ رَضِيِ اللهُ عَنْهُ قَالَ:قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيهِ وَسَلَّمْ " عَلَيْكُمْ بِا لصِّدْقِ فَإِنَّ الصِّدْقَ يَهْدِيْ إِلَى الْبِرَّ، وَ إِنَّ الْبِرَّ يَهْدِيْ إِلَى الْجَنَّةِ، وَمَا يَزَالُ الرَّجُلُ يَصْدُقُ وَيَتَحَرَّى الصِّدْقَ حَتَّى يُكْتَبَ عِنْدَاللهِ صِدِّيْقًا، وَ اِيَّاكُمْ وَالْكَذِبَ فَإِنَّ الْكَذِبَ يَهْدِيْ إِلَى الْفُجُوْرِ وَإِنَّ الْفُجُوْرَ يَهْدِيْ إِلَى النَّارِ وَمَا يَزَالُ الرَّجُلُ يَكْذِبَ وَ يَتَحَرَّى الْكَذِبُ حَتَّى يُكْتَبَ عِنْدَاللهِ كَذَّابًا " رواه مسلم

అన్ అబ్దుల్లాహ్ ఇబ్నె మసూద్ రదిఅల్లాహు అన్హు ఖాల : ఖాల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "అలైకుమ్ బిశ్శిద్ఖి ఫఇన్న శ్శిద్ఖ యహ్దీ ఇలల్ బిర్ర్, వ ఇన్నల్ బిర్ర యహ్దీ ఇలల్ జన్న, వ మా యజాలు ర్రజులు యుశ్దుఖు వ యతహర్ర శ్శిద్ఖ హత్తా యుక్తబ ఇందల్లాహి శిద్దీఖా, వ ఇయ్యాకుమ్ వల్ కజిబ ఫఇన్నల్ కజిబ యహ్దీ ఇలల్ ఫుజూరి, వ ఇన్నల్ ఫుజూర యహ్దీ ఇలన్నారి, వ మా యజాలు ర్రజులు యక్ జి బ వ యతహర్రల్ కజిబు హత్తా యుక్తబ ఇందల్లాహి కజ్జాబ" రవాహ్ ముస్లిం

**తాత్పర్యం : -** అన్ = ఉల్లేఖించారు, అబ్దుల్లాహ్ ఇబ్నె మసూద్ = మసూద్ కుమారుడు అబ్దుల్లాహ్, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహచరుడు. రదిఅల్లాహు అన్హు = అల్లాహ్ వారిని స్వీకరించుగాక, ఖాల = చెప్పారు, ఖాల రసూలల్లాహ్ = ప్రవక్త తెలిపారు, అలైకుమ్ = మీ పై, బిశ్శిద్ఖి = సత్యం పలకటం (విధిగా చేయబడినది), ఇన్నశ్శిద్ఖ = నిశ్చయంగా ఈ సత్యశీలగుణం (నిజం పలికే అలవాటు), యహ్దీ = దారిచూపటం, ఇల = వైపుకు, అల్ బిర్ర్ = పుణ్యకార్యాలు, వ = మరియు, ఇన్నల్ బిర్ర = నిశ్చయంగా ఈ పుణ్యకార్యాలు, యహ్దీ = దారి చూపటం, ఇలల్ జన్న = స్వర్గం వైపుకు, వ = మరియు, మా = ఎవరైతే, యజాలుర్రజుల = అప్పటి వరకు, యుశ్దుఖు = సత్యమే పలుకుతుండును, హత్తా = వరకు, యుక్తబ = వ్రాయబడును, ఇందల్లాహి = అల్లాహ్ దగ్గర, శిద్దీఖా = సత్యవంతుడుగా, వ = మరియు, ఇయ్యాకుమ్ = మీరు ఎట్టిపరిస్థితులలోను , వల్ కజిబ = అసత్యం పలకవద్దు, ఇన్నల్ కజిబ = నిశ్చయంగా ఈ అసత్యం పలికే గుణం (అబద్దం చెప్పే అలవాటు), యహ్దీ = దారి చూపటం, ఇల = వైపుకు, అల్ ఫుజూర్ = పాపాల , వ = మరియు, ఇన్న = నిశ్చయంగా, అల్ ఫుజూర = ఈ పాపాలు, యహ్దీ = దారి చూపటం, ఇల = వైపుకు, అన్నార్ = నరకాగ్ని, వ = మరియు, మా = ఎవరైతే, యజాలుర్రజుల = అప్పటి వరకు, యక్ జిబ = అబద్ధాలే చెప్తుండును, హత్తా = వరకు, యుక్తబ = వ్రాయబడును, ఇందల్లాహి = అల్లాహ్ దగ్గర, కజ్జాబ = అసత్యవాదిగా.

**అనువాదం :-** అబ్దుల్లాహ్ ఇబ్నె మసూద్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు "మీ పై సత్యం పలకటం తప్పనిసరి చేయబడినది. సత్యశీలగుణం పుణ్యకార్యాల వైపునకు దారి చూపుతుంది మరియు పుణ్యకార్యాలు స్వర్గం వైపునకు దారి చూపుతాయి మరియు ఎవరైనా ఎల్లప్పుడూ సత్యమే పలుకుతున్నట్లయితే, అల్లాహ్ దగ్గర అతడి పేరు సత్యవంతుడిగా వ్రాయబడే వరకూ అతడు సత్యమే పలుకుతాడు. మరియు మీరు ఎట్టి పరిస్థితిలోను అబద్ధం పలకవద్దు. అసత్యం పలికే గుణం పాపపు పనుల వైపునకు దారి చూపుతుంది, మరియు పాపపు పనులు నరకాగ్ని వైపునకు దారి చూపుతాయి, మరియు ఎవరైనా ఎల్లప్పుడూ అసత్యమే (అబద్ధం) పలుకు తున్నట్లయితే, అల్లాహ్ దగ్గర అతడి పేరు అసత్యవంతుడి (బొంకరి) గా వ్రాయబడే వరకూ అతడు అసత్యమే పలుకుతాడు." బుఖారి మరియు ముస్లిం.

**వివరణ :-** ఎవరైనా ఎల్లప్పుడూ నిజం పలుకుతున్నట్లైతే, అతని గుణగణాలలో సత్యం పలికే మంచిగుణం చేరిపోతుంది మరియు ఎవరైనా ఎల్లప్పుడూ కావాలని అబద్ధం పలుకుతున్నట్లైతే, అతని గుణగణాలలో అసత్యం పలికే గుణం చేరిపోతుందనేది ఈ హదీథ్ ద్వారా సూచింపబడుతుంది. కాబట్టి మంచి, చెడు గుణాలు మన నడవడికను బట్టి, మనం చేసే అమలును బట్టి అలవడతాయి. ఇంకా సత్యశీలమైన ప్రవర్తన స్వర్గానికి చేర్చుతుందనీ, విశ్వాసహీనమైన (అసత్యమైన) ప్రవర్తన నరకానికి చేర్చుతుంది.

**ఈ హదీథ్ అమలు చేయటం వలన కలిగే లాభాలు :-**

1. ఎల్లప్పుడూ సత్యం పలకడమనే మంచి గుణం వైపునకు ఇస్లాం ధర్మం పిలుస్తుంది
2. మన మాటలు మన విశ్వాసాన్ని నిరూపించేవిగా ఉండాలని ఇస్లాం నిర్దేశిస్తున్నది.
3. స్వర్గానికి చేరే మార్గాలలో సత్యం పలకటం అనేది కూడా ఒక దారి
4. ఎల్లప్పుడూ సత్యాన్ని పలికే విశ్వాసిని ప్రజలు మరియు అల్లాహ్ ప్రేమిస్తారు.
5. మనతో పనిచేసే వారిని, స్నేహితులను సత్యవంతులుగా మారటానికి హితబోధ చేస్తూ, వారిని భయంకరమైన నరకాగ్ని నుండి రక్షించే ప్రయత్నం చేయవలెను
6. అబద్ధం చెప్పటాన్ని ఇస్లాం నిషేధిస్తున్నది
7. అసత్యవంతులకు అబద్ధాలు చెప్పే చెడు అలవాటును వదిలిపేయమని సలహా ఇవ్వటం మన బాధ్యత. అసత్యం పలికే అలవాటు నరకానికి చేరపేస్తుంది.

**హదీథ్ ఉల్లేఖించినవారి పరిచయం:**

వీరి పూర్తి పేరు అబు అబ్దుర్రహ్మాన్ అబ్దుల్లాహ్ ఇబ్నె మసూద్ రదియల్లాహు అన్హు. ప్రారంభకాలంలోనే ఇస్లాం స్వీకరించారు. ఆనాటి ప్రసిద్ధి చెందిన ఇస్లాం ధర్మవేత్తలు, పండితులు మరియు జ్ఞానవంతులలో వీరొకరు. స్వయంగా ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి దాదాపుగా 70 దివ్యఖుర్ఆన్ అధ్యాయాలు (సూరాలు) కంఠస్థం చేశారు. 60యేళ్ళ వయసులో హి 32వ సంవత్సరం మదీనా లో మరణించారు.

## ప్రశ్నలు

1. "అలైకుమ్ బిశ్శిద్ఖి ఫఇన్న శ్శిద్ఖ యహ్దీ ఇలల్ ________, వ ఇన్నల్ బిర్ర యహ్దీ ఇలల్ ________, వ మా యజాలుర్రజులు యుశ్దుఖు వ యతహర్ర శ్శిద్ఖ హత్తా యుక్తబ ఇందల్లాహి ________, వ ఇయ్యాకుమ్ వల్ కజిబ ఫఇన్నల్ కజిబ యహ్దీ ఇలల్ ________, వ ఇన్నల్ ఫుజూర యహ్దీ ఇల________, వ మా యజాలు ర్రజులు యక్ జి బ వ యతహర్రల్ కజిబు హత్తా యుక్తబ ఇందల్లాహి ________"
2. "మీ పై సత్యం పలకటం_______చేయబడినది. సత్యశీలగుణం _______కార్యాల వైపునకు దారి చూపుతుంది మరియు పుణ్యకార్యాలు ________ వైపునకు దారి చూపుతాయి మరియు ఎవరైనా ఎల్లప్పుడూ సత్యమే పలుకుతున్నట్లయితే, అల్లాహ్ దగ్గర అతడి పేరు ________గా వ్రాయబడే వరకూ అతడు మరణించడు. మరియు మీరు ఎట్టి పరిస్థితిలోను ______పలకవద్దు.
3. అసత్యం పలికే గుణం ________ పనుల వైపునకు దారి చూపుతుంది, మరియు పాపపు పనులు ________ వైపునకు దారి చూపుచాయి, మరియు ఎవరైనా ఎల్లప్పుడూ అసత్యమే (అబద్ధం) పలుకు తున్నట్లయితే, అల్లాహ్ దగ్గర అతడి పేరు ________గా వ్రాయబడే వరకూ అతడు మరణించడు." బుఖారి మరియు ముస్లిం.
4. ఎవరైనా ఎల్లప్పుడూ నిజం పలుకుతున్నట్లైతే, అతని గుణగణాలలో సత్యం పలికే ________చేరిపోతుంది మరియు ఎవరైనా ఎల్లప్పుడూ కావాలని అబద్ధం పలుకు తున్నట్లైతే, అతని గుణగణాలలో ________పలికే గుణం చేరిపోతుంది.
5. మంచి, చెడు గుణాలు _______బట్టి, మనం చేసే పనులను బట్టి అలవడతాయి.
6. సత్యశీలమైన ప్రవర్తన ________ చేర్చుతుందనీ, విశ్వాసహీనమైన (అసత్యవంతమైన) ప్రవర్తన ________ చేర్చుతుంది.
7. ఎల్లప్పుడూ______పలకడమనే మంచి గుణం వైపునకు ఇస్లాం ధర్మం పిలునిస్తుంది.

## హదీస్ నెం - 09 స్నేహితుల ప్రభావం

عَنْ أَبِيْ مُوْسى الْأَشْعَرِي رَضِي الله عَنْهُ قَالَ، قَالَ رَسُوْلُ الله صَلَّى اللهُ عَلَيهِ وَسَلَّمْ : '' إِنَّمَا مَثَلُ الْجَلِيْسِ الصَّالِحِ وَ الْسُّوْءِ كَحَامِلِ الْمِسْكِ، وَنَافِخِ الْكِيْرِ، فَحَامِلُ الْمِسْكِ، إِمَّا أَنْ يُحْذِيَكَ، وَ إِمَّا أَنْ تَبْتَاعَ مِنْهُ، وَإِمَّا أَنْ تَجِدَ مِنْهُ رِيْحًا طَيِّبَةً، وَنَافِخُ الْكِيْرِ إِمَّا أَنْ يُّحْرِقَ ثِيَابَكَ، وَ إِمَّا أَنْ تَجِدَ رِيْحًا خَبِيْثَةً ''.رواه البخارى

అన్ అబి మూసా అల్ అషఅరి రదిఅల్లాహు అన్హు ఖాల, ఖాల రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం : "ఇన్నమ మథలుల్ జలీసిశ్శాలెహి వస్సూయి, కహామిలిల్ మిస్కి , వ నాఫిఖిల్ కీరి, ఫహామిలుల్ మిస్కి, ఇమ్మా ఐయుహ్ దియక, వ ఇమ్మా అన్ తబ్ తాఅ మిన్ హు, వ ఇమ్మా అన్ తజిద మిన్ హు రీహన్ తయ్యబతన్, వ నాఫిఖుల్ కీరి, ఇమ్మా అన్ యుహ్ రిఖ థియాబక, వ ఇమ్మా అన్ తజిద రీహన్ ఖబీథతన్" **బుఖారి.**

**తాత్పర్యం :-** అన్ = ఉల్లేఖించారు, అబి మూసా అల్ అషఅరి = ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం యొక్క సహచరుడు. రదిఅల్లాహు అన్హు = అల్లాహ్ ఆయనను ఆమోదించుగాక, ఖాల = చెప్పారు, ఖాల రసూలల్లాహ్ = ప్రవక్త తెలిపారు, సల్లల్లాహు అలైహివసల్లం = అల్లాహ్ ఆయనపై శాంతి పంపుగాక, ఇన్నమ = నిశ్చయంగా, మథలుల్ = ఉదాహరణ, జలీసి = తో ఉండటం (కలిసి), శ్శాలెహి = పుణ్యవంతులు, వస్సూయి = దుర్గుణాలు కలవారు(పాపాత్ములు), క = పోలిక, హామిలిల్ మిస్కి = కస్తూరి (వంటి సుగంధాలు) అమ్మేవారు, వ = మరియు, నాఫిఖిల్ కీరి =కమ్మరివాడు.

ఫ = అలాగే, హామిలుల్ మిస్కి = కస్తూరి (వంటి సుగంధాలు) అమ్మేవారు, ఇమ్మా ఐ = రెంటిలో ఒకటి (అదిగాని, ఇదిగాని), యుహ్ దియక = బహుమతిగా పొందటం, వ = మరియు, ఇమ్మా అన్ = లేక, తబ్ తాఅ = కొనటం, మిన్ హు = అతని వద్ద నుంచి, వ = మరియు, ఇమ్మా అన్ = లేక, తజిద = పొందటం, లభించటం, మిన్ హు = అతని వద్ద నుంచి, రీహన్ = వాసన, తయ్యబతన్ = మంచి, వ = మరియు, నాఫిఖుల్ కీరి = కమ్మరివాడు, ఇమ్మా అన్ = లేక, యుహ్ రిఖ = కాల్చబడటం, థియాబక = దుస్తులు, వ = మరియు, ఇమ్మా అన్ = లేక, తజిద = పొందటం, లభించటం, రీహన్ = వాసన, ఖబీథతన్ = దుర్వాసన

**అనువాదం:-** అబి మూసా అల్ అష్ అరి రదిఅల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు "పుణ్యపురుషుల మరియు దుర్గుణాలు కలవారి

సహచర్యం యొక్క ఉదాహరణ కస్తూరి (వంటి సుగంధాలు) అమ్మేవారి మరియు కమ్మరి పని చేసే వారి సహచర్యంతో పోలి ఉన్నది. కస్తూరి (వంటి సుగంధాలు) అమ్మేవారి నుండి బహుమతిగా (ఉచితంగా) మీకు కస్తూరి లభించవచ్చు లేక మీరు అతడి నుండి కస్తూరిని కొనుక్కోవచ్చు లేక మీకు సువాసన లభిస్తుంది (మీ దుస్తులు సువాసనను పీల్చుకుంటాయి). దీనికి భిన్నంగా కమ్మరి పని చేసే వారి దగ్గర ఉండటం (అగ్ని రవ్వలు పడటం) వలన మీ దుస్తులు కాలి పోతాయి లేక వాని నుండి చెడువాసన (దుర్గంధం) లభిస్తుంది.

**వివరణ:-** ఈ హదీథ్ లో మంచి గుణాలుకలవారి మరియు పుణ్యపురుషుల సహచర్యం యొక్క ఆవశ్యకత చాలా వివరంగా సాక్ష్యాధారాలతో తెలుపబడినది. ఇదేవిధంగా చెడు వారి (దుర్గుణాలు కలవారి) నుండి దూరంగా ఉండమనే హెచ్చరిక కూడా చేయబడినది. మంచివారితో చేసే స్నేహాన్ని సుగంధాలమ్మే వారి స్నేహంతో మరియు చెడువారితో చేసే స్నేహం కమ్మరిపని చేసేవారి స్నేహంతో పోల్చబడినది. అదేవిధంగా పుణ్యపురుషులతో ఉండటం వలన మంచి పనులు చేయటంలో ప్రోత్సాహం లభిస్తుంది. అలాగే చెడువారితో ఉండటం వలన చెడు పనులు చేయటం లో ప్రోత్సాహం లభిస్తుంది.

**ఈ హదీథ్ వలన కలిగే లాభాలు:-**

1. మంచి వారితో కలసి ఉండవలెను మరియు మన పిల్లలను కూడా మంచి వాళ్ళతో కలసి ఉండేటట్లు చూడవలెను.

2.మంచి మరియు చెడు అలవాట్లు అలవర్చుకోవటంలో మన మీద మన స్నేహితుల ప్రభావం ఉంటుంది.

3. అల్లాహ్ చూపిన దారిలో నడిచేవారితో ఉండటం వలన మీకు ఉపయోగం కలుగుతుంది.

4. పుణ్యపురుషులు మంచిపనులు చేయటానికి మరియు చెడు పనులు చేయకుండా ఉండటానికి సహాయం చేస్తారు.

5. మనతోటి ముస్లిం సోదరులను నమాజు చదవకుండా ఉండేవాళ్ళ స్నేహం నుండి, సిగరెట్ తాగటం మరియు జూదం ఆడటం వంటి చెడు అలవాట్లు ఉన్నవాళ్ళ స్నేహం నుండి కాపాడటం ప్రతి ముస్లిం బాధ్యత.

**హదీథ్ ఉల్లేఖించినవారి పరిచయం:-** అబు మూసా అబ్దుల్లాహ్ అల్ అషఅరి రదిఅల్లాహు అన్హు ప్రసిద్ధి చెందిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహచరులలోని వారు. కూఫాపట్టణ గవర్నర్ గా పనిచేసారు. 50హి సంవత్సరంలో చనిపోయారు.

# ప్రశ్నలు

1. “ఇన్నమ మథలుల్ జలీసిశ్శాలెహి వస్సూయి, కహామిలిల్ మిస్కి , వ నాఫిఖిల్ కీరి, ఫహామిలుల్ మిస్కి, ఇమ్మా ఐ ________, వ ఇమ్మా అన్ ________మిన్ హు, వ ఇమ్మా అన్ తజిద మిన్ హు రీహన్ ________, వ నాఫిఖుల్ కీరి, ఇమ్మా అన్ ________ థియాబక, వ ఇమ్మా అన్ తజిద రీహన్ ________” **బుఖారి.**
2. పుణ్యపురుషుల యొక్క స్నేహం ________ అమ్మేవారితోటి స్నేహం లాంటిది.
3. ______________యొక్క స్నేహం కొలిమిలో పని చేసే కమ్మరివారి స్నేహం లాంటిది.
4. కస్తూరి (వంటి సుగంధాలు) అమ్మేవారి నుండి మీకు ఏ ఏ లాభాలు కలగవచ్చు?
5. కమ్మరి పని చేసే వారి దగ్గరకు పోవటం వలన మీకు ఏ ఏ నష్టాలు కలగవచ్చు?
6. మంచి గుణాలుకలవారి స్నేహం మంచిదా లేక దుష్టుల స్నేహం మంచిదా?
7. కనీసం 5 మంచిగుణాలను, 5 చెడుగుణాలను వ్రాయండి.
8. మంచిగుణం మరియు చెడు గుణం నిర్వచించండి.
9. చెడువారి (దుర్గుణాలు కలవారి) నుండి ________ ఉండవలెను.
10. పుణ్యపురుషులతో ఉండటం వలన ________ చేయటం లో ప్రోత్సాహం లభిస్తుంది.
11. చెడువారితో ఉండటం వలన ________ చేయటం లో ప్రోత్సాహం లభిస్తుంది.
12. మంచి వారితో ________ ఉండవలెను మరియు మన పిల్లలను కూడా మంచి వాళ్ళతో ________ ఉండేటట్లు చూడవలెను.
13. మంచి మరియు చెడు అలవాట్లు అలవర్చుకోవటంలో మన మీద మన స్నేహితుల ________ ఉంటుంది.
14. అల్లాహ్ చూపిన దారిలో నడిచేవారితో ఉండటం వలన మీకు _____ కలుగుతుంది.
15. పుణ్యపురుషులు మంచిపనులు చేయటానికి మరియు చెడు పనులు చేయకుండా ఉండటానికి ________ చేస్తారు.
16. మనతోటి ముస్లిం సోదరులను నమాజు చదవకుండా ఉండేవాళ్ళ స్నేహం నుండి, సిగరెట్ తాగటం మరియు జూదం ఆడటం వంటి చెడు అలవాట్లు ఉన్నవాళ్ళ స్నేహం నుండి కాపాడటం ప్రతి ముస్లిం ________
17. అబు మూసా అబ్దుల్లాహ్ అల్ అషఅరి రదిఅల్లాహు అన్హు గురించి వ్రాయండి.

## హదీస్ నెం - 10 ధర్మప్రచారం మరియు దాని ప్రతిఫలం

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِي اللهُ عَنْهُ أَنَّ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيهِ وَسَلَّمَ قَالَ: " مَنْ دَعَا إِلَى هُدًى كَانَ لَهُ مِنَ الْأَجْرِ مِثْلُ أُجُوْرِ مَنْ تَبِعَهُ لَا يَنْقُصُ ذَالِكَ مِنْ أُجُوْرِهِمْ شَيْئًا، وَمَنْ دَعَا إِلَى ضَلَالَةٍ كَانَ عَلَيْهِ مِنَ الْإِثْمِ مِثْلُ آثَامِ مَنْ تَبِعَهُ لَا يَنْقُصُ ذَالِكَ مِنْ آثَامِهِمْ شَيْئًا" رواه مسلم

అన్ అబిహురైరా రదిఅల్లాహు అన్హు అన్న రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లం ఖాల : మన్ దఆ ఇలా హుదన్ కాన లహు మినల్ అజ్ రి మిథ్ లు ఉజూరి మన్ తబిఅహు లా యన్ ఖుశు జాలిక మిన్ ఉజూరిహిమ్ షైఅన్, వ మన్ దఆ ఇలా దలాలథిన్ కాన అలైహి మినల్ ఇథ్ మి మిథ్ లు ఆథామి మన్ తబిఅహు లా యన్ ఖుశు జాలిక మిన్ ఆథామిహిమ్ షైఅన్ " రవాహ్ ముస్లిం.

**తాత్పర్యం :-** అన్ = ఉల్లేఖించారు, అబి హురైరా = ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం యొక్క సహచరుడు. రదిఅల్లాహు అన్హు = అల్లాహ్ వారిని స్వీకరించుగాక, ఖాల = చెప్పారు, మన్ = ఎవరైతే, దఆ = పిలుపు, ఇలా = వైపుకు, హుదన్ = ఋజుమార్గం, కాన = అటువంటి, లహు = వారు, మినల్ = నుంచి, అజ్ రి = పుణ్యం, మిథ్ లు = ఉదాహరణకు, ఉజూరి = వారి పుణ్యం, మన్ = ఎవరైతే, తబిఅహు = అనుసరించినవారు, లా = లేకుండా, యన్ ఖుశు = తగ్గింపు, జాలిక = అటువంటి, మిన్ = నుంచి, ఉజూరిహిమ్ =వారి పుణ్యం, షైఅన్ = ఏదైనా సరే, వ = మరియు, మన్ = ఎవరైతే, దఆ = పిలుపు, ఇలా = వైపుకు, దలాలథిన్ = చెడుపనులు, కాన = అయ్యాడు, అలైహి = అతని మీద, మినల్ = నుంచి, ఇథ్ మి = పాపం, మిథ్ లు = ఉదాహరణకు, ఆథామి = అతని పాపం, మన్ = ఎవరైతే, తబిఅహు = అనుసరించినవారు, లా = లేకుండా, యన్ ఖుశు = తగ్గింపు, జాలిక = అటువంటి, మిన్ = నుంచి, ఆథామిహిమ్ = అతడి పాపం, షైఅన్ = ఏదైనా సరే.

**అనువాదం :-** అబుహురైరా రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు - ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించారు "ఎవరైతే సత్యమార్గం(ఋజుమార్గం) వైపునకు ప్రచారం చేస్తారో వారికి కూడా (అతని పిలుపుననుసరించి) ఆ దారిలో నడిచిన వారికి లభించేటంతటి పుణ్యం మరియు ప్రతిఫలం దొరుకుతుంది, పిలుపిచ్చిన వారికి మరియు అనుసరించివానికి సరిసమానంగా, ఎటువంటి తగ్గింపు లేకుండా. మరియు ఎవరైతే అసత్యమార్గం(పాపం) వైపునకు ప్రచారం చేస్తారో వారికి కూడా (అతని పిలుపుననుసరించి) ఆ

దారిలో నడిచిన వారికి లభించేటంతటి పాపం లభిస్తుంది, పిలుపిచ్చిన వారికి మరియు అనుసరించి వారికి సరిసమానంగా - ఎటువంటి తగ్గింపు లేకుండా. **ముస్లిం.**

**వివరణ :-** ఇస్లాం ధర్మం మంచి పనులు, పుణ్యకార్యాలు చేయటానికి పిలుపునివ్వటాన్ని ప్రోత్సహిస్తున్నది. ఇంకా ఎవరైతే సమాజంలో మంచిని పెంపొందించటానికి ప్రయత్నిస్తారో వారికి కూడా ఆ మంచి పనులు చేసినవారికి లభించేటంతటి ఫలితం లభిస్తుంది. అంటే పిలుపు నిచ్చినవారూ మరియు చేసినవారూ సరిసమానంగా అంతే మోతాదులో పుణ్యం పొందుతారు. అమలు చేసినవారి పుణ్యంలోనుండి ఎటువంటి తగ్గింపూ ఉండదు. అదే విధంగా ఇస్లాం ధర్మం చెడుపనులు, పాపపు కార్యాలు చేయటాన్ని నిరుత్సాహ పరుస్తుంది. ఇంకా ఎవరైతే సమాజంలో చెడు పనులు ప్రబలిస్తారో వారికి కూడా ఆ పాపపు పనులు చేసినవారికి లభించేటంతటి శిక్ష పడుతుంది. అంటే పిలుపు నిచ్చినవారూ మరియు చేసినవారూ సరిసమానంగా అంతే మోతాదులో పాపం పొందుతారు. అమలు చేసినవారి పాపంలోనుండి ఎటువంటి తగ్గింపూ ఉండదు.

**ఈ హదీథ్ అమలు చేయడం వలన కలిగే లాభాలు:**

1. మంచి పనులు, పుణ్యకార్యాల వైపు పిలవటాన్ని ప్రోత్సహించవలెను. ఇందులో అల్లాహ్ తరుపునుండి ఎక్కువ పుణ్యం లభిస్తుంది.
2. మంచి పనులు (పుణ్యకార్యాలు) వ్యాపింపచేయవలెను. అవి ఎంత చిన్నవైనాసరే. ఎంతమంది వాటిని అమలు చేస్తారో అంతమంది యొక్క పుణ్యం మీకు లభిస్తుంది.
3. చెడు పనులు (పాపపుకార్యాలు) ఆపడటానికి ప్రచారం చేయవలెను. అవి ఎంత చిన్నవైనాసరే. ఎంతమంది వాటిని అమలు చేస్తారో అంతమంది యొక్క పాపాలు మీ ఖాతా లో జమ అవుతాయి. అమలు చేసిన వారితో పాటు మీ మీద కూడా నరకశిక్ష పడుతుంది.

**హదీథ్ ఉల్లేఖించినవారి పరిచయం:-** అబుహురైరా అబ్దుర్రహ్మాన్ సఖర్ అద్దౌసి రదిఅల్లాహు అన్హు ఖైబర్ యుద్ధం జరిగిన 7హి సంవత్సరంలో ఇస్లాం స్వీకరించారు. ధర్మజ్ఞానార్జన కోసం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహచర్యంలో ఎక్కువగా ఉండేవారు. ఎక్కువ హదీథ్ లు జ్ఞాపకం ఉంచుకున్నవారిలో ఒకరు.

# <u>ప్రశ్నలు</u>

1. మన్ దఆ ఇలా ____ కాన లహు మినల్ అజ్ రి మిథ్ లు ఉజూరి మన్ తబిఅహు లా యన్ ఖుశు జాలిక మిన్ ఉజూరిహిమ్ షైఅన్, వ మన్ దఆ ఇలా _______ కాన అలైహి మినల్ ఇథ్ మి మిథ్ లు ఆథామి మన్ తబిఅహు లా యన్ ఖుశు జాలిక మిన్ ఆథామిహిమ్ షైఅన్

2. ఎవరైతే ______ వైపునకు ప్రచారం చేస్తారో వారికి కూడా (అతని పిలుపు ననుసరించి) ఆ దారిలో నడిచిన వారికి లభించేటంతటి పుణ్యం మరియు ప్రతిఫలం దొరుకుతుంది, పిలుపు ఇచ్చిన వారికి మరియు అనుసరించివానికి సరిసమానంగా, ఎటువంటి తగ్గింపు లేకుండా.

3. ఎవరైతే _________వైపునకు ప్రచారం చేస్తారో వారికి కూడా (అతని పిలుపుననుసరించి) ఆ దారిలో నడిచిన వారికి లభించేటంతటి పాపం లభిస్తుంది, పిలుపిచ్చిన వారికి మరియు అనుసరించి వారికి సరిసమానంగా - ఎటువంటి తగ్గింపు లేకుండా.

4. ఇస్లాం ధర్మం మంచి పనులు, పుణ్యకార్యాలు చేయటానికి పిలుపివ్వమని ప్రోత్సహిస్తున్నది. _______________ ( తప్పు / ఒప్పు )

5. ఇంకా ఎవరైతే సమాజంలో _____ పెంపొందించటానికి ప్రయత్నిస్తారో వారికి కూడా ఆ మంచి పనులు చేసినవారికి లభించేటంతటి _____ లభిస్తుంది.

6. మంచి పనులు చేయమని పిలుపు నిచ్చినవారూ మరియు చేసినవారూ _______ అంతే మోతాదులో పుణ్యం పొందుతారు. అమలు చేసినవారి పుణ్యంలోనుండి ఎటువంటి తగ్గింపూ ఉండదు.

7. ఇస్లాం ధర్మం చెడుపనులు, పాపపు కార్యాలు చేయటాన్ని ________ పరుస్తుంది.

8. ఎవరైతే సమాజంలో చెడు పనులు ప్రబలిస్తారో వారికి కూడా ఆ పాపపు పనులు చేసినవారికి లభించేటంతటి పాపం చుట్టుకుంటుంది. ________ ( తప్పు / ఒప్పు)

9. పాపపు పనులు చేయమని పిలుపు నిచ్చినవారూ మరియు చేసినవారూ ________ అంతే మోతాదులో పాపం పొందుతారు.

10. మంచి పనులు, పుణ్యకార్యాల వైపు పిలవటాన్ని ________. దీనిలో అల్లాహ్ తరుపునుండి ఎక్కువ పుణ్యం లభిస్తుంది.

11. మంచి పనులు (పుణ్యకార్యాలు) ________ చేయవలెను. అవి ఎంత చిన్నవైనాసరే. ఎంతమంది వాటిని అమలు చేస్తారో అంతమంది యొక్క పుణ్యం మీకు లభిస్తుంది.

**ISLAMIC PROPAGATION OFFICE IN RABWAH**

P.O. BOX 29465 ARRIYADH 11457
TEL: 014454900 - FAX: 014970126

**المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة**

ص.ب ٢٩٤٦٥ الريـــــــاض ١١٤٥٧
هاتـف ٠١٤٤٥٤٩٠٠ - فاكـــس ٠١٤٩٧٠١٢٦